Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

బుధవారం, అక్టోబర్ 29, 2025 | సంపుటి - 20 | సంచిక 45 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

### అంతర్జాతీయంగా
## ట్రేడ్ మార్పులు



- పెరిగిన బంగారం ధరల్లో తగ్గుదల
- మరింతగా తగ్గుతుందన్న అంచనాలు

హైదరాబాద్ : దీపావళి సమయంలో ఉవ్వెత్తున ఎగసిన పసిడి ధర దిగొచ్చింది. అంతర్జాతీయ పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాలతో దిద్దుబాటుకు గురైంది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4 వేల డాలర్ల స్థాయి దిగువకు చేరింది.



### బ్యారేజీల రిపేర్ల బాధ్యత
# ఏజెన్సీలదే

**తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు**

- అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ రెడీ చేయండి
- 80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు
- చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్ : తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేందుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు.

తరువాయి 2లో

### అగ్రనేతల
# లొంగుబాటు

**పుల్లూరి ప్రసాద్ రావు, చంద్రన్నా, బండిప్రకాశ్‌ల లొంగుబాటు**

- డిజిపి శివధర్ ఎదుట లొంగిపోయిన నేతలు
- లొంగిన వారిని పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్న డిజిపి



హైదరాబాద్ : మావోయిస్టులకు మరో దెబ్బతగిలింది. పలువురు అగ్రనేతలు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ ప్రభుత్వం పిలుపునిచ్చిన క్రమంలో రాష్ట్ర సర్కార్ పిలుపు మేరకు మావోయిస్టులు ఆజ్ఞాతం వీడారు. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మంగళవారం మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న , చంద్రన్నా, మావోయిస్టు స్టేట్ కమిటీ మెంబెర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ.25 లక్షలు రివార్డు ఉంది. బండి ప్రకాష్ అలియాస్ ప్రభాతలపై రూ.20 లక్షలు రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటి వరకు 427మంది లొంగిపోయారు. అందులో 8 మంది స్టేట్ కమిటీ, 2 సెంట్రల్ కమిటీ మెంబెర్లు లొంగిపోయారు. 9 మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్ట్రాల్లో ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ మెంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ ప్రకాశ్‌తో కలిసి మరో కీలక నేత పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయారు.

తరువాయి 2లో



2

### దూసుకువస్తున్న మొంథా
## తుఫాన్

- కాకినాడ వద్ద తీరం దాటే అవకాశం
- తీరం దాటే సమయంలో భారీగా ఈదురుగాలులు
- గంటకు 90 నుంచి వంద కి.మీ వేగంతో ప్రచండ గాలులు

విశాఖపట్నం : బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తీవ్ర తుపానుగా బలపడింది. ఈ మేరకు విశాఖలోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటకు 15 కి.మీ వేగంతో ఉత్తర వాయవ్య దిశగా తుపాను కదిలిందని తెలిపింది.



2

### ఎఐ టెక్నాలజీతో
## అప్రమత్తం

- డీప్‌ఫేక్ మోసాలతో జాగ్రత్త
- సేఫ్‌వర్డ్ టెక్నిక్ సూచించిన సిపి సజ్జన్నార్

హైదరాబాద్ : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు మన జీవితంలో కీలకంగా మారింది. ఈ టెక్నాలజీ ఎంత శక్తివంతమైందో, అంతే ప్రమాదకరంగా కూడా మారుతోంది. ముఖ్యంగా డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా మన ముఖం, మన గొంతును కూడా కచ్చితంగా నకిలీగా సృష్టించడం సాధ్యమైంది.

### సినీ కార్మికులకు
## ప్రభుత్వం అండ

- టిక్కెట్ల రేట్లలో కార్మిక సంక్షేమం కోసం 20శాతం
- ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ప్రత్యేక స్కూలు
- ఆస్కార్ స్థాయికి సినీ పరిశ్రమను తీసుకెళ్లిన ఘనత మీదే
- సినీకార్మిక సంఘం సన్మాన సభలో సిఎం రేవంత్ రెడ్డి




2

హైదరాబాద్ : ప్రపంచ సినీ పరిశ్రమకు హైదరా బాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్ లో సీఎం రేవంత్‌రెడ్డికి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.




## బీహార్‌లో ఇంటికో ఉద్యోగం

**అధికారంలోకి రాగానే అమలు**

**బిహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర విడుదల**

**మహాఘుట్‌బంధన్ మేనిఫెస్టో విడుదలలో తేజస్వి**

పాట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను విపక్ష మహాగట్‌బంధన్ మంగళవారం నాడు విడుదల చేసింది. 'బిహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర'అనే టైటిల్‌తో ఆర్జేడీ నేత, కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్, కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. 'నూతన, అభివృద్ధి చెందిన బిహార్' తమ విజన్ అంటూ ప్రకటించింది. రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టో వాగ్దానం చేసింది. 20 రోజుల్లో ప్రతి కుటుంబంలోని ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని తెలిపింది. జీవికా దీదీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా శాశ్వత హోదా కల్పిస్తామని ప్రకటించింది. కాంట్రాక్టు కార్మికులు, ఔట్‌సోర్సింగ్ వర్కర్లను పెర్మనెంట్ చేస్తామని, పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకువస్తామని తెలిపింది. రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఇస్తామని, మండీ, మార్కెట్ కమిటీలు పునరుద్ధరిస్తామని పేర్కొంది. జన్ స్వాస్థ్య సురక్ష యోజన కింద ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తామని, జనాభాకు అనుగుణంగా 50 శాతం రిజర్వేషన్‌ను పెంచుతామని హామీ ఇచ్చింది. తేజస్వి యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ

తరువాయి 2లో



2

### ఎరువుల కంపెనీలకు న్యూట్రియంట్
## బేస్డ్ సబ్సిడీ

- కంపెనీలకు రూ.37,952 కోట్ల చెల్లింపులు
- కేంద్ర కేబినేట్ నిర్ణయంపై కిషన్ రెడ్డి వివరణ



### హరీష్‌రావుకు
## పితృవియోగం

- తండ్రి సత్యానారాయణ కన్నుమూత
- బావకు నివాళి అర్పించి..అక్కను ఓదార్చిన కెసిఆర్
- కెటిఆర్, బిఆర్ఎస్ నేతల నివాళి
- మంత్రులు పోన్నం తదితరుల నివాళి
- సంతాపం తెలిపిన సిఎం రేవంత్, వైఎస్ జగన్

హైదరాబాద్ : సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఇంట విషాదం నెలకొంది. హరీశ్ తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూశారు. హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఆయన పార్థివ దేహాన్ని ఉంచారు. హరీశ్‌రావుకు పితృవియోగంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో నిర్వహించారు.

తరువాయి 2లో



## కేసులు నిజమైతే హైదరాబాద్ వీడుతా

- లేదంటే కెటిఆర్, హరీష్ రావు వీడుతారా
- జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ సవాల్

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు నడుస్తున్నాయి. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై బీఆర్ఎస్ నేతలు సంచలన ఆరోపణలు చేశారు.

తరువాయి 2లో

### లీడర్ నుంచి కేడర్ వరకు
# అంతా అక్కడే

**కూటమి నేతలకు చంద్రబాబు ఆదేశం**

**మొంథా తుఫాన్ నేపథ్యంలో సమీక్ష**

అమరావతి : మొంథా తుపాను నేపథ్యంలో సీఎం చంద్రబాబు కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను దృష్ట్యా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలంతా అందు బాటులో ఉండాలన్నారు. కూటమి కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు.



తరువాయి 2లో

## డాక్టర్ ఆత్మహత్య కేసులో కొత్త విషయాలు

- ప్రశాంత్ బంకర్ అనే టెక్కీకి కూడా భాగస్వామ్యం
- ఆ దిశగా పోలీసుల ముమ్మర దర్యాప్తు

ముంబై : మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న మహిళా డాక్టర్ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. వైద్యురాలి ఆత్మహత్య కేసును కొలిక్కి తీసుకొచ్చేం

# అంతర్జాతీయంగా ట్రేడ్ మార్పులు

అమెరికా- చైనా మధ్య త్వరలో ట్రేడ్ డీల్ కుదరొచ్చన్న అంచనాలు ఈ కరెక్షన్‌కు కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య అక్టోబర్ 30న జరిగే భేటీలో ఆ మేర కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్న అంచనాలతో పుత్తడికి డిమాండ్ తగ్గినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో ఇటీవలి వరకూ చుక్కలనంటిన పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. మంగళవారం కూడా పసిడి, వెండి ధరల్లో తగ్గుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర నిన్నటితో పోలిస్తే రూ. 820 మేర తగ్గి రూ.1,22,460కు చేరుకుంది. ఇక ఆర్నమెంటల్ బంగారం ధర రూ.750 మేర తగ్గి 1,12,250కు చేరుకుంది. వెండి ధరల్లో కూడా భారీ కోత పడింది. కిలో వెండి ధర సుమారు రూ.4 వేల మేర తగ్గి రూ.1,51,000కు చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.1,22,460గా ఉంది. ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,12,250గా ఉంది. కిలో వెండి ధర మాత్రం రూ.1.65 లక్షలుగా ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్ లోనూ పసిడి ధరల్లో భారీ తగ్గుదల కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ బంగారం 3986 డాలర్ల వద్ద కొనసాగు తోంది. నిన్నటితో పోలిస్తే సుమారు 3 శాతం మేర ధరల్లో కోత పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో గోల్డ్ డిసెంబర్ ఫ్యూచర్స్ ధర కూడా 2.35 శాతం మేర తగ్గి రూ.1,20,546 వద్ద కొనసాగుతోంది. మలేషియా వేదికగా అమెరికా, చైనా ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు సానుకూల ఫలితాలను ఇచ్చాయి. ఎగుమతుల పై నియంత్రణలు, డ్రగ్స్ కట్టడి, షిప్పింగ్ లెవీల వంటి వాటిపై ఇరు దేశాల మధ్య ప్రాథమిక స్థాయిలో ఏకాభిప్రాయం కుదరడంతో బంగారానికి డిమాండ్ తగ్గింది. టిక్‌టాక్ విక్రయంపై భేదాభిప్రాయాలు తొలగిపోయాయని, చైనాపై 100 శాతం సుంకం కూడా ఉండబోదని అమెరికా ట్రెజరీ సెక్రటరీ బెసెంట్ ప్రకటించడంతో మళ్లీ స్టాక్ మార్కెట్ పెట్టుబడులు ఆకర్షణీయంగా మారాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గడం కూడా మదపర్లకు కొత్త ఊపునిచ్చింది.

# హరీష్ రావుకు పితృవియోగం

తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. తన బావతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సమాచారం తెలిసిన వెంటనే హరీశ్ రావును ఫోన్‌లో పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కోకాపేటలోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి, దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. తన సోదరిని, కుటుంబ సభ్యులను ఓదార్చనున్నారు. భర్తను కోల్పోయిన అక్క లక్ష్మమ్మకు కేసీఆర్ ధైర్యం చెప్పారు. ఇక హరీశ్‌రావును గుండెలకు హత్తుకుని కేసీఆర్ ఓదార్చారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తన్నీరు సత్యనారాయణ రావు కన్నుమూశారు. ఆయన పార్థివ దేహానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఉన్న ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. హరీశ్ రావును, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సతీమణి శోభ.. హరీశ్ రావును ఓదార్చారు. సత్యనారాయణ రావు భౌతికకాయానికి నివాళు లర్పించారు. అదేవిధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బిగాల గణెశిశ్ గుప్తా, మెతుకు ఆనంద్, హరీశ్ రావును పరామర్శిం చారు. సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళు లర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు నివాళి అర్పించారు. అలాగే సిఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. కటుఉంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఎపి మాజీ సిఎం జగన్ తదితరులు కూడా సంతాపం ప్రకటించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి పట్ల ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంతాపం తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా విచారం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు తండ్రి మృతి పట్ల ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. సత్యనారాయణ రావు ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిన ప్రార్థించారు. ఈ నేపథ్యంలోనే వైఎస్ జగన్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడి సానుభూతి తెలియజేశారు.

# ఎరువుల కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ

న్యూఢిల్లీ : ఎరువుల ఉత్పత్తి కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయంపై.. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం గత 11 ఏళ్లుగా కారక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం కేంద్ర కేబినెట్ మరో చారిత్రక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతులపై ఎరువుల ధరలు భారం పడకుండా, ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రూ.37,952 కోట్ల న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలని నిర్ణయించిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయంగా వివిధ కారణాలతో ఎరువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ.. ఈ ధరల ప్రభావం ఏమాత్రం రైతులపై పడకుండా చర్యలు తీసుకుంటోందని చెప్పుకొచ్చారు. ఈ ప్రయత్నంలో భాగంగా.. ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై పడుతున్న భారాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ఇవాళ సమావేశమైన కేంద్ర కేబినెట్.. 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి.. డై అల్యూమినియం ఫాస్ఫేట్ , మోనో అల్యూమినియం ఫాస్ఫేట్ , మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ , ట్రిపుల్ సూపర్ ఫాస్ఫేట్ , 3 గ్రేడ్స్ ఆఫ్ సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ , పొటాష్ డెరైవ్డ్ మొలాసెస్ , అల్యూమినియం సల్ఫేట్ వంటి దాదాపు 28 ఫెర్టిలైజర్స్‌ను ఉత్పత్తి చేసే కంపెనీలకు న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలని నిర్ణయించిందని వివరించారు కిషన్‌రెడ్డి. ఇందుకోసం.. అంతర్జాతీయంగా పెరిగిన ధరలతో ఈ ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై భారం పడకుండా.. రబీ సీజన్ కోసం రూ.37,952 కోట్లు కేటాయిస్తున్నట్లు కేబినెట్ నిర్ణయించిందని వెల్లడించారు. ఇది ఎరువులు ఉత్పత్తి కంపెనీలకు కూడా భారం పడకుండా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పుకొచ్చారు.

# కేసులు నిజమైతే హైదరాబాద్ వీడుతా

దీనికి ప్రతిగా నవీన్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులకి గట్టి సవాల్ విసిరారు. తన మీద పెట్టిన కేసులు నిజమైతే తాను రాజకీయాలని వదిలి.. హైదరాబాద్ విడిచి వెళ్లిపోతానని ఛాలెంజ్ చేశారు. కానీ ఆ కేసులు ఫాల్స్ అని తేలితే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు రాజకీయాల నుంచి తప్పుకోవడానికి సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. కేసీఆర్ ప్రభుత్వం తనపై, తన కుటుంబ సభ్యులపై, అనుచరులపై ఒకే సంవత్సరంలో 20 నుంచి 30 తప్పుడు కేసులు పెట్టిందని ధ్వజమెత్తారు. తన మీద రౌడీ అని ప్రచారం చేయడంపై బీఆర్ఎస్ నేతల కుట్ర ఉందని విమర్శించారు నవీన్ యాదవ్. తనకు న్యాయవ్యవస్థ నమ్మకం కలిగించిందని.. తనను కాపాడిందని ఉద్ఘాటించారు. అలాగే, కాంగ్రెస్ ప్రచార రథాన్ని తగులబెట్టే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలపై కూడా కేసు నమోదైందని తెలిపారు. పోలీసులు ఈ విషయంపై చర్య తీసుకుంటారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్‌పైన విశ్వాసం ఉంచారని నవీన్ యాదవ్ నొక్కిచెప్పారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యమవుతుందని నవీన్ యాదవ్ స్పష్టం చేశారు.

# అగ్రనేతల లొంగుబాటు

మావోయిస్టుల లొంగుబాటు వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. 1980లో పుల్లూరి ప్రసాదరావు కిషన్‌జీకి అనుచరుడిగా మారారు. 1981లో పీపుల్స్‌వార్‌లో చేరి.. 1983లో కమాండర్ అయ్యారు. 1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడయ్యారు. 17 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయారని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. మావోయిస్టు మరో నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్.. 45 ఏళ్లు వివిధ స్థాయిల్లో పనిచేశారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి. ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడ య్యారు. నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బండ ప్రకాశ్‌పై ఉన్న రూ.20లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. పుల్లూరి ప్రసాదరావుపై ఉన్న రూ.25లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. తెలంగాణకు చెందిన ఇంకా 64 మంది మావోయిస్టులు కొనసాగుతున్నారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు నేతలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ కరెక్ట్ కాదు. అవసరమైతే.. వారికి రక్షణ కల్పిస్తాం అని డీజీపీ తెలిపారు. మావోయిస్టులు చంద్రన్నా, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పిలుపు మేరకు అజ్ఞాతం నుంచి బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. పుల్లూరి ప్రసాద్ రావ్ అ చంద్రన్నది పెద్దపల్లి మండలమని తెలపారు. చంద్రన్న15 ఏళ్ల కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారని గుర్తుచేశారు. మొదట రాడికల్ స్టూడెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారని వెల్లడించారు. 1980లో కిషన్‌జీకి కొరియర్‌గా చేశారని గుర్తుచేశారు. 2008లోనే కేంద్ర కమిటీ మెంబర్‌గా చంద్రన్న ఉన్నారని తెలిపారు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీగా ఉన్నారని వివరించారు. అక్టోబరు 21వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతిలో కలిశారని చెప్పుకొచ్చారు. చంద్రన్న ఆరోగ్యం కూడా సహకరించకపోవడంతో అజ్ఞాతం వీడారని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చిందని లొంగిపోయిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న తెలిపారు. తీవ్ర అనారోగ్య కారణాలతో తాను జనజీవన స్రవంతిలో కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టు భావజాలానికి తానెప్పుడూ కూడా విఙ్ఞుడేనని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో వచ్చిన విభేదాలు, చీలికల వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నక్సలైట్లు తమ సోదరులని.. లొంగిపోవాలని సీఎం పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు తాము ప్రజలతో కలిసి పని చేయాలని భావించామని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు సరెండర్ అయ్యామని పుల్లూరి ప్రసాద్ రావు స్పష్టం చేశారు.

# దూసుకువస్తున్న మొంథా తుఫాన్

ప్రస్తుతం మచిలీపట్నానికి 190 కి.మీ, కాకినాడకు 270కి.మీ, విశాఖపట్నానికి 340 కి.మీ దూరంలో తుపాను కేంద్రీకృతమైనట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. క్రమంగా ఉత్తర వాయవ్య దిశగా కదులుతోందని తెలిపింది. మంగళవారం సాయంత్రం లేదా రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీవ్ర తుపాను తీరం దాటే అవకాశముందని వెల్లడించింది. తుపాను తీరం దాటే సమయంలో గంటకు గరిష్ఠంగా 110 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది. మొత్తంగా ఆంధ్రా వైపుకు ఎంతో వేగంగా దూసుకొస్తోంది. తుపాను నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేసేందుకు అధికారులు అంతా సిద్ధం చేసుకున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 90-110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. తుపాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అతిభారీ వర్షాలు కురవనున్నాయని తెలిపారు. కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచనలు చేశారు. తీవ్ర తుఫానుగా రూపాంతరం చెందిన మొంథా మరికొన్ని గంటల్లో తీరం దాటనుంది. దీని ప్రభావంతో ఏపీ, ఒడిశా, తెలంగాణ, తమిళనాడు సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుఫాను ప్రభావంతో ఒడిశా, ఏపీలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. దీంతో బీచ్‌ల వద్ద అధికారులు భద్రతా చర్యలు చేపట్టారు. అలల ప్రభావం ఎక్కువగా ఉండటంతో పర్యాటకులను సముద్రం వైపు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ మైక్‌లలో అనౌన్స్ చేస్తున్నారు.

# సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

యూసుఫ్‌గూడలో నిర్వహించిన సినీ కార్మికుల అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినీ కార్మికుల సంక్షేమంపై సీఎం పలు కీలక హామీలు ఇచ్చారు. కృష్ణా నగర్‌లో మూడు నుంచి నాలుగు ఎకరాల్లో కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాల నిర్మిస్తాం. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్ కూడా అందిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు ఉచిత వైద్యం కూడా అందిస్తాం అని చెప్పారు. తన మాటకు కట్టుబడి కృష్ణానగర్‌కు వచ్చానని గుర్తుచేసిన రేవంత్.. కార్మికుల కోసం ప్రభుత్వం చేయాల్సిన పనులు చేస్తాం. వెల్ఫేర్ ఫండ్‌కు 10 కోట్లు ఇస్తున్నాం. కష్టాల్లో ఉన్న కార్మికుల కోసం ఆ నిధులు వినియోగించండని అన్నారు. అంతేకాకుండా, సినిమా టికెట్ రేట్లు పెంచాలంటే కార్మికులకు 20 శాతం వాటా తప్పనిసరి ఇవ్వాల్సిందేనని అన్నారు.. ఆ వాటా వెల్ఫేర్ ఫండ్‌కు బదిలీ అవ్వాలి. లేదంటే టికెట్ ధరల పెంపుకు జీఓ ఇవ్వం అని స్పష్టం చేశారు. నిర్మాతలు, కార్మికులు కుటుంబ సభ్యుల్లా ఉండాలని సూచించారు. ఫైటర్స్, టెక్నీషియన్ల నైపుణ్యం పెంచేందుకు ఫ్యూచర్ సిటీలో భూమి కేటాయిస్తామని తెలిపారు. మీకు అవసరం ఉన్నప్పుడు మీకు అందుబాటులో ఉంటా. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెన్నంటి ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.సినీ కార్మికుల శ్రమ నాకు బాగా తెలుసు. మీ కష్టాలు తెలుసుకోలేనంతగా నా కళ్లు మూసుకోలేదని పేర్కొన్నారు. సినీ పరిశ్రమకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సీఎం హామీ ఇచ్చారు. ఒకప్పుడు సినీ పరిశ్రమ అంటే మద్రాసే అనుకునే వారు. కానీ, నేడు తెలుగు సినిమా ఆస్కార్ అవార్డుల వరకు వెళ్లగలిగింది. ఈ గౌరవం తెర వెనుక కష్టపడే కార్మికుల శ్రమ ఫలితమే అని రేవంత్ అభినందించారు. నిలిచిపోయిన నంది అవార్డులను ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుతో అవార్డులను ఇస్తున్నామని సీఎం తెలిపారు. హాలీవుడ్ కూడా తెలంగాణకు వచ్చి షూటింగ్ చేసుకునేలా మారాలి. చిన్న సినిమాలను తక్కువ చేసి చూసే ప్రసక్తే లేదు. ఐటీ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, సినిమా పరిశ్రమకూ అంతే ప్రాధాన్యత ఇస్తాం అని ఆయన అన్నారు. ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో.. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతే. మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తా. హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్‌లో షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటాం. ప్రభుత్వం చేయగలిగిన పనులు చేస్తాం. సినిమా టికెట్ల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం కార్మికులకు ఇవ్వాలి. కార్మికులకు లాభాల్లో 20శాతం ఇస్తేనే టికెట్ల ధరలు పెంచుకునేందుకు జీవో ఇస్తాం. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం అని సీఎం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పిన సీఎం రేవంత్. 1964లో నంది అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. హైదరాబాద్ కు సినీ పరిశ్రమ రావడంలో మర్రిచెన్నారెడ్డి పాత్ర కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎంతో మందిని సంప్రదించి పరిశ్రమను తెచ్చారని గుర్తుచేశారు. డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికులను ఆదుకున్నారని.. కార్మికుల కోసం పది ఎకరాలు ఇచ్చారని తెలిపారు. పరిశ్రమను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు సీఎం. సినీ కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు , పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో ఇంటికో ఉద్యోగం

ఎన్డీయే నేతల ప్రసంగాలు వినే ఉంటారని, ఒక్క నేత కూడా బీహార్‌ను ఎలా ముందుకు తీసుకువెళ్తారో చెప్పడం లేదని అన్నారు. నితీష్‌కుమార్‌ను ఎన్డీయే కీలుబొమ్మగా పేర్కొన్నారు. బిహార్ సీఎం నితీష్‌కుమార్‌ను ఎన్నికల కోసమే బీజేపీ వాడుకుం టోందని, నితీష్ బిహార్ సీఎం కారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఇప్పటికే ధ్రువీకరించారని, ఎన్నికల తర్వాత బీజేపీ నితీష్‌ను సీఎం చేసే ప్రసక్తే లేదని అన్నారు. ఇండియా కూటమి తనను సీఎం అభ్యర్థిగా ప్రకటించిందని, కానీ ఎన్డీయే ఒక్క మీడియా సమావేశంలో కూడా తమ సీఎం అభ్యర్థి ఎవరో ప్రకటించలేదని అన్నారు. కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహాగట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థిని ముందుగా తామే ప్రకటించామని, ఇప్పుడు ఎన్నికల మేనిఫెస్టోను కూడా మొదటగా తాము విడుదల చేశామని చెప్పారు. దీనిని బట్టే బిహార్ విషయంలో తామెంతో కృతనిశ్చయంతో ఉన్నామో అర్థం చేసుకోవచ్చన్నారు. తొలి రోజు నుంచి బిహార్‌కు ఏమి చేయదలచుకున్నామో డిసైడ్ చేసుకున్నామని, బిహార్‌కు తిరిగి పట్టాలపైకి తీసుకువస్తామని చెప్పారు. మహాగట్‌బంధన్ 'ప్రాణ పత్ర' కోసం బిహార్ రాష్ట్రం ఎదురుచూస్తోందని, ఈరోజు తమకు శుభదినమని అన్నారు. మహాగట్‌బంధన్ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ చీఫ్ ముఖేష్ సహానీ మాట్లాడుతూ, నవీన బిహార్ కోసం సంకల్ప పత్రాన్ని ఈరోజు విడుదల చేశామని, రాబోయే 30-35 సంవత్సరాల పాటు బిహార్ ప్రజలకు సేవలందిస్తామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను తాము నెరవేరుస్తామని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని వాగ్దానం చేశారు. రాష్ట్ర ప్రజలంతా మహాగట్‌బంధన్‌కు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. ఎన్డీయేకు ఎలాంటి సంకల్పం లేదని, రాష్ట్రంలో ప్రభుత్వాన్ని హాగట్‌బంధన్ ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే

ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాత్రికి మచిలీపట్నం- కళింగపట్నం మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉంది. రియల్ టైమ్‌లోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నాం. పంట నష్ట నివారణ చర్యలను అధికారులకు తెలియజేశాం. ఆకస్మిక వరదల దృష్ట్యా ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ సిబ్బందిని మోహరించాం అని సీఎం తెలిపారు. మొంథా తుపాన్ రాష్ట్రాన్ని గడగడాలాడిస్తోంది. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాన్ కారణంగా రెండ్రోజులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని నేతలకు సీఎం పిలుపునిచ్చారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మొంథా తుపాన్ రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోందని తెలియజేశారు. ఈ రోజు రాత్రికి సివియర్ సైక్లోన్‌గా మారి మచిలీపట్నం - కళింగపట్నం మధ్య తీరం దాటుతుందని తెలిపారు. తుపాన్ ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఎన్డీయే శ్రేణులు నేడు, రేపు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచనలు చేశారు. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటలను మునకనుంచి కాపాడేందుకు ఏం చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశామని.. ప్రాణ నష్టాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఆస్తి నష్ట నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్డీయే కార్యకర్తలు స్వచ్ఛంధ సేవకులుగా ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. సంక్షోభ సమయాల్లో ప్రజల చెంతనే ఉండాలన్నారు. తుపాను సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగానికి ఎన్డీఏ పార్టీల యంత్రాంగం సహకరించాలని కోరారు. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణిలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తిత్లీ, హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు కూడా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. విపత్తులు వచ్చినప్పుడు సమర్థవంతంగా వ్యవహరిస్తారనే నమ్మకం ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. చెట్లు, స్తంభాలు వంటివి కూలినా యుద్ధ ప్రాతిపదిన తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను వెనక్కి రప్పించామని.. వారితోనూ ఎన్డీయే శ్రేణులు సమన్వయంతో ఉండాలని సూచించారు. ప్రతి గంటకు బులిటెన్ కూడా విడుదల చేస్తామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా కేడర్ నుంచి లీడర్ వరకు ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. కూటమిని ఆదరించిన ప్రజలకు తోడుగా ఉండాలని వెల్లడించారు. దాదాపు 39 నియోజకవర్గాలకు వర్ష ప్రభావం ఎక్కువగా చూపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# బ్యారేజీల రిపేర్ల బాధ్యత ఏజెన్సీలదే

సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

# ఎఐ టెక్నాలజీతో అప్రమత్తం

ఇప్పుడు ఎవరికైనా మీ వీడియో లేదా వాయిస్‌ను వాడి, మీరు మాట్లాడుతున్నట్టుగా నకిలీ సందేశాలు పంపడం, వీడియోలు తయారు చేయడం లేదా కాల్స్ చేయడం సాధ్యమవుతోంది. దీంతో వ్యక్తిగత, ఆర్థిక మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. తాజాగా పలు దేశాల్లోనే కాకుండా మన దేశంలో కూడా డీప్‌ఫేక్ ఆధారంగా మోసాలు జరుగుతున్నాయి. కొంతమంది మోసగాళ్లు మీ స్నేహితులు, బంధువులు, సహచరులు లేదా అధికారులుగా నటిస్తూ డబ్బు లేదా వ్యక్తిగత సమాచారం తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి మోసాలను గుర్తించడం చాలా కష్టంగా మారింది, ఎందుకంటే అవి నిజంగా ఉన్నట్లే కనిపిస్తాయి. ఇలాంటి మోసాల నుంచి రక్షణ పొందేందుకు ఒక సులభమైన కానీ అత్యంత ప్రభావవంతమైన పద్ధతి 'సేఫ్ వర్డ్'. అది మీరు మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా సహచరులతో మాత్రమే పంచుకునే ఒక ప్రత్యేక పదం లేదా సంకేతం. ఏదైనా అనుమానాస్పద కాల్ లేదా మెసేజ్ వస్తే, ఆ వ్యక్తి నిజమా కాదా తెలుసుకోవడానికి ఆ 'సేఫ్ వర్డ్' అడగాల్సి ఉంటుంది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ ఈ విషయంలో ప్రజలకు హెచ్చరిక చేశారు. ఇలాంటి విషయాల్లో జాగ్రత్త అవసరమని అన్నారు. సేఫ్ వర్డ్ ఎలా ఉపయోగించాలంటే.. మీకు అత్యంత నమ్మకమైన వారితో ఒక ప్రత్యేక సేఫ్ వర్డ్ నిర్ణయించుకోండి. అనుమానాస్పద కాల్ లేదా మెసేజ్ వచ్చినప్పుడు ఆ వర్డ్ అడిగి ధృవీకరించండి. ఆ సేఫ్ వర్డ్‌ను బయట ఎవరితోనూ పంచుకోకండి. బ్యాంక్ వివరాలు, క్షిఖలు లేదా వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకండి. ంఎ మన జీవితాన్ని సులభతరం చేస్తుంది, కానీ అదే మన భద్రతకు ప్రమాదం కావచ్చు. టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండటం, కొత్త మోసాలపై అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం. 'సేఫ్ వర్డ్' వంటి చిన్న జాగ్రత్త ? పెద్ద ప్రమాదాల నుంచి మిమ్మల్ని కాపాడగలదన్నారు. ఇలాంటి మోసాలపై అవగాహన పెంచే ప్రయత్నంగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఎక్స్ లో ఒక హెచ్చరిక పోస్టు చేశారు. ఎఐ టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందుతుందో, అంతే జాగ్రత్త అవసరం అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ భద్రత కోసం 'సేఫ్ వర్డ్' విధానం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఒక చిన్న జాగ్రత్త ? పెద్ద మోసాల నుండి కాపాడుతుంది అంటూ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

# డాక్టర్ ఆత్మహత్య కేసులో కొత్త విషయాలు

దుకు పోలీసులకు కీలకమైన ఆధారాలు లభించాయి. ఎస్సై గోపాల్ బదానే తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ అరచేతిపై సూసైడ్ నోట్ రాసి ఆమె ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు సూసైడ్ నోట్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు మరికొన్ని ఆధారాలు దొరికాయి. డాక్టర్ ఆత్మహత్యకు కారణమని భావిస్తున్న ప్రశాంత్ బంకర్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌తో ఆమె ఎప్పటి కప్పుడు మెసేజ్‌లు చేసినట్లు పోలీసులు గుర్తించారు. డాక్టర్ సూసైడ్ చేసుకోవడానికి ముందు మానసికంగా చాలా కుంగిపోయి చనిపోయి ఉంటుందని భావిస్తున్నారు. ఇటీవల సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ప్రశాంత్ బంకర్ ఇంట్లో మహిళా డాక్టర్ పూజకు హాజరయ్యిందని.. కానీ అక్కడ గొడవ జరిగిన తర్వాత ఆమె అక్కడినుంచి వెళ్లి హోటల్‌లో చేరి, తీవ్ర మనోవేదనతో ఉరి వేసుకొని చనిపోయిందని తెలిపారు. సతారా పోలీసు విభాగానికి చెందిన ఎస్సై గోపాల్ బదానే పలుమార్లు తనపై లైంగిక దాడి చేశాడని ఇప్పటికే ఆమె సూసైడ్ నోట్ లో తెలిపింది. మరో వ్యక్తి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రశాంత్ బంకర్ మానసికంగా వేధింపులకు గురిచేశాడని ఆమె ఆరోపించింది. దర్యాప్తులో భాగంగా పోలీసులు వీరిద్దరినీ అరెస్ట్ చేయగా.. కేసు విచారణ కొనసాగు తుంది. మహారాష్ట్ర మహిళా సంఘం ఛైర్‌పర్సన్ రూపాలి చకాంకర్ మాట్లాడుతూ.. బంకర్ ఇంట్లో వైద్యురాలు లక్ష్మి పూజకు హాజరై, అక్కడ ఫోటోలు తీసుకునే విషయంలో గొడవలు జరిగాయని తెలిపారు. తర్వాత డాక్టర్ అక్కడి నుంచి వెళ్లిపోయిందని.. బంకర్ తండ్రి ఆమెను తిరిగి తీసుకురాగానే, ఆమె మరోసారి హోటల్‌కు వెళ్లిపోయిందని చెప్పారు. ఇదే విషయాన్ని పోలీసు అధికారి తుషార్ దోషి కూడా ధృవీకరించారు.

# సొంత జిల్లాకు అన్యాయం చేస్తున్న రేవంత్

### పాలమూరు-రంగారెడ్డి పై నిర్లక్ష్యం

### జిల్లా ప్రజలు రేంవత్‌ను క్షమించరు

### ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు

### జాగృతి జనంబాటలో కవిత డిమాండ్



మహబూబ్‌నగర్,అక్టోబర్28 : సొంత జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి తీరని అన్యాయం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన కరివెన రిజర్వాయర్‌ను సందర్శించి కవిత మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చారిత్రక అన్యాయం చేస్తున్నారని.. జిల్లా ప్రజలు ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ పార్టీని క్షమించరని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌లను సుప్రీంకోర్టు సస్పెన్షన్‌లో పెట్టినా.. రివ్యూ పిటిషన్ వేయకపోవటం దారుణమని మండిపడ్డారు. సీడబ్ల్యూసీ ప్రాజెక్ట్‌ల పర్మిషన్ ఆపేసి లిస్ట్ లోంచి తీసేసినా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవటం లేదన్నారు. వెంటనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చిన కవిత ప్రజలతో మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లాకు నీరిచ్చే వరప్రదాయని కృష్ణానది అని కొనియాడారు. తెలంగాణ సిద్దించిన తర్వాత అలాంటి కృష్ణానదిపై పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ డిజైన్ చేసుకోవటం జరిగిందని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు 80 శాతం పూర్తి అయ్యాయని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్ళైనా సరే ప్రాజెక్ట్ ఒక్క అడుగూ ముందుకుపడలేదని విమర్శించారు. ఉదండాపూర్, కరివెనలో ఒక తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నార్లపూర్-ఏదుల టన్నెల్ పనులను చేయటం లేదన్నారు. ఒక పక్క ఉన్న నీళ్లను వాడుకోవటం లేదని.. మరో పక్క ఆల్మట్టి ఎత్తు పెంచితే మాట్లాడటం లేదని దుయ్యబట్టారు. తక్షణమే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలనికవిత డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ ను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఉదండాపూర్ నిర్వాసిత రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. భూ నిర్వాసితులకు ఏ రోజు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందో ఆనాటి రేటు కట్టి ఇవ్వాలని చెప్పారు. 2021 నాటికే కటాఫ్ పెట్టటం సరికాదని.. పరిహారం ఇచ్చే నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ఇవ్వాల్సిందేనని అన్నారు. తప్పు బీఆర్ఎస్ చేసిందా? కాంగ్రెస్ చేసిందా? అని కాదని.. ఇక్కడ ప్రజలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి జరగాలని మాత్రమే తాను ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని.. మిగతా పనులు ఈ ప్రభుత్వం చేస్తుందా? లేదా? చెప్పాలని ప్రశ్నించారు. జనంబాటలో భాగంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులతో మాట్లాడారు. తెలంగాణ రాకముందు మహబూబ్ నగర్ లో నీళ్ల కరువు ఎలా ఉండేదో అందరికీ తెలుసని చెప్పారు. వందల ఎకరాలు ఉన్న వారు కూడా నీళ్లు లేక వలస పోయారని ఆనాటి రోజులను గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారానీటి సమస్యలను అధిగమించామని చెప్పారు. కృష్ణా నది నీళ్లను వినియోగించుకోవాలని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ను కేసీఆర్ చేపట్టారని తెలిపారు. ఉదండాపూర్ రిజర్వాయర్ సహా అన్ని పనులు 80 శాతం వరకు అప్పుడే పూర్తయ్యాయని అన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రేవంత్ రెడ్డి గెలిచి కూడా రెండేళ్లు అయ్యిందని చెప్పారు. ఇప్పటి వరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ కోసం భూములు ఇవ్వటానికి ఇక్కడి ప్రజలు పెద్ద మనసు చేసుకొని ఒప్పుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఢిల్లీ విమానాశ్రయంలో తప్పిన ముప్పు

### ఎయిరిండియా బస్సుకు అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ,అక్టోబర్28 : దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిరిండియా బస్సు దగ్ధమైంది. విమానాశ్రయం మూడో టెర్మినల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎయిర్‌క్రాఫ్ట్ రెస్క్యూ సిబ్బంది, అగ్నిమాక సిబ్బంది వెంటనే మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ట్యాక్సీయింగ్ ఏరియాలో నిలిపి ఉంచిన విమానానికి అత్యంత సమీపంలో ఈ ఘటన జరిగినప్పటికీ ఆ సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గ్రౌండ్ హ్యాండిలర్స్‌కు చెందిన బస్సు మధ్యాహ్నం సమయంలో మంటల్లో చిక్కుకుందని, అయితే ఏఆర్ఎఫ్ఎఫ్ నిపుణుల బృందం రెండు నిమిషాల్లోనే మంటలను అదుపు చేసిందని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ అధికారిక 'ఎక్స్' ఖాతాలో తెలియజేసింది. ఘటన సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో ఎవరికీ నష్టం జరగలేదని తెలిపింది. విమాన సర్వీసులు యథాప్రకారం నడుస్తున్నాయని తెలిపింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రత తమకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొంది.

## విపక్షాలవి బూటకపు హామీలు

### ఇంటికో ఉద్యోగం అంటూ మభ్య పెట్టే యత్నం

### మహాఘట్‌బంధన్ మేనిఫెస్టోపై నితీశ్ విమర్శలు

పాట్నా,అక్టోబర్28 : ప్రభుత్వ ఉద్యోగాలు, ఉపాధి పేరుతో విపక్షాలు బూటకపు వాగ్దానాలు చేస్తూ ప్రజలను తప్పదారి పట్టిస్తున్నాయని బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ అన్నారు. ఇంటింటికీ ఒక ప్రభుత్వ ఉద్యోగమంటూ విపక్ష 'మహాగట్‌బంధన్' మంగళవారం నాడు విడుదల చేసిన మేనిఫెస్టోలో ప్రకటించింది. ఈ నేపథ్యంలో విపక్షాల తప్పుడు వాగ్దానాలు చేస్తున్నాయంటూ నితీష్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో విమర్శించారు. 'మహాకూటమి ప్రభుత్వం 15 ఏళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉంది. అప్పుడు యువతకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదు. రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టారు. విపక్షాల చెబుతున్న మాయమాటల భ్రమలో పడవద్దని ప్రజలను కోరుతున్నారు. మా ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గుర్తుంచుకోండి. ఇకముందు కూడా అభివృద్ధిని కొనసాగిస్తాం. చేసిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తాం' అని నితీష్ పేర్కొన్నారు. బిహార్‌లో 2005కు ముందు నిరక్షరాస్యత, నిరుద్యోగత, వలసలు ఉండేవని.. ఉన్నత విద్య కోసం ఒక్క మంచి విద్యాసంస్థ కూడా ఉండేది కాదని, యువత చీకట్లో మగ్గేదని నితీష్ గుర్తుచేశారు. యువకులు ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వెళ్లి అక్కడ అవమానాలు పాలయ్యేవారని చెప్పారు. ఉద్యోగాల్లో ఖాళీలను భర్తీ చేసేవారు కాదని, ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా ఉండేదని అన్నారు. పనిచేసే వాతావరణం కానీ, సౌకర్యాలు కానీ, నెలవారీ జీతాలు, పింఛన్లు వచ్చేవి కావని తెలిపారు. జీతాల కోసం ఆరు నెలలపాటు ఎదురు చూపులు, వేతనాలు, పెన్షన్ల కోసం నిరసనలు చోటుచేసుకునేవని అన్నారు. ఇప్పుడు అదే వ్యక్తులు అధికారం కోసం తప్పుడు హామీలు ఇస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం 2005 నుంచి 2020 వరకూ 8 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు.

## తుఫాన్ ముప్పును ఎదుర్కొనేందుకు సన్నద్ధం

### అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశాలు

### కేంద్రమంత్రి శ్రీనివాస వర్మతో కలసి సమీక్ష

### పునరావాస కేంద్రాల్లో ఏర్పాట్లపై ఆరా

భీమవరం,అక్టోబర్28 : మొంథా తుపానుని ఎదుర్కొనేందుకు అధికారులందరూ 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు. మంగళవారంభీమవరం కలెక్టరేట్‌లో అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ సమీక్షా సమావేశం నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఏ ఒక్క ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. తుపాను నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. పునరావాస కేంద్రంలోని ఏర్పాట్లపై తుపాను బాధితులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని ప్రతీ పునరావాస కేంద్రంలో ఆహారం, తాగునీరు, మందులు అందుబాటులో ఉంచాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. తుపాను అనంతరం పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశర చేశారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సూచించారు. మరోవైపు.. పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మంగళవారం పర్యటించారు. పశ్చిమగోదావరి జిల్లాలో పునరావాస కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే, తుపాను కారణంగా కోతకు గురైన పీఎం లంక సముద్ర తీర ప్రాంతాన్ని మంత్రి గొట్టిపాటి, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పరిశీలించారు. సముద్ర కోత నివారణకు అధికారులు చేపట్టిన పనులను మంత్రి గొట్టిపాటి పర్యవేక్షించారు. లోతట్టు ప్రాంత ప్రజలను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని వెల్లడించారు. విద్యుత్ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు.

## విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

### గేమ్‌ఛేంజర్‌గా యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు

### వచ్చే ఏడునుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్

### డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



ఖమ్మం,అక్టోబర్28 : రాష్ట్ర విద్యా వ్యవస్థను గేమ్ చేంజర్‌గా మార్చే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో విద్యా రంగంపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలవాలన్న దృష్టితో సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని చెప్పారు. ఆ దిశగా ఆర్థికశాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు.గ్రామీణ యువత పోటీ పరీక్షల కోసం దూరప్రాంతాలకు వెళ్లి ఖర్చులు పెట్టాల్సిన అవసరం లేకుండా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. డిజిటల్ లైబ్రరీ, నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్‌లైన్ కోచింగ్, పోటీ పరీక్షలకు అవసరమైన మొత్తం స్టడీ మెటీరియల్ ఈ సెంటర్లలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఖమ్మం జిల్లాలో ఐదు ప్రదేశాల్లో ఇవి ప్రారంభించేందుకు చర్యలు వేగవంతం చేశామని చెప్పారు. పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ అందించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని భట్టి ప్రకటించారు. మారుతున్న పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా, పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి మండలంలో మూడు ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూళ్లుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక వసతులు, బోధనా సౌకర్యాలు పెంచుతున్నామని స్పష్టం చేశారు. ప్రతి పది గ్రామాలకు ఒక పాఠశాలను గుర్తించి అప్‌గ్రేడ్ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని స్థానిక సీఎస్ఆర్ నిధుల ద్వారా అందించే విధంగా సూచనలు ఇచ్చామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల పైన సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసి విద్యుత్‌లో స్వయం సమృద్ధిని సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

## 17శాతం ఉన్నా సిఎంగా అవకాశం ఏదీ

### ఎన్‌డిఎ, ఇండియా కూటముల మోసపూరిత రాజకీయం

### బీహార్ ఎన్నికల ప్రచారంలో ఓవైసీ విమర్శలు

పాట్నా,అక్టోబర్28 : బిహార్ జనాభాలో 17 శాతం మైనారిటీలు ఉన్నప్పటికీ ముస్లిం ముఖ్యమంత్రి ఎందుకు లేరని ఏఐఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. ఇటు ఎన్డీయే, అటు 'ఇండియా' కూటమి ముస్లింలను మోసగిస్తున్నాయని విమర్శించారు. గోపాల్ గంజ్ నుంచి బిహార్ ఎన్నికల ప్రచారానికి ఒవైసీ మంగళవారంనాడు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని 32 నియోజకవర్గాల్లో ఎంఐఎం పోటీ చేస్తోంది. 'రాష్ట్ర జనాభాలో 17 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ముస్లింలు ఎందుకు సీఎం కాకూడదు? జనాభాలో 3 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక వ్యక్తి ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తామని హామీ ఇస్తే దానితోనే సరిపుచ్చుకోవాలని అనుకుంటున్నారు' అని ఒవైసీ అన్నారు. ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా నిషాద్ నేత ముఖేష్ సహానిని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఇటీవల ప్రకటించారు. సమాజంలోని ఇతర వర్గాలతో పాటు ముస్లింలకు కూడా ఉప ముఖ్యమంత్రి పదవి కల్పిస్తామని హామీ ఇచ్చారు. బీజేపీపై మైనారిటీల్లో ఉన్న భయాన్ని ఆసరాగా తీసుకుని కాంగ్రెస్, ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీలు ముస్లిం ఓట్లకు గాలం వేస్తున్నాయని, అయితే ఈ పార్టీలు బీజేపీని అడ్డుకోలేవని ఒవైసీ అన్నారు. టిక్కెట్ల పంపిణీలో జనాభా ప్రాతిపదికన టిక్కెట్లు ఇవ్వలేని అవకాశవాద పార్టీల మాయలో పడవద్దని అన్నారు. ముస్లిం కమ్యూనిటీ సొంతంగా నాయకత్వాన్ని పటిష్టం చేసుకోవాలని సూచించారు. కేంద్రంలోని బేజీపీపైనా ఒవైసీ విమర్శలు గుప్పించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నివర్గాల ప్రగతి కోసం పాటుపడుతున్నామని చెబుతుంటారని, కానీ ఆయన పార్టీ ఒక్క ముస్లింకు కూడా ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వలేదని ఆక్షేపణ తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సైతం పదపదే చొరబాటుదారుల ప్రస్తావన చేస్తూ మైనారిటీలను విమర్శిస్తుంటారని, ఇంతపెద్ద ఎస్ఐఆర్ చేపట్టి ఎంతమంది చొరబాటుదారులను నిలువరించారో చెప్పాలని అన్నారు. అమిత్‌షా మంత్రిత్వ శాఖ పరిధిలోని బీఎస్ఎఫ్ దేశ సరిహద్దులో మోహరించి ఉండగా చొరబాట్లు ఎలా కొనసాగుతున్నాయో చెప్పాలన్నారు. ఈ అంశాలపై అసెంబ్లీలో బిహార్ ముస్లింలు నిలదీయాలను కుంటే ఎఐఎంఐఎం పతంగి గుర్తుకు ఓటేయాలని కోరారు. మోదీ మనసు అహ్మదాబాద్‌పై, నితీష్ మనసు రాజ్‌గిర్‌పై, లాలూ మనసు ఆయన కొడుకుపైనా ఉంటుందని, సామాన్య ప్రజానీకం గురంచి వారికి ఆలోచనే లేదని ఒవైసీ విమర్శించారు.



## మొంథా నేపథ్యంలో డివిజనల్ వార్ రూమ్‌లు

### కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశం

న్యూఢిల్లీ,అక్టోబర్28 : 'మొంథా' తీవ్ర తుపాను నేపథ్యంలో సత్వర నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా ఒడిశా, తెలుగు రాష్ట్రాల్లో డివిజనల్ వార్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలను రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశించారు. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు డివిజన్లలో అవసరమైన సామగ్రి, యంత్రాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొంథా తుపాను దృష్ట్యా తీసుకుంటున్న చర్యలపై నివేదిక కోరారు. తీసుకోవాల్సిన మరిన్ని చర్యలపై దిశానిర్దేశర చేశారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రయాణికులకు అసౌకర్యాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర వేళల్లో సత్వరం స్పందించాలన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికపై కాంగ్రెస్ వ్యూహం

### డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు

హైదరాబాద్,అక్టోబర్28 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. ప్రతి డివిజన్ వారీగా మంత్రులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉప ఎన్నికలో ప్రతి ఓటు కీలకమని భావించిన సీఎం, బలమైన మంత్రులను రంగంలోకి దింపారు. ఈ క్రమంలో రహమత్‌నగర్ డివిజన్‌కు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను నియమించారు. బోరబండ డివిజన్ బాధ్యతలు సీతక్క, మల్లు రవికి అప్పగించారు. వెంగళ్ రావునగర్ డివిజన్‌లో తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సమన్వయం చేస్తారు. సోమాజిగూడ డివిజన్ పర్యవేక్షణ బాధ్యతలు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ వహించనున్నారు. షేక్‌పేట డివిజన్ బాధ్యతలు కొండా సురేఖ, వివేక్ తీసుకుంటారు. ఎర్రగడ్డ డివిజన్‌ను దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు చూసుకుంటారు. అలాగే యూసుఫ్‌గూడ డివిజన్ పర్యవేక్షణ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నంలకు అప్పగించారు. ఉప ఎన్నికలో సమన్వయం, ప్రచార వ్యూహం, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రతి మంత్రి స్థాయిలో పర్యవేక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## మొంథా తుపాను ప్రభావిత జిల్లాల్లో చర్యలు

### జాతీయ రహదారులపై రవాణా నిషేధం

అమరావతి,అక్టోబర్28 : మొంథా తుపాను ప్రభావిత జిల్లాల్లో భారీ వర్షాల నేపథ్యంలో రహదారులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ అధికారులు ఆంక్షలు విధించారు. జాతీయ రహదారుల్లో ప్రయాణించే భారీ వాహనాలను మంగళవారం రాత్రి 7 గంటల నుంచి నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ అధికారులు ప్రకటించారు. తుపాను ప్రభావిత జిల్లాల కంటే ముందుగానే ఏదైనా సురక్షిత ప్రాంతంలో వాహనాలు ఆపాలని సూచించారు. తుపాను నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్పా ప్రయాణాలు చేయొద్దని అధికారులు కోరారు. మరోవైపు.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆర్టీసీ బస్సులకు బ్రేక్ పడింది. మొంథా తుపాను కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బస్సులని నిలిపివేసినట్లు అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి రాఘవ కుమార్ ప్రకటించారు. ప్రయాణికులు ఎవరూ బస్టాండ్‌కి రావొద్దని సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అన్ని డిపోల నుంచి ఆర్టీసీ బస్సులను నిలిపివేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌కి వెళ్లే ప్రైవేట్ బస్సులు కూడా నిలిపివేశామని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని రాఘవ కుమార్ సూచించారు.

## నవీన్ యాదవ్ పక్కా లోకల్

### దండుపాళ్యం బ్యాచ్ అంటే దంచికొడతం

### జూబ్లీహిల్స్ ప్రచారంలో మంత్రి సీతక్క

హైదరాబాద్,అక్టోబర్28 : జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ పక్కా లోకల్ వ్యక్తి అని.. ఆయన గెలుపును ఎవరూ ఆపలేరని మంత్రి సీతక్క ధీమా వ్యక్తం చేశారు.ఉప ఎన్నిక దృష్ట్యా నియోజకవర్గంలోని బోరబండ డివిజన్ లో నవీన్ యాదవ్ కు మద్దతుగా సీతక్క విస్తృతంగా పర్యటించారు. నవీన్ యాదవ్‌ను పదే పదే రౌడీ షీటర్ అని బీఆర్ఎస్ వాళ్లు అనడం కరెక్ట్ కాదని అన్నారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ నేతలు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఏం చేసిందో.. రెండేళ్లలో తామేం చేశామో ప్రజలకు అంతా తెలుసని అన్నారు. మరోసారి మా కేబినెట్‌ను దండుపాళ్యం బ్యాచ్ అంటే ఊరుకునే ప్రసక్తే లేదని.. దంచికొడతామని సీతక్క వార్నింగ్ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో అధికార కాంగ్రెస్ పార్టీ స్పీడ్ పెంచింది. అన్ని డివిజన్ లలో ప్రచారాన్ని ముమ్మరం చేసింది. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ప్రతి డివిజన్‌లలో ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని డివిజన్ల వారీగా ఇప్పటికే మంత్రులు ప్రచారంలో నిర్వహిస్తుండగా.. తాజాగా మంత్రులకు డివిజన్ల వారీగా బాధ్యతలు అప్పగించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం మొదలుపెట్టారు. పాదయాత్రలు, ఇంటింటి ప్రచారాలు చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి పనులు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు తిప్పికొడుతూ తమ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను వివరించనున్నారు.

# సంపాదకీయం

## ఎల్ఐసి ఉనికికే ప్రమాదం!

ఆదానీతో మోడీ బంధం ఎంతో బలమైనది. అది ఫెవికాల్ లాంటిది. దానిని విడదీయడం అంత సులువు కాదు. గత పదేళ్లుగా ఇది రుజువైన విషయం. ఆదానీ కంపెనీపై వరుసగా విమర్శలు వస్తున్నా ..ఏనాడూ చర్యలు తీసుకోలేదు. సరికదా ఖండించడానికి కూడా ప్రధాని మోడీ పెదవి విప్పలేదు. ఆదానీ వ్యవహారంపై గతంలో పార్లమెంట్ స్తంభించింది. ఆదానీ గ్రూపు ఆర్థిక అవతవకలు, అమెరికా సంస్థ ఆరోపణలు అలా ఉండగానే తాజగా ఆ కంపెనీకి ఎల్ఐసి మొత్తాన్ని ధారపోసారు. గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం నడిచింది. ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత జీవిత బీమా సంస్థ ఎల్ఐసిని అదానీ ప్రయోజ నాల కోసం కేంద్ర ప్రభుత్వం బలి పెట్టడంపై వస్తున్న విమర్శలను సైతం పట్టించుకోవడం లేదు. అంటే ప్రధాని మోడీ తన ప్రధాని పదవిని అడ్డం పెట్టి ఆదానీకి అండగా నిలబడ్డారని వేరుగా చెప్పనక్కరలేదు. కోట్లాదిమంది పాలసీదారుల, ఉద్యోగుల, అధికారుల ప్రయోజనాలను అదానీ వ్యాపార కాంక్షకు సమిధలు చేయడం అమానుషం. నిజానికి గతంలోనే ఎల్ఐసిని ప్రైవేటీకరించాలని చూశారు. దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సైతం ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేశారు. కానీ బిజెపికి పూర్తి మెజార్టీ రాకపోవడం, ఎపిలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడడంతో ఆగిపోయింది. ఎల్ఐసిని ప్రైవేటీకరిస్తే ఆదానికి అప్పగించేవారేమో అన్న అనుమానాలు ఇప్పుడు కలుగుతున్నాయి. దేశీయంగా ఉన్న కంపెనీలను ఇలా తన తాబేదార్లకు కట్టబెట్టే కుట్ర లోపాయకారిగా జరుగుతున్నదని ప్రజలు గుర్తించాలి. ఎల్ఐసి మొత్తాలను ఆదానికి అప్పుగా బదిలీ చేయడంపై దేశంలో అప్పుడే నిరసనలు మొదలయ్యాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలుగు రాష్ట్రాల్లో లెఫ్ట్ నేతలు కూనంనేని సాంబశివరావు, బివి రాఘవులు వంటివారు, మరికొందరు నిరసనల గళం విప్పారు. బీహార్ ఎన్నికల సందడిలో ఇదంతా గుట్టు చప్పుడు కాకుండా సాగిపోతోంది. సామాన్యుల చెమట చుక్కలే పెట్టుబడిగా ఎదిగిన ఎల్ఐసికి చెందిన వేల కోట్ల రూపాయల మొత్తాన్ని అదానీ గ్రూపునకు గుట్టుచప్పుడు కాకుండా మళ్ళించేందుకు అత్యున్నత స్థాయిలో కుట్ర జరిగిందన్నది చెప్పకనే చెప్పవచ్చు. అమెరికా నుండి వెలువడే 'వాషింగ్టన్ పోస్ట్' పత్రికలో ఈ కథనం తొలుత రావడం గమనార్హం. అంతర్జాతీయంగా విత్తసంస్థలు అదానీకి అప్పులు ఇవ్వడానికి నిరాకరిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం 3.9 మిలియన్ డాలర్లు అంటే 33 వేల కోట్ల రూపాయలను అదానీ గ్రూపునకు మళ్లించడానికి సిద్ధమైందని వార్తలు వచ్చాయి. ఇందులో భాగంగానే అదానీ పోర్ట్స్ అనుబంధ సంస్థ రుణాల రీఫైనాన్స్ కోసం జారీ చేసిన 585 బిలియన్ డాలర్ల దాదాపు రూ.5,000 కోట్లు బాండ్లను ఎల్ఐసి కొనుగోలు చేసింది. 'అదానీపై లంచం, మోసం ఆరోపణలపై అమెరికా కోర్టుల్లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో అనేక అమెరికా, యూరోపియన్ బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి వెనుకాడాయి. కానీ.. భారత ప్రభుత్వం మాత్రం అదానీ కోసం ప్రత్యేక ఆర్థిక మద్దతు ప్రణాళికను రూపొందించిందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్ఎస్), ఎల్ఐసి నుండి పొందిన అంతర్గత పత్రాలు సహా అధికారులు, బ్యాంకర్లతో ఇంటర్వ్యూల ఆధారంగా ప్రభుత్వం ఈ నిధుల మళ్లింపునకు ఏ విధంగా పాల్పడిందో గుర్తించామని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొందంటే పథకం ఎంత పకడ్బందీగా రూపొందించారో తేటతెల్లమవుతుంది. ఆదానీ పోర్ట్సు అప్పటికే తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించడం కోసం బాండ్లను జారీ చేయాలని నిర్ణయించుకున్న సమయంలోనే ఉన్నత స్థాయిలో ఎల్ఐసి నిధుల తరలింపునకు సంబంధించిన ప్రణాళిక సిద్ధమైందని అర్థం అవుతోంది. మే 30వ తేదీన అదానీ పోర్ట్సు విడుదల చేసిన మొత్తం బాండ్లను ఎల్ఐసి కొనేసింది. అదానీ గ్రూపు షేర్లు, బాండ్లు కొనడానికి విదేశీ విత్త సంస్థలేవీ సిద్ధం కాని నేపథ్యంలో భారత ప్రభుత్వరంగ బీమా సంస్థచేత కొనిపించి, అదానీ గ్రూపునకు విశ్వసనీయత కల్పించాలన్నదే ఆ పథకంలో భాగంగా అర్థం చేసుకోవచ్చు. ఆ పాచిక పారింది కనుకనే అంతకు ముందు వెనక్కి తగ్గిన అమెరికా సంస్థ ఏథెన్ ఇన్సూరెన్స్ జూన్‌లో 750 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.6,650 కోట్లు పెట్టుబడులు పెట్టింది. ఆదానీ ఆర్థిక అక్రమాలు, అవినీతిపై 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వరుస రిపోర్టులను విడుదల చేసింది. అదానీ కృత్రిమంగా తన కంపెనీల షేర్లను పెంచుకుంటున్నారని.. డొల్ల కంపెనీలతో పన్నులు ఎగ్గొడుతున్నారని విశ్లేషించింది. అదానీ కంపెనీలు ప్రమాదకర అప్పుల్లో ఉన్నాయని కూడా వెల్లడించిన విషయం తెలిసిందే. దీనికి తోడు తాజాగా వాషింగ్టన్ పోస్ట్ రిపోర్ట్ ఇటు ప్రభుత్వ వర్గాల్లోనూ, అటు ఇన్వెస్టర్లు, కార్పొరేట్ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులకు సంబంధించి తమపై ఎవరి ఒత్తిళ్లు లేవని ఎల్ఐసి పేర్కొంది. బోర్డు ఆమోదించిన విధి విధానాల మేరకే తాము పెట్టుబడులు పెడతామని, వాటిపై తమదే తుది నిర్ణయమని బుకాయించింది. అందువల్ల ఎల్ఐసిలో ఏం జరుగుతుందో దేశ ప్రజలకు తెలపడం ప్రభుత్వ బాధ్యత. ఈ వ్యవహారంపై పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించడం అవసరమన్న డిమాండ్‌ను కూడా ఆమోదిం చాలి. ఇంతపెద్ద మొత్తంలో వ్యవహారం గుంభనంగా సాగడాన్ని అడ్డుకోవాలి. ఎల్ఐసిని మరోమారు ప్రైవేట్ రంగానికి అప్పగించే కుట్రలో కూడా ఇదో భగంగా చూడాలి. అందుకోసం ప్రభుత్వంపై ప్రజల ఒత్తిడి పెరచాలి. పాలకుల కార్పొరేట్ అనుకూల నిర్ణయాలపై నిలదీయాలి. లేకుంటే ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ కావడం ఖాయం. దీనిపై విపక్ష కాంగ్రెస్ గట్టిగా నిలబడాలి. నిజానిజాలను వెల్లడించేందుకు పోరాటం చేయాలి. ఓట్ చోరీ పక్కన పెట్టి ఎల్ఐసిని రక్షించే పోరాటానికి దిగాలి. అందుకు దేశంలోని ప్రజలు కూడా అడుగులు వేయాలి.

# అమెరికాకు తల ఒగ్గితే భవిత అయోమయం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2025 జులై 8వ తేదీ నాటికి అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారతదేశానికి గడువు విధించిన నేపథ్యంలో వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని భారత బృందం, జేమీసన్ గ్రియర్ నేతృత్వంలోని అమెరికా బృందంతో వాషింగ్టన్‌లో 2 రోజుల చర్చలు జరిపింది. గోయల్ రెండు రోజుల క్రితం తిరిగి భారత దేశానికి వచ్చినప్పటికీ, వాణిజ్య కార్యదర్శి ఇంకా అమెరికాలో ఉన్నసమయంలో ట్రంప్ ఏకపక్షంగా భారతదేశంతో ఒక పెద్ద వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించాడు. ఇందులో భారతదేశాన్ని మరింత తెరవాలని స్పష్టమైన సందేశం ఉంది. అయితే వివరాలు ఇంకా వెల్లడించలేదు. ఇది ట్రంప్ 2025 మే 10న ప్రకటించిన అమెరికా -మధ్యవర్తిగా ఇండో -పాక్ కాల్పుల విరమణ, దానితో అనుసంధానించిన అమెరికా- భారత వాణిజ్య ఒప్పంద ప్రకటన కొనసాగింపే. ఇది మరోసారి ఆర్ఎస్ఎస్ ప్రేరేపించిన మోడీ పాలన అమెరికా సామ్రాజ్యవాదానికి చేసిన దౌర్భాగ్యకర నయా వలసవాదానికి తలవంచే విధానాన్ని బయటపెడుతోంది. 2025 ఏప్రిల్ 2న ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా రక్షణాత్మక షరతులు, పరిమితులు విధిస్తూ జారీ చేసిన కార్యనిర్వాహక ఆదేశంలో భాగంగా ఉక్కు, అల్యూమినియంలపై 26% పన్నులు విధించడమే కాకుండా, భారత్‌లో తమ మార్కెట్‌కు (%ఝీతీనివ్ ×అసఖు%) అడ్డంకులు లేని ప్రవేశం కోసం డిమాండ్ చేశారు. ప్రపంచంలోని తూర్పున చైనా నుండి పశ్చిమ యూరప్, కెనడా వరకు పలు దేశాలు వెంటనే ప్రతిచర్యలు ప్రకటించాయి.లాటిన్ అమెరికా దేశాలు, ఆఫ్రికా దేశాలు కూడా ఈ ఏకపక్ష ట్రంప్ పన్నుల విధింపునకు వ్యతిరేకంగా గళమెత్తాయి. చైనా కౌంటర్ (ప్రత్యర్థిగా పన్నులుగా విధానానికి) టారిఫ్‌లకు ప్రతిచర్యగా ట్రంప్ చైనాతో రెండు దఫాల చర్చలతర్వాత వాణిజ్య ఒప్పందానికి వెళ్లాల్సి వచ్చింది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి మాటలు పలికే మోడీ మాత్రం ట్రంప్ ఏకపక్షంగా బెదిరించే పద్ధతిలో పన్నులను విధించటం గురించి ఏమీ మాట్లాడకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ఇప్పుడు ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంలో భారతదేశంలో తక్కువ వేతనంతో పని చేసే రంగాలైన టెక్స్‌టైల్, రత్నాభరణాలు, చర్మవస్తువులు, వస్త్రాలు, ప్లాస్టిక్, రసాయనాలు, రొయ్యలు, నూనెగింజలు, ద్రాక్ష, అరటిపండ్లపై అదనపు 26% పన్నుల నుండి పూర్తి మినహాయింపు కోసం వేడుకుంటుంటే, అమెరికా మాత్రం అధునాతన సాఫ్ట్‌వేర్‌లు, పరిశ్రమల వస్తువులు, ఆటో లు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, పెట్రో రసాయన ఉత్పత్తులు, వైన్, పాల ఉత్పత్తులు, ఆపిల్స్, ఇంతటితోనే కాకుండా జన్యుపరిణామం చేసిన పంటలపై డ్యూటీ మినహాయింపులు కోరుతోంది. ఈ ఒప్పందం ద్వారా 2025లో 191 బిలియన్ డాలర్లుగా ఉన్న ఇరు దేశాల వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు పెంచాలన్నది లక్ష్యం. ఈ కొత్త ఒప్పందాన్ని 2025 జులై 8న ప్రకటించే అవకాశం ఉంది. స్వతంత్ర పరిశీలకుల ప్రకారం ట్రంప్ భారతదేశాన్ని మరింతగా తెరవాలి 'ఓపెన్ అప్ ఇండియా' అనేది 'స్టార్టప్ ఇండియా' చొరవను సూచిస్తుంది. ఇది స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు మద్దతు ఇచ్చే పర్యావరణ వ్యవస్థను పెంపొందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రధాన కార్యక్రమం. వ్యవస్థాపకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశాన్ని ఉద్యోగ సృష్టికర్తల దేశంగా మార్చడం దీని లక్ష్యం. ఈ చొరవ పన్ను మినహాయింపులు, నిధులకు సులభమైన ప్రాప్యత, మేధో సంపత్తి రక్షణకు మద్దతు వంటి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. కొత్తప్రకటన ఆధారంగా మోడీ పాలన అమెరికా ఉత్పత్తుల కోసం ఎర్రతివాచి పరచడానికి సిద్ధమవుతోంది. 2020 నివేదిక ప్రకారం ప్రపంచ బ్యాంకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్‌లో భారతదేశం 190 దేశాలలో 63వ స్థానంలో ఉంది. 2014లో 142వ స్థానం నుండి ఇది గణనీయమైన మెరుగుదల. 2021లో ప్రపంచ బ్యాంకు ఈ నివేదికను నిలిపివేసింది. కానీ అప్పటి వరకు భారతదేశం సాధించిన పురోగతి నియంత్రణ సంస్కరణలకు, మరింత వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించడంలో దాని నిబద్ధతను హైలైట్ చేసింది. ఫలితంగా భారత ఔషధ పరిశ్రమపై తీవ్ర ప్రభావంపడడం, డిజిటలైజేషన్, కృత్రిమ మేధ (ఎఐ)వంటి సాంకేతిక విధానాలలో భారత్ కష్టపడి సాధించిన పురోగతిని దెబ్బతీసే పరిస్థితులు ఏర్పడుతాయి. సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్స్, పాలు మొదలైన వాటిపై అమెరికా ఒత్తిడి వల్ల వచ్చే కొత్త పన్ను మినహాయింపుల మొదటగా నష్టపోయేది,బలిపశువులు అయ్యేది రైతాంగమే. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై తక్కువ పన్నులు, జిఎం -(జెనిటికల్లి మాడిఫైడ్ - జన్యుపరంగా మార్పిడి చేయబడింది- ఉదాహరణకు బిటి విత్తనాలు%-%) విత్తనాల స్వేచ్ఛా ప్రవేశం, అమెరికా అగ్రిబిజినెస్, బహుళజాతి కంపెనీల (ఎంఎన్‌సిల) స్వేచ్ఛా విస్తరణ భారత వ్యవసాయానికి ఘోర విపత్తుకావడం ఖాయం. ఇది 2020 సెప్టెంబర్‌లో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) ఆదేశాల ప్రకారం కొవిడ్ సమయంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన మూడు రైతు చట్టాలను గుర్తుకు తెస్తోంది. అదే విధంగా రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు అమెరికా -భారత పౌర అణు ఒప్పందాన్ని (సివిల్ న్యూక్లియర్ ఒప్పందాన్ని)కూడా ఈ వాణిజ్య ఒప్పందానికి అనుబంధంగా కలిపారు. దీనిలో భాగంగా అణుశక్తి చట్టాన్ని( అటామిక్ ఎనర్జీ చట్టం) సవరించడం, ప్రైవేట్ పెట్టుబడులకు అనుమతులు ఇవ్వడం, న్యూక్లియర్ ప్రమాదం జరిగితే కంపెనీల బాధ్యతను తగ్గించేలా సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ (అణు నష్టానికి పౌర బాధ్యత చట్టాన్ని-) చట్టాన్ని సవరించడం మోడీ ప్రభుత్వం ప్రతిజ్ఞాబద్ధమైంది. 2025 బడ్జెట్‌లో విదేశీ న్యూక్లియర్ సంస్థలకు చిన్న మాడ్యులర్ రియాక్టర్లు నిర్మించడానికి మార్గం ఇచ్చినది.

# కేంద్రానికి దివాళాకోరు విధానం

### ఎల్ఐసి మొత్తాలను ఆదానికి బదలాయించే కుట్ర

### టీచర్స్ ఎంఎల్‌సి బి గోపీమూర్తి తదితరుల ఆందోళన


విజయవాడ,అక్టోబర్28(ఆర్ఎన్ఎ): ఎల్ఐసిలోని వేల కోట్ల రూపాయలను అదానీకి అప్పనంగా అప్పగించిన కేంద్ర ప్రభుత్వ దివాళాకోరు ఆర్థిక విధానాలపై రాజీలేని పోరాటం సాగించాలని ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి బి గోపీమూర్తి పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయివేటీకరణ నిలుపుదల చేయాలని, ప్రజాధనాన్ని కాపాడాలని, కార్పొరేట్ అనుకూల విధానాలు విడనాడాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అమెరికా వాషింగ్టన్ పోస్ట్ కథనం ప్రకారం ఎల్ఐసి ధనం రూ.33 వేల కోట్లు అదానీ కంపెనీకి చెల్లించేందుకు జరిగిన చర్చల వివరాలు వెలుగులోకి రావడం దేశ ప్రజలను ఆందోళన గురిచేస్తోందన్నారు. ప్రజలు మౌనంగా ఉంటే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదని, పోరాటంతోనే హక్కులను, ఆస్తులను కాపాడు కోవచ్చని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా 15 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు ప్రజలను ఒప్పించి ఎల్ఐసిలో ఖాతాదారులుగా మార్చడం ద్వారా సృష్టించిన సంపదపై కార్పొరేట్ల కన్ను పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరిలోనే అదాని గ్రూపు కంపెనీలో ఎల్ఐసి పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడితే ఖాతాదారుల కుగాని, దేశ ప్రజలకుగాని తెలియకుండా కేంద్ర ప్రభుత్వం దొంగచాటు వ్యవహారాలు నడుపుతోందని దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమం కోసం తమ సంఘం కృషి చేస్తోందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో బందీగా మార్చడంలో మోడీ సఫలమయ్యారని విమర్శించారు.

# సిరిసిల్ల నేతన్నలపై అణచివేత ఆపాలి

ఉరిసిల్లగా మారిన సిరిసిల్లను ఆదుకునేందుకు, ఆకలి చావు లు, ఆత్మహత్యలు, వలసలను నివారించడానికి ఇదివరకటి కేసీఆర్ ప్రభుత్వం బతుకమ్మ చీరలు, ఆర్‌వీఎం వంటి పథకాలు తెచ్చింది. అవి కార్మికుల ఉపాధికి ఆధారమయ్యాయి. స్కూల్ విద్యార్థి, విద్యార్థినుల యూనిఫామ్‌లు, బతుకమ్మ పండుగకు బతుకమ్మ చీరల ఉత్పత్తి సిరిసిల్ల కార్మికుల ఉపాధికి భరోసానిచ్చాయి. బతుకమ్మ చీరల్లో అవినీతి జరిగిందని, నాణ్యత లేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాన్ని రద్దు చేసింది. బతుకమ్మ చీరల్లో నాణ్యత లేకపోతే అంతకంటే మంచి చీరలను తయారు చేయించాలి. అవినీతి జరిగితే అవినీతి చేసిన అధికారులపై, యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి తప్ప ఉన్న పథకాలను తీసివేసి ఉపాధి లేకుండా చేసి కార్మికులను రోడ్డున పడేయడం ప్రజాపాలన అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సబబేనా? సంవత్సరన్నర కాలంలో 38 మంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారు. వందలాది మంది ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లారు. ఇటువంటి పరిస్థితుల్లో కార్మికులు మరోసారి పోరుబాట పట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. దీంతో బతుకమ్మ చీరల స్థానంలో తెలంగాణ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక గ్రూపుల్లో ఉన్న 65 లక్షల మంది మహిళలకు రెండు చీరల చొప్పున 1 కోటి 30 లక్షల చీరలను ఉత్పత్తి చేయిస్తామని, తద్వారా కార్మికులకు ఉపాధి, మెరుగైన ఆదాయం కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. చీరల ఉత్పత్తికి ఆర్డర్ తెచ్చుకున్న సంఘాలకు, యాజమాన్యాలకు ఒక మీటర్‌కు రూ.9 చొప్పున చెల్లిస్తామని ప్రభుత్వం ధర నిర్ణయించింది. కష్టపడి చీరలను నేసే కార్మికుడికి కూలి మాత్రం ప్రభుత్వం నిర్ణయించలేదు. ఇదెక్కడి న్యాయం? చీరల ఉత్పత్తికి కూలి ప్రభుత్వం నిర్ణయించాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరితే మీరు యజమానులను అడగండి మాకు సంబంధం లేదని చేతులు దులుపుకోవడం సరైనదేనా? ఈ నేపథ్యంలో సిరిసిల్ల నేత కార్మికులు ఏప్రిల్ 1 నుండి సమ్మెకు దిగారు. ఈ సమ్మెను విచ్ఛిన్నం చేయడం కోసం సమ్మె చేస్తున్న కార్మికులను, వారికి అండగా నిలబడిన కార్మిక సంఘాల నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారు. కేసులు పెడతామని భయపెడుతున్నారు. కార్మికులను, నాయకులను పోలీసులు భయాందోళనలకు గురిచేయడం ప్రజాస్వామ్యబద్ధమేనా? తమకు ప్రభుత్వం కూలి నిర్ణయించాలని, పాలిస్టర్ వస్త్రానికి కార్మికుల ఒప్పందం ప్రకారం కూలి చెల్లించాలని, 2023లో కార్మికులకు చెల్లించాల్సిన 10 శాతం యారన్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని, 10 శాతం యారన్ సబ్సిడీని వర్తింపజేయాలని ప్రజాస్వామ్యబద్ధంగా సమ్మె నోటీస్ ఇచ్చి సమ్మె చేస్తున్న కార్మికులను నిర్బంధించి సమ్మెను విచ్ఛిన్నం చేయాలనుకోవడం ప్రజాపాలన అనిపించుకుంటుందా? ప్రభుత్వానికి కార్మికుల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే నిర్బంధం, అరెస్టులకు పాల్పడకుండా కార్మికులు అడుగుతున్న న్యాయమైన కోర్కెలను తీర్చాలి. సమస్యలను పరిష్కరించకుండా నిర్బంధించి పరిపాలన చేస్తామంటే కార్మికులు చూస్తూ



# నైతికబలమే ఆత్మశక్తి



ఆధ్యాత్మికం

ప్రభువు చుట్టూ ప్రజలు తండోపతండాలుగా ఉండేవారు. ఆయన సన్నిధిలో ఆకలి నిద్రలు మరచి పులకించిపోయేవారు. ప్రభువు పలుకులే వారికి దివ్యౌషధాలు. అలాంటి వారిని అప్పుడప్పుడూ కొందరు అహంకారులు పట్టి పీడించేవారు. వారిపై దౌర్జన్యానికి పాల్పడేవారు. అయినా వారంతా మొక్కవోని ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో ప్రభువు దగ్గరే అచంచలమైన దీపాల్లా వెలుగుతుండేవారు. వారిని చూసి జాలిపడిన ప్రభువు.. 'ఆత్మవిషయమై దీనులైన మీరు ధన్యులుబీ పరలోకరాజ్యము మీదే' అని ఊరట కలిగించేవారు. ప్రభువు కొండమీద కూర్చొని అలా పలుకుతుంటే, చిన్నగా జాలువారే అమృతధారలు వారిలో జీవం ఉప్పొంగించేవి. అలా ఆయన మాటలు దుఃఖపడే వారిని ఓదార్చేవి. నీతి కోసం నిలబడే నైతిక బలమే ఆత్మశక్తిని, తృప్తినీ ఇస్తాయని ప్రభువు వారికి బోధిస్తుండేవారు. ప్రభువు బోధనలు ఆధ్యాత్మిక, భౌతిక, తాత్వికతకు మూలబీజాలుగా ఉండేవి. ఎందరెందరో బాధితుల జీవితాల్లో కొత్త ఆశలు చిగురింపజేసేవి. బాధితుల మనసుకు సాంత్వన చేకూర్చేవి.

# నాణ్యమైన పంట పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలి

◆ రెండు రోజుల పాటు జిల్లాలో పంట కోతలు చేయవద్దు ◆ కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలి

◆ ధాన్యం, పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** నాణ్యమైన పంటను పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో వానాకాలం పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఏ ప్రాంతంలో ఎప్పుడు వరి కోతల జరుగుతాయో షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రెండు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఎక్కడా కూడా వరి కోతలు చేయవద్దని రైతులకు సూచించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులకు ట్యాగ్ చేసుకోవాలని అన్నారు. 100 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి అందుబాటులో పెట్టాలని, హమాలీల కొరతా రాకుండా చూసుకోవాలని అన్నారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా కొనుగోలు చేసిన ధాన్యం సంబంధిత ట్రక్ షీట్స్ ఎప్పటికప్పుడు జనరేట్ చేయాలని అన్నారు.ధాన్యం తేమ శాతం రాగానే 24 గంటలలో మిల్లులకు తరలించాలని, 48 గంటలో రైతులకు డబ్బులు జమ చేయాలని కలెక్టర్ తెలిపారు.నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు తరలించాలని, జిల్లాలో ఎక్కడ రైస్ మిల్లు వద్ద కటింగ్స్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పెద్దపెల్లి జిల్లాకు చెందిన ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత మాత్రమే రైస్ మిల్లుల వద్ద ఇతర జిల్లాల ధాన్యం కేటాయింపు జరగాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 2 సిసిఐ కేంద్రాలను ఓపెన్



చేయడం జరిగిందని అన్నారు. పత్తి రైతులు తేమ శాతం రాగానే కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసి మద్దతు ధరకు పత్తి పంట విక్రయించాలని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ పై పత్తి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లాలో ఓదెల, శ్రీరాంపూర్ మండలాలో 596 ఎకరాల పరిధిలో మొక్కజొన్న పంట సాగు అవుతుందని, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని, 14 శాతం తేమ రాగానే మొక్కజొన్న పంట మద్దతు ధర కొనుగోలు చేయాలని అన్నారు. నవంబర్ 7 లోపు కౌలు రైతులు, భూ సేకరణ చేసిన రైతులు పంట విక్రయం కోసం అవసరమైన సర్టిఫికెట్ లను వ్యవసాయ విస్తరణ అధికారులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నవంబర్ 7 తర్వాత ఎటువంటి సర్టిఫికెట్ జారీ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం మండల ట్రస్మా అధ్యక్షులను కలిసిన పి టి డబ్ల్యు ఎ నాయకులు

◆ బాధిత ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చూడాలని వినతి

**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** స్థానిక మార్కండేయ కాలనీలోని బ్రిలియంట్ పాఠశాల నిర్వాహకులు మార్కండేయ కాలనీకి అతి సమీపంలో ఉన్న శ్రీ వివేకానంద కాన్సెప్ట్ పాఠశాలలో కలిపిన క్రమంలో ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వకుండా గత మూడు నెలల నుండి ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులు తాము పనిచేసిన పాఠశాలలో వేతనాలు పెండింగ్లో పెట్టి అడగడానికి వెళ్తే దురుసుగా ప్రవర్తిస్తున్న పాఠశాల యాజమాన్యంపై ప్రవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా కమిటీ కి ఫిర్యాదు చేసిన క్రమంలో బాధిత ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న వేతనాలను పాఠశాల యాజమాన్యంతో చర్చలు జరిపి వేతనాలను ఇప్పించవలసిందిగా రామగుండం మండల ట్రస్మ అధ్యక్షులని కలిసిన నేపథ్యంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని దానికి ట్రాస్మా అధ్యక్షులు సమ్మారావు సానుకూలంగా స్పందిస్తూ ఇట్టి విషయాన్ని పూర్తిస్థాయిలో వేతనాలు రావాల్సిన పాఠశాలతో చర్చించి న్యాయ సమతమైన మార్గంలో సమస్యను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని సానుకూలంగా



స్పందించారని ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా కమిటీ అధ్యక్షులు కె ఎస్ నందు, కన్నూరి లక్ష్మణరావు తెలియజేయడం జరిగింది.

# పోలీసు చట్టలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి..

◆ ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు ◆ సూర్య గ్లోబల్ స్కూల్లో పోలీస్ కళా బృందం ప్రోగ్రాం..







**జగిత్యాల( ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి):** పోలీస్ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహనా పెంపోందించు కోవాలని జగిత్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షులు బోయినపెల్లి శ్రీధర్ రావు అన్నారు. జిల్లాఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీస్ కళాబృందం జగిత్యాల జిల్లా టీం జగిత్యాలలో సూర్య గ్లోబల్ హైస్కూల్ లో పోలీసు యొక్క చట్టాలు, సైబరు నేరాలను అరికట్టే విధానం గాంజా నిర్మూలన తదితర వాటిపై పాటల ద్వారా పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు మాట్లాడుతూ పిల్లలు ఉన్నతమైన చదువులు చదువుకొని అమ్మ, నాన్నకు మంచి పేరు తేవాలని అఖంక్షించారు. సంఘ విద్రోహ శక్తుల నుంచి దూరంగా ఉండాలని సూచించారు.మహిళల రక్షణ కోసం షీ టీం ఏ విధంగా పనిచేస్తోందో పోలీస్ కళాజాత బృందం వివరించారు. అలాగే విధినిర్వహణలో ఉన్న పోలీసు జవాన్లు వీర మరణం పొందిన ఔన్నత్యంపై పాటలు పాడి చైతన్యపరిచారు. పోలీస్ కళాబృందం సభ్యులు గడ్డం రమేష్, బీర్ పూర్, సూర్య గ్లోబల్ హై స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**ముత్తారం.అక్టోబర్.28.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల రాజమల్లు ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పరామర్శించారు.అనంతరం వారి చిత్రపటానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాంసాని సదయ్య, తాండ్ర మల్లేష్, లక్కం ప్రభాకర్, మండల రవీందర్, మూగ రవీందర్, తోడేటి శశి కుమార్, దామ మదన్, ఆకోజ్ అశోక్, బందెల మల్లయ్య, చొప్పరి రాజాలు,చొప్పరి రోషాలు, మారుపాక మధుకర్, తుమ్మల శ్రీనివాస్, దొంగల కుమార్, యూత్ నాయకులు సాద స్వామి, బొజ్జ మహేష్, మండల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తమలపాకును నీళ్లలో మరిగించి తాగితే ఏమవుతుందో తెలుసా..? నమ్మలేని లాభాలు..

ఇందుకోసం ముందుగా పొయ్యి మీద ఒక పాత్ర పెట్టి, ఒక గ్లాసు నీళ్లు పోసి, ఒక తమలపాకును ముక్కలుగా కట్ చేసి అందులో వేయాలి. 5 నుంచి7 నిమిషాలు మరిగించి ఆ నీటిని వడకట్టి తాగాలి. మలబద్దకం సమస్య ఉన్నవారికి ఈ తమలపాకు నీరు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పేగు కదలికలు బాగా జరిగేలా చేస్తుంది. శరీరంలో వాపులను తగ్గిస్తుంది. తమలపాకులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉండటంవల్ల ఛాతీలో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుంది. అలాగే జలుబు, దగ్గు, గొంతు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహం నియంత్రణలో కూడా తమలపాకు నీరు తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచటమే కాకుండా, మధుమేహం కారణంగా వచ్చే సమస్యలను కూడా తగ్గిస్తుంది. చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను కూడా తమలపాకు నీరు నియంత్రిస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. తమలపాకులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండుటవల్ల ఆస్తమాను కూడా అదుపులో ఉంచుతుంది. అంతేగాక తమలపాకును మౌత్ ఫ్రెషనర్గా ఉపయోగిస్తున్నారు. ఇది నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. తమలపాకు నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తుంది. అయితే తమలపాకు నీటిని ఎప్పుడపడితే అప్పుడు తాగడం కూడా మంచిదికాదు. రోజులో ఒకసారి మాత్రమే తీసుకోవాలి.

# సీనియర్ సి.ఆర్.పి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- మండల, గ్రామ సమాఖ్యలకు అందించే ప్రత్యేక శిక్షణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాకు కేటాయించబడిన వరంగల్ సీనియర్ సి ఆర్ పి సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మండల, గ్రామ సమాఖ్యలకు అందించే ప్రత్యేక శిక్షణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ- సెర్ప్ సి.ఇ. ఓ. ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా లో వరంగల్ మహా సమాఖ్య ఆధ్వర్యంలో సీనియర్ 8 మంది సి. ఆర్. పి ల చే 13 మండలాల్లో 15 మండల సమాఖ్యలకు, 12 గ్రామ సమాఖ్య లకు ప్రత్యేక శిక్షణ లు/అవగాహన కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని,మండల, గ్రామ సమాఖ్య లను బలోపేతం చేయడానికి సీనియర్ సి. ఆర్. పి. ల ద్వారా ఆయా మండలాలలో సంస్థాగత నిర్మాణం,ఆదర్శవంతమైన సంస్థలు గా తీర్చిదిద్దడం జరుగుతుందని, ఆయా మండలాల సెర్ప్ సిబ్బంది పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందివాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ కాళిందని ,అదనపు డిఆర్డిఓ బి రవీందర్ ,డి. పి. యం. కే. రవి, జిల్లా సమాఖ్య ఓబీలు, తదితరులు హాజరైనారు.



# అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

- విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎంపిడిఓ లు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గ్రూప్ -1 నియామకాలలో భాగంగా పెద్దపల్లి జిల్లాకు కేటాయించిన ముగ్గురు ఎంపిడిఓలు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను మర్యాద పూర్వకంగా కలిశారు.గ్రూప్ 1 ఫలితాలలో 509 ర్యాంకు సాధించిన కరీంనగర్ కు చెందిన కంకణాకల శ్రీజా రెడ్డి, 609 ర్యాంకు సాధించిన జగిత్యాలకు చెందిన వేముల సుమ లత, 446 ర్యాంకు సాధించిన కరీంనగర్ జిల్లాకు చెందిన సాదినేని ప్రియాంక లను పెద్దపల్లి జిల్లా కేడర్ కు కేటాయించడం జరిగింది. కంకణాల శ్రీజ రెడ్డి ను మంథని ఎంపీడీవో గా, వేముల సుమ లతను అంతర్గాం ఎంపీడీవో గా, సాదినేని ప్రియాంకను కమాన్ పూర్ ఎంపిడిఓ గా కలెక్టర్ కేటాయించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి అధ్యాపకుడిని వరించిన అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభ అవార్డు



**ధర్మపురి, అక్టోబర్ 28, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి మండలానికి అధ్యాపకుడిని అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభ అవార్డు వరించింది జగిత్యాల జిల్లాలోని ధర్మపురి మండలానికి చెందిన డా.ఓర్సు రాయలింగు తెలుగు అధ్యాపకులుగా పెద్దపల్లి జిల్లా మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర లో బోధన చేస్తున్నారు. ఈయనకు తెలుగు సాహిత్యం, భాష, సృజనాత్మక, విద్యారంగంలో విశేషమైన ప్రతిభ కనపరుస్తున్నందుకుగాను డా.ఏ.పి.జె.అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభ అవార్డు 2025 లభించింది. తెలంగాణ నుంచి ఈ అవార్డుకు ఎంపికైన మొదటి కవి, రచయిత, విద్యారంగ సేవకుడిగా గుర్తించారు. కలాం జయంతిని పురస్కరించుకొని ఈ అవార్డ్ సదరన్ ప్రయివేట్ లెక్చరర్స్ మరియు టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గుంటూరులోని రెవెన్యూ కళ్యాణ మండపంలో ఈ నెల 26న ప్రముఖ మాజీ ఎమ్మెల్సీ కేఎస్.లక్ష్మణ్ రావు చేతుల మీదుగా అందుకున్నారని కలాం అవార్డు కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు, చైర్మన్ డా.పి.నాగయ్య తెలిపారు. ఈ అవార్డు రావడంపట్ల డా.ఓర్సు రాయలింగు మాట్లాడుతూ అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభ అవార్డు నాకు రావడం ఎంతో గర్వంగా ఉన్నదని, నా సేవ కార్యక్రమాలు గుర్తించి ఈ పురస్కారం లభించడం ఆనందంగా ఉన్నదని తెలిపారు. అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభ అవార్డ్ రావడం పట్ల పలువురు మిత్రులు, సహా అధ్యాపకులు అభినందించారు.

# నవంబర్ 4న కార్గో పార్సిల్ వస్తువులకు వేలం




**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని, పెద్దపల్లి బస్టాండ్ లలో కార్గో పార్సిల్ కొరియర్ సర్వీసెస్ కౌంటర్ లకు చేరి డెలివరీ కాని వినియోగదారుల వస్తువులకు నవంబర్ 4న మంగళవారం వేలం నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ జోన్ లాజిస్టిక్ మేనేజర్ వెంకట నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో ఎలక్ట్రిక్ వస్తువులు, ఐరన్, ఇండస్ట్రియల్ స్పేర్ పార్ట్ లు, స్టేషనరీ అండ్ జనరల్ ఐటమ్స్ ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. పార్సిల్ విలువ 50 శాతం మేరకు తగ్గించి వేలం వేయడం జరుగుతుందని అయన తెలిపారు. మొత్తం 60 ఉత్పత్తులను గోదావరిఖని డిపో ఆవరణలో మధ్యాహ్నం 3 గంటలకు వేలం పాట నిర్వహించనున్నామని అయన తెలిపారు. కాగా ఈ వేలంలో పాల్గోనేందుకు ఆసక్తి కలిగిన వారు ఈ కింద ఇచ్చిన 9154298557, 9949407275, 9154 298559, 9154298581 ఫోన్ నంబర్ల లో సంప్రదించాలని అయన కోరారు.

# యాజమాన్య హక్కులు లేకుండా రూ.100 కోట్ల ఆస్తి అక్రమంగా కబ్జా..

◆ పెట్రోల్ డీసెల్,కిరోసిన్ పంపు కోసం కేటాయిస్తే.. వారసత్వ ఆస్తిగా పంపకాలు.. ◆ ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత... ◆ అక్రమంగా వినియోగిస్తున్న 20 గుంటల స్థలాన్ని మునిసిపల్ స్వాధీనం చేసుకొని, ప్రజావసరాలకు వినియోగించాలి.. ◆ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి...

**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టణంలో యా వర్ రోడ్డు విస్తరణ ప్రధానం 1994 లో మాస్టర్ ప్లాన్ అమలుకోసం రోడ్డు 60 ఫీట్లు వరకు ఆమోదం పొందగా, సహజంగా భూసేకరణ చేస్తే నిజమైన యాజమాన్య హక్కులు ఉంటే, పరిహారం చెల్లించాలి.. రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న వారిని బుజ్జగించి, ఒప్పించి, మెప్పించి60 ఫీట్ల వరకు టవర్ రోడ్డు సైతం విస్తరించినం.100 ఫీట్ల రోడ్డు విస్తరణ కోసం మునిసిపల్ లో ప్రతిపాదనలు చేసినా అప్పటి ప్రభుత్వ పాలనలో అమలుకు నోచుకోలేదు. అనంతరం మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందింది. న్యూ బస్టాండ్ వద్ద 1952 ప్రాంతంలో పెట్రోల్, డీజిల్, దుకాణం లేకపోవడంతో ప్రజా అవసరాల కోసం దారం వీర మల్లయ్య కు 20 గుంటల భూమిని మున్సిపల్ కేటాయించింది. కేవలం పెట్రోల్, డీజిల్, కిరోసిన్ ఔట్లెట్ ఏర్పాటు చేయడం కోసం కేటాయించారు. పెట్రోల్ బంక్ కేవలం 4 గంటలు మాత్రమే ఉపయోగిస్తున్నారు. 1952లో మున్సిపల్ 20 గుంటలు పెట్రోల్ డీసెల్ కిరోసిన్ పంపు ఏర్పాటు కోసంకి బాల రు.2,000 విలువతో కేటాయించింది. భూమికి సంబంధించిన పత్రాలు సమర్పించాలని మున్సిపల్ కోరినా, దారం వీరమల్లయ్య జీవిత కాలంలో ఎటువంటి ఆధార పత్రాలు సమర్పించలేదు. కిబాల 1975 వరకు మున్సిపాలిటీకి సమర్పించ లేకపోయారు. దారం వీరమల్లయ్య మరణంనంతరం వారి వారసులు కిబాలాను తెర పైకి తీసుకు వచ్చారు. కిబాల1952లో కేటాయించినట్లు పేర్కొనగా, 1958లో పత్రం తయారీ అయినట్లు తేలింది. మున్సిపాలిటీ నోటీసులు జారీ చేయటంతో ఆక్రమణదారులు కోర్టును ఆశ్రయించడం జరిగింది. అక్రమనదారులు ఇంజెక్షన్ కోసం వెళ్ళారు కానీ ఏనాడు యాజమాన్య హక్కుల టైటిల్ కోసం కోర్టులను ఆశ్రయించలేదు. దారం వీర మల్లయ్య వారసులకు కోర్టులు ఎక్కడ కూడా యాజమాన్య హక్కులు నిర్ధారించలేదు.2004 లో మున్సిపల్ ఆస్తులు రక్షించాలి..అక్రమ దారులను తొలగించాలని, జగిత్యాల మున్సిపల్ సబ్ కమిటీ వేయగా, వివిధ అంశాలు పరిశీలించి, కి బాల అనుమాస్పదంగా ఉందని తేల్చారు. భూమి కూడా కేవలం పెట్రోల్ డీసెల్ కిరోసిన్ కోసం మాత్రమే కేటాయించారు.పెట్రోల్ బంక్ కేవలం 4 గుంటల్లో మాత్రమే ఏర్పాటు చేశారని, మిగిలిన 16 గుంటల భూమి స్వాధీనం చేసుకోవాలని మున్సిపల్ కౌసిల్ నంబర్ 140 ద్వారా తీర్మానం చేసింది. యాజమాన్య హక్కులు లేకుండానే క్రయ, విక్రయాలు చేశారు.వీరమల్లయ్య సోదరుడు పురుషోత్తం వారసత్వ ఆస్తిగా భాగాలు చేసుకున్నారు.రెవెన్యూ రికార్డులలో 1954-55 కాశ్ర పహాని లోగానీ, పహానిలో గాని పేరు నమోదు కాలేదు. కేవలం కబ్జా కాలంలో మాత్రమే పేర్కొన్నారు.మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు యాజమాన్య హక్కులను గమనించడం లేదు.రోడ్డు విస్తరణకు పెట్రోల్ బంక్ వద్ద జనరేటర్ గది తొలగించాలని నోటీసు ఇస్తే, మంచాల కృష్ణ రిట్ పిటిషన్ వేశారు.పెట్రోల్ పంపు కోసం కేటాయించిన భూమి మినహా 16 గుంటల భూమి స్వాధీనం చేసుకోవాలనే మున్సిపల్ తీర్మానం 140 రద్దు చేయాలని మరో రిట్ వేశారు. మున్సిపల్ 140 తీర్మానం రద్దు చేయాలనే రిట్ చెల్లదని, యాజమాన్య హక్కుల కోసం సివిల్ కోర్టు కు వెళ్లాలని కోర్టు ఆదేశించింది.రోడ్డు విస్తరణకు సంబంధించి ప్రొసీజర్ ఫాలో కావాలని



మాత్రమే కోర్టు సూచించింది.1952 లో పెట్రోల్ డీసెల్, కిరోసిన్ పంపు కోసం భూమి కేటాయించినట్లు గా పేర్కొనగా, 1958 లో అమలు చేసినట్లు గా ఉందని కోర్టు తెలిపింది. కిబాలను దారం వీర మల్లయ్య మున్సిపల్ కు జీవిత కాలం సమర్పించకాపోవడం కిబాల అనుమానంగా ఉందని ప్రకటించింది. దారం పురుషోత్తం ఒక సందర్భంలో యాజమాన్య హక్కులు లేవని కబ్జాలో మాత్రమే ఉన్నామని చెప్పారు.దారం వీర మల్లయ్య కబ్జా లో మాత్రమే ఉన్నారని, యజమాని అయి ఉంటే పట్టదార్ కాలం నంబర్ 8 లో నమోదు చేసేవారని, పిటిషనర్ కోర్టుకు సమర్పించిన పత్రంలో సైతం పట్టాదారు కాలమ్ లో పేరు లేనిది సమర్పించారని కోర్టు పేర్కొంది.సహజంగా మున్సిపాలిటీ ప్రభుత్వ అనుమతి లేకుండ భూమి కేటాయించరాదు. ప్రభుత్వ అనుమతి పొందినట్టు ఏవిధమైన ఆదారం లేదు.మున్సిపల్ కౌన్సెల్ చేసిన తీర్మానం ఇప్పటికీ తీర్మానం అమల్లో ఉంది. దారం వీర మల్లయ్య వారసులు యాజమాన్య హక్కులు ధృవీకరించుకోలేదు. పహనీలో పేరు నమోదు కాలేదు.. కి బాలా అనుమానంగా ఉంది..యాజమాన్య హక్కుల ధృవీకరణ కోసం కోర్టు కక్షిదారులకు సూచనలు చేసింది.కోర్టు తీర్పు వచ్చి 16 సంవత్సరాలు అవుతుంది..ఇప్పటి వరకు కోర్టును ఎందుకు ఆశ్రయించలేదు.ఉద్దేశపూర్వకంగా కోర్టును ఆశ్రయించడం లేదు..యాజమాన్య హక్కులు ధృవీకరించుకోకపో తే 20 గుంటల పై ఆస్తి హక్కు ఉండదు.ఏ విధమైన యాజమాన్య హక్కులు లేకుండా సుమారు 100 కోట్ల ఆస్తిని అక్రమంగా అనుభవిస్తున్నారు.హై కోర్టు ఉత్తర్వులు సైతం దారం వీర మల్లయ్య వారసులకు వ్యతిరేకంగా ఉన్నాయి.. మున్సిపాలిటీ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. పట్టణంలో రోడ్డు విస్తరణలో పెట్రోల్ బంక్ జనరేటర్ ప్రధాన ఆటంకంగా మారింది.పెట్రోల్, డీజిల్, కిరోసిన్ కోసం కేటాయించిన భూమిని ఇతర అవసరాలకు వినియోగించడం చట్టపరంగా చెల్లదు.నిజంగా యాజమాన్య హక్కులు ఉంటే కోర్టును ఎందుకు ఆశ్రయించలేదు.. పట్టణం లోని మున్సిపాలిటీకి చెందిన సర్వే నంబర్ 138 లో ఏవిధమైన యాజమాన్య హక్కులు లేకుండా అక్రమ స్వాధీనంలో ఉన్న ఆస్తులను మున్సిపల్ స్వాధీనం చేసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ, మున్సిపల్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు లేఖలు రాస్తామని అన్నారు.ప్రభుత్వ ఆస్తులు రక్షింప చేయడం ప్రతి పౌరుడి, ప్రతి ప్రజా ప్రతినిధి బాధ్యత..రాజ్యాంగంలో నాలుగో పిల్లర్ గా పేర్కొన్న పాత్రికేయులకు కూడా ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఉంది..

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ 100% చేయాలి

◆ మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మాణ జరగాలి ◆ నిరుపేద లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించాలి ◆ ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు క్షేత్రస్థాయిలో 100% ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% మార్కింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్కింగ్ పూర్తి చేసిన లబ్ధిదారులంతా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకునేలా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. లబ్ధిదారులకు పెట్టుబడి సమస్య ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించాలని, ఇండ్లు నిర్మించుకోవడంలో అలసత్వం వహిస్తే మంజూరు చేసిన ఇండ్లు రద్దు చేయాలని అన్నారు.జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్



లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, డి.ఆర్.డి.ఓ. కాళిందినీ, డి.పి.ఓ. వీర బుచ్చయ్య, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ





**ముత్తారం.అక్టోబర్.28.(ది క్రైమ్ న్యూస్):** పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా ముత్తారం మండల ఎస్సై ఎన్.రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ప్రారంభించారు.వారి ఆధ్వర్యంలో 30 మందికి పైగా ఉదయం కాల్వ శ్రీరాంపూర్ నుంచి ప్రారంభమై వయా ఇదులాపూర్, లక్కారం మీదుగా బేగంపేట్, రామగిరి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వీరితో పాటుగా ముత్తారం రైతు రాపెల్లి కొమురయ్య పాల్గొనగా రైతును ఏసిపి మడత రమేష్ అభినందించారు.ఈ ర్యాలీలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్,ఎసిపి రమేష్, సిఐలు రాజు గౌడ్, ప్రసాద్ రావు,ఎస్సైలు రవికుమార్, సాగర్, ప్రసాద్, మహిళా కానిస్టేబుల్స్ ప్రత్యూష, శ్వేత, సౌజన్య, పోలీస్ సిబ్బంది, రైతులు, మండలంలోని యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఆహ్వానం: పెద్దపల్లి డిస్టిక్ మై భారత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**రామగిరి, అక్టోబర్ 29(ది క్రైమ్ న్యూస్):-** మై భారత్ (మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ అఫైర్స్) గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక 963/2024 ఆధ్వర్యంలో పెద్దపల్లి ఐటిఐ కళాశాల మైదానంలో "డిస్టిక్ లెవెల్ క్రీడా" పోటీలు (టోర్నమెంట్) నిర్వహించడం జరుగుతుంది. తేదీ : 31/10/2025 నుండి 01/11/2025 వరకు నిర్వహించబడును. టోర్నమెంట్లో భాగంగా, వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, షార్ట్ పుట్, బ్యాట్మెంటన్, చెస్, పై టోర్నమెంట్ నిర్వహించబడును.పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల వయస్సు 15బి 29 లోపు గల పురుషులు, మహిళలు ముందుగానే రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసినదిగా ఆర్గనైజర్స్ రేషవేణి మహేష్: 7993604489, రాకేష్: 7780674425 (వాలీబాల్ ) వేగోళం రిషి 9390559514(కబడ్డీ ) కర్ణాకర్ రెడ్డి 9908133143 రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా కోరారు.




# సిగ్మా హాస్పిటల్ వ్యక్తి మృతి పై విచారణ చేపట్టిన జిల్లా వైద్యాధి కారి,..

- జిల్లా ఉప వైద్యాధికారి ఎంక్వైరీ ఆఫీసర్ : డా ఎన్ శ్రీనివాస్
- విచారణకు హాజరైన సిగ్మా హాస్పిటల్ యాజమాన్యం, మృతుని బంధువులు..








**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన బైరి లక్ష్మణ్ అనే వ్యక్తి ఆగస్టు 23వ తేదీన జగిత్యాల గొల్లపల్లి రోడ్డున కల సిగ్మా హాస్పిటల్ లో హృదయ సంబంధ వ్యాధితో చికిత్స తీసుకుంటూ మృతి చెందిన విషయం విదితమే. దీనికి సంబంధించి జిల్లా వైద్యాధికారి డా కె ప్రమోద్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాసు ను ఎంక్వైరీ ఆఫీసర్ గా నియమించగా, మంగళవారం స్థానిక మోతే వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విచారణ చేపట్టారు. ఈ విచారణ సందర్భంగా సిగ్మా హాస్పిటల్ కార్డియాలజీ నిపుణులు డాక్టర్ లవ కుమార్ విచారణకు హాజరు అయ్యారని తెలిపారు. వారిని విచారించి నివేదికను జిల్లా వైద్యాధికారికి సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యం, మృతుని బంధువులు ,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ స్రవంతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# పేద ప్రజలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

- అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు భరోసా
- రెండు లక్షల యాభై వేల ఎల్ఓసీ మంజూరు చేయించిన మంత్రి



**రామగిరి, అక్టోబర్ 28(ది క్రైమ్ న్యూస్):-** మంథని నియోజకవర్గం మంథని మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన కొప్పుల శ్రీనివాస్ కీ తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా రెండు లక్షల యాభై వేల ఎల్ఓసీ మంజూరు చేసి ఇప్పించారు. మంథని నియోజకవర్గంలోని మంథని మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన కొప్పుల శ్రీనివాస్ నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి రెండు లక్షల యాభై వేల ఎల్ఓసీ మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. రెండు లక్షల యాభై వేల ఎల్ఓసీ మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకి కొప్పుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# మొన్న మల్లోజుల నిన్న ఆశన్న నేడు పుల్లూరి .....

- వరుసగా మావో అగ్ర నేతల లొంగుబాటు
- మంగళవారం రాష్ట్ర డిజిపి లొంగిపోయిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్న



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్న మంగళవారం తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ముందు లొంగిపోయారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వడ్కపూర్ గ్రామానికి చెందిన పుల్లూరి ప్రసాద్ రావు వడ్కపూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి పెద్దపల్లి ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న కాలంలో రాడికల్ విద్యార్థి సంఘానికి ఆకర్షితులై విప్లవ ఉద్యమ బాట పట్టారు. విద్యార్థి దశ నుంచి విప్లవానికి ఆకర్షితులైన పుల్లూరి ప్రసాద్ రావు పీపుల్స్ వార్ పార్టీలో పూర్తిస్థాయి సభ్యునిగా చేరి అంచెలంచెలుగా ఎదిగి మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యునిగా కొనసాగుతున్నారు. మావోయిస్టు పార్టీ అగ్ర నేత అయిన కిషన్ జికి ప్రధాన అనుచరినిగా పనిచేసిన ప్రసాదరావు 45 ఏళ్లుగా అడవులలో ఉంటూ పీడత ప్రజల పక్షాన పోరాటాలు చేసిన పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న ఎట్టకేలకు మరో అగ్రనేత బండి ప్రకాష్‌తో కలిసి అడవి బాట వదిలి జనం బాట పట్టి మంగళవారం తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ముందు సరెండర్ అయ్యారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతే రాజు...

◆ దళారి వ్యవస్థను రూపుమాపింది కాంగ్రెస్ ప్రభుత్వమే: ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు





**రామగిరి,అక్టోబర్ 28(ది క్రైమ్ న్యూస్):-** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతే రాజుగా నిలుస్తున్నాడని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కాటన్ కార్పొరేషన్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో కమాన్ పూర్ మండలం గొల్లపల్లి లో పరమేశ్వర ఆగ్రోస్ ప్రోడక్ట్ ప్రోడక్ట్ లిమిటెడ్ జింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కమాన్ పూర్ మార్కెట్ కమిటి చైర్మన్ వైనాల రాజు, జాయింట్ కలెక్టర్ వేణు, డీ. ఎం. వో ప్రవీణ్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ... రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని భారతదేశంలో ఎక్కడ లేని విధంగా సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని అన్నారు. గత ప్రభుత్వాలు తాలుపేరా రైతు వద్ద నుండి ఐదు కిలోల వడ్లను కట్ చేసేవారని అటువంటి దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రూపుమాపిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతన్నల ఇబ్బందులు తొలగిపోయాయని పేర్కొన్నారు. 08 తేమ శాతంతో రూ, 8,110 ల మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రైతులు పండించే పంటలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తూ రైతులు నష్టపోకుండా ఆదుకుంటుందన్నారు. కిసాన్ కపాస్ పేరుతో యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ పద్దతిలో రైతులు పత్తి పంటను మద్దతు ధరకు విక్రాయించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. ముందుగా కాపాస్ యాఫ్ ను డౌన్ లోడ్ చేసుకుని ఈ యాఫ్ ద్వారా సమీపంలోని జీన్నింగ్ మిల్లులో పత్తి పంటను విక్రాయించాలనుకుంటే స్లాట్ బుకింగ్ చేసుకోవడం ద్వారా ఏ రోజు, ఎన్ని గంటలకు పత్తి విక్రాయించాలనో తెలియజేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులు ప్రభుత్వం కల్పించే మద్దతు ధరకు పత్తి పంటను విక్రయించుకోవచ్చునని వెల్లడించారు. పత్తి పంట పండించే రైతులు ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని కోరారు. కౌలు దారులు మండల వ్యవసాయ శాఖ అధికారి నుండి కౌలు రైతు ధ్రువీకరణ పత్రం పొందాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, ఎంపీడీవో గంగాల లలిత మాజీ ఎంపీపీలు మల్యాల రాంచంద్రం గౌడ్, తోట చంద్రయ్య, మాజీ సర్పంచులు కటకం రవీందర్, ఆకుల ఓదెలు, శిలారపు అనిత మల్లయ్య,జీన్నింగ్ మిల్లు యజమాను కృష్ణ అగర్వాల్, ఏ. ఎం. సి కార్యదర్శి సురేందర్ గిరిధవార్ స్రవంతి, వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, డైరెక్టర్లు గుగులోతు ప్రవీణ్ నాయక్, సిద్ధం కృష్ణ, ఆ రెల్లి శ్రీనివాస్, రొంపి కుంట వెంకన్న లతో పాటు మాజీ ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. చైర్మన్, అదనపు కలెక్టర్ లకు సన్మానం కమాన్ పూర్ ఏఎంసి చైర్మన్ వైనాల రాజు, ఈనగంటి భాస్కరరావు ఏఎంసి వైస్ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య గుగులోతు ప్రవీణ్ నాయక్ సిద్ధం కృష్ణ , ఆర్ ఎల్ ఈ శ్రీనివాస్, ఉమ్మడి అదనపు కలెక్టర్ వేణు తోపాటు పలువురు రైతులను పరమేశ్వర ఆగ్రో ప్రోడక్ట్ జిన్ని లిమిటెడ్ యజమాని కృష్ణగర్వాల్ ఘనంగా సన్మానించారు. జిన్నింగ్ మిల్లులో సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభానికి రాగా వీరిని ఘనంగా సన్మానించారు.

# ప్రైవేట్ దవాఖానాలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి





**భూపాలపల్లి, అక్టోబర్ -28:(ది క్రైమ్ న్యూస్):** ప్రైవేటు ఆసుపత్రులు నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని యోధా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మేధా హాస్పిటల్, సంజీవని ఈఎన్టి హాస్పిటల్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రి గదులను పరిశీలించి ఆక్సిజన్ తో కూడిన పడకలను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టివ్ ప్రకారంగా అన్ని వివరాలను బోర్డుపైన నమోదు చేశారా లేదా అని వివాలను ఆరా తీశారు. ప్రతి ఆసుపత్రిలో వైద్యులతో పాటు వైద్య సిబ్బంది వివరాలను బోర్డుపై ఉండే విధంగా చూడాలన్నారు. జిల్లా కేంద్రంలోని అన్ని ఆసుపత్రులు గైడ్లైన్స్ ప్రకారంగా ఉండాలన్నారు. జిల్లాలోఏ ఆసుపత్రి గాని రిజిస్టర్ లేకుండా పని చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు వాటికి అయ్యే ఫీజుల వివరాలను కూడా నమోదు చేయాలన్నారు. రోగుల కోసం స్ట్రక్చర్లు వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని ఆసుపత్రి నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలను తీసుకువెళ్లడానికి చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి నిర్వాహకులను ఆదేశించారు. ఆస్పత్రి ఫార్మసీ ఎవరి పేరు మీద ఉందో ఫార్మసీలో వారు మాత్రమే ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అన్ని విభాగాల్లో సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని ఫైర్ సర్వీస్ లలో భాగంగా వైద్యులకు వైద్య సిబ్బంది సెక్యూరిటీ ట్రైనింగ్ ఇవ్వాలని తెలియజేశారు. ఆసుపత్రులలో సేవలు అందిస్తున్నటువంటి డాక్టర్ల పేర్లు మాత్రమే డిస్ప్లేలో ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి డెమో శ్రీదేవి పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలు అందించి, అవసరమైన మందులు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం

◆ డాక్టర్ శరణ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత నాచురోపతి ఆయుర్వేద వైద్య శిబిరం

◆ ఆయుర్వేద వైద్య శిబిరంను సందర్శించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్





**రామగిరి, అక్టోబర్ 28(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం సెంటినరీ కాలలో డాక్టర్ శరణ్య యాదవ్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నేచర్ క్యూర్ హెల్త్ కేర్ సెంటర్ నందు నిర్వహించిన నాచురోపతి, ఆయుర్వేద ఉచిత మెడికల్ క్యాంప్‌ను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ సందర్శించి ఈ శిబిరంలో సేవలు అందించిన డాక్టర్ శరణ్య యాదవ్ , డాక్టర్ శ్రీనివాస్ వారితో పాటు వైద్య బృందం సుమారు 150 మందికి ఉచిత వైద్య సేవలు అందించి, అవసరమైన మందులు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అని తెలిపారు. ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి సహజ వైద్య విధానాలు ఎంతో ఉపయోగకరమని నమ్ముతాను. నాచురోపతి, ఆయుర్వేదం మన శరీరాన్ని రసాయన రహిత పద్ధతిలో ఆరోగ్యంగా ఉంచే శాస్త్రాలు. ఈ ప్రకృతి వైద్యాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రాచుర్యం చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. అలాగే ఆయన డాక్టర్ శరణ్య యాదవ్ సేవా భావాన్ని ప్రశంసిస్తూ గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి అంకితభావంతో పనిచేస్తున్న డాక్టర్ శరణ్య యాదవ్ వారి బృందం నిజమైన ప్రజా సేవకులు అని అభినందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే తపనతో ఇలాంటి శిబిరాలు నిర్వహించడం సమాజానికి ఎంతో ఉపయోగకరం అన్నారు. డాక్టర్ శరణ్య ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేసే ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వైద్య సేవల పట్ల డాక్టర్ శరణ్య కృషిని ఆయన అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు అభివృద్ధికి మలుపు

## - టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు అభివృద్ధికి మలుపు అని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ పరిధిలోని యూసుఫ్ గూడ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ తో కలిసి ఝాన్సీ రెడ్డి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని ఒక మినీ ఇండియాగా తీర్చిదిద్దేందుకు రేవంత్ రెడ్డి అద్భుతమైన దార్శనికతతో పనిచేస్తున్నారని కొనియాడారు. జూబ్లీహిల్స్ ఓటర్లు సీఎం రేవంత్ నాయకత్వానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. నవీన్ యాదవ్ స్థానికుడు కావడంతో ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు.నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలో రోడ్లు,విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తారన్నారు. ఆయన గెలుపుతో జూబ్లీహిల్స్ అభివృద్ధి వేగవంతం అవుతుందని చెప్పారు. హైదరాబాదు విశ్వ నగరంగా మారాలంటే నవీన్ యాదవ్ ను గెలిపించి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,జూబ్లీహిల్స్ వాసులు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు ఏర్పాటు చేయడంలో యజమాన్యం వెనుకంజ

- ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న కోల్డ్ బెల్ట్ కార్మికుల వారసులు
- గెలిచిన సంఘాల మౌనం గని కార్మికుల అసహనం
- ఎనిమ్మిది నెలలుగా ఆగిపోయి ఉన్న మెడికల్ బోర్డ్ - సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి



**రామగిరి, అక్టోబర్ 28(ది క్రైమ్ న్యూస్):-** అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గని వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో పిట్ సెక్రెటరీ దేవర రవికుమార్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అథిదిగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో అన్ఫిట్ లో ఉంచిన కార్మికులకు అటు మెడికల్ బోర్డ్ కి పిలవకుండా, ఇటు ఫిట్ ఇవ్వకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుంది అని దాని వలన అన్ఫిట్ లో ఉన్న కార్మికులు ఆర్థికంగా లక్షలాది రూపాయల నష్ట పోతూ మానసఇబ్బందులకు గురవుచున్నారు.కావున వెంటనే వారికి స్పెషల్ డ్రైవ్ కింద మెడికల్ బోర్డ్ నిర్వహించాలి, అలాగే ఎనిమ్మిది నెలలుగా ఆగిపోయి ఉన్న మెడికల్ బోర్డ్ ని రెగ్యులర్ చేయలని డిమాండ్ చేసారు.అలాగే క్లరికల్ ఎక్జామ్ ని కూడా వెంటనే నిర్వహించాలని,కొత్త ట్రాన్సుర్ పాలసీ ని రద్దు చేయాలని, విజిలెన్స్ పేరు మీద పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ కేస్ లను కూడా త్వరిత గతిన పూర్తి చేయాలని లేనిచో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటం చేయవలసి ఉంటుంది యాజమాన్యాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో ఆర్.జీ-త్రీ బ్రాంచ్ అధ్యక్షులు ఏ. శ్రీనివాస్, ఆర్.జీ-త్రీ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, ఇతర బ్రాంచ్ కమిటీ నాయకులు వెంకటేశ్వర్లు, ఎద్దు కుమార్, వేణుగోపాల్, అహ్మద్ పాషా, ప్రభాకర్, కారం సత్తయ్య, సదానందం, రాజేష్, జగదీశ్, రాజ్కుమార్, విజేందర్ రెడ్డి, రాజేశం, హాబీబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నిర్మూలన మన అందరి ఉమ్మడి బాధ్యత

- తప్పులు జరగకుండా చూడటమే విజిలెన్స్ విధి
- సత్యనిష్ఠ ప్రతిజ్ఞ చేయిస్తున్న వీటీసీ ఇన్చార్జి మేనేజర్ అనంతుల శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్స్ నాగేల్లి సాంబయ్య, మార్త వీరన్న





**రామగిరి, అక్టోబర్ 28(ది క్రైమ్ న్యూస్):-** తప్పులు ఎత్తి చూపడం కాకుండా తప్పులు జరగకుండా చూడటమే విజిలెన్స్ విభాగం విధి అని వీటీసీ ఇన్చార్జి మేనేజర్ అనంతుల శ్రీనివాస్ అన్నారు. వ్యవస్థల పట్ల ప్రజల్లో ఆపనమ్మకం ఉంటే దాన్ని పారదోలి క్రమశిక్షణతో మెలగాలని వీటీసీ ఇన్చార్జి మేనేజర్ అనంతుల శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్స్ నాగేల్లి సాంబయ్య, మార్త వీరన్న లు సిబ్బందికి పిలుపునిచ్చారు. విజిలన్స్ వారోత్సవాల సందర్భంగా చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకన్న ఐఆర్టీఎస్ ఇచ్చిన పిలుపుమేరకు ఆర్.జి-త్రీ ఏరియా సెంటనరికాలనీ ఎంవీటీసీ ఏపిఏ నందు అవినీతి నిర్మూలన మన అందరి ఉమ్మడి బాధ్యత లో భాగంగా సత్యనిష్ట ప్రతిజ్ఞ చేయించారు.తమ కార్యాలయంలో సోమవారం నుంచి మొదలైన విజిలెన్స్ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడారు. అవినీతికి వ్యతిరేకంగా, అందరి భాగస్వామ్యంతో చేపట్టే కార్యక్రమాలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవములు ప్రధానమైనవి దీని ద్వారా అవినీతి వ్యతిరేక పోరాటాన్ని ప్రచారం చేయుటకు వీలు కలుగుతుందని అవినీతి, లంచం మొదలగు వాటిని నిర్మూలించాల్సిన అవసరం రోజు వారి పరిపాలనలో నీతి, పారదర్శకత యొక్క ఆవశ్యకత గురించి అందరిలో అవగాహన తీసుకొని రావడానికి విజిలెన్స్ అవగాహన వారోత్సవములు ప్రముఖ భూమిక పోషిస్తాయని గట్టిగా నమ్ముతున్నారు. ఉద్యోగులందరి చురుకైన భాగస్వామ్యం, మద్దతుతో సంస్థలో అవినీతిని నిర్మూలించడానికి, విజిలెన్స్ విభాగము ఎల్లవేళలా ప్రయత్నిస్తుంది. ఈ సంవత్సరపు విజిలెన్స్ అవగాహన వారోత్సవాల యొక్క ముఖ్య ఉద్దేశము చాలా విస్తృతమైనది అందరి బాధ్యతతో కూడుకొని ఉన్నది. సంస్థ అభివృద్ధికి వ్యవస్థాగతమైన విధానాలు సమర్ధవంతంగా ఉండడమే కాకుండా నైతికంగా.. న్యాయంగా నిజాయితీ తో కూడి ఉండాలి. అవినీతి యొక్క దుష్ప్రభావాలు మన అందరికి తెలుసు. ఇది సంస్థ యొక్క అభివృద్ధి ప్రయత్నాలనే కాకుండా సంస్థాగత సామర్థ్యాన్ని కూడా బలహీన పరుస్తుంది. అవినీతి, అంచము, బంధుప్రీతి, ఉద్దేశపూర్వక చర్చ లేదా ఎవరికైనా ప్రయేజనము చేకూర్చడానికి. తెలిసిన లేదా తెలియని వ్యక్తికి ప్రయోజనం కల్పించడం, ఉద్దేశపూర్వక పక్షపాతము, నిర్ధేశించిన విధానాన్ని పాటించడంలో వైఫల్యం, ఎవరికైన అనుకోని ప్రయోజనం చేకూర్చడానికి లేదా తిరస్కరించాడానికి "విజిలెన్స్ మన అందరి ఉమ్మడి బాధ్యత". అందువలన మీరందరూ సంస్థలోఅవినీతినినిర్మూలించడానికి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో వీటీసీ ఇన్చార్జి మేనేజర్ అనంతుల శ్రీనివాస్ ఇన్స్ట్రక్టర్స్ నాగేల్లి సాంబయ్య మార్త వీరన్న, వీటీసీసిబ్బందిదివ్య,రేఖ,సుమలత, శిక్షణార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ భూతాన్ని పారదోలే అద్భుత ఫలం..

ఆప్రికాట్ పండు చాలా రుచికరమైన పండు. యాంటీఆక్సిడెంట్లతో నిండిన ఈ పండులో పోషకాలు కూడా ఎక్కువగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలకంగా వ్యవహరిస్తుంది. వీటిని రోజు వారీ ఆహారంలో క్రమం తప్పకుండా తింటే ఎన్నో ప్రయోజనాలు పొందుతారు. ఆప్రికాట్ పండును సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. ఇందులో చాలా తక్కువ కేలరీలు ఉంటాయి. అయితే పోషకాలు మాత్రం పుష్కలంగా ఉంటాయి. ఆప్రికాట్ పండ్లలో బీటా కెరోటిన్, లుటిన్, పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, జియాక్సంతిన్ అధికంగా ఉంటాయి. ఆప్రికాట్ పండ్లు కళ్లకు కూడా చాలా మేలు చేస్తాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో బీటా కెరోటిన్, విటమిన్ ఎ, జియాక్సంతిన్ ఉంటాయి. ఆప్రికాట్‌పండ్లు కంటిశుక్లం, రేచీకటి ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఆప్రికాట్ పండ్లలో వివిధ రకాల ఫైబర్ ఉంటుంది.బీటా-కెరోటిన్, లుటిన్, జియాక్సంతిన్, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు వంటి పదార్థాలు శరీరంలోని యాంటీ-క్యాన్సర్ ఏజెంట్లుగా పనిచేస్తాయి. ఆప్రికాట్ పండ్లలో అధికంగా పొటాషియం ఉంటుంది. కాబట్టి ఇది రక్తపోటును పెంచదు.ఈ పండు కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆప్రికాట్ పండ్లు శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ తగ్గకుండా కాపాడుతాయి. అంటే మీరు ఎంత కష్టపడి పనిచేసినా శరీరం బలహీనపడకుండా ఉంటుంది.

# డయాబెటిస్ పేషెంట్స్ కొబ్బరి నీళ్లు తాగొచ్చా.? నిపుణులు ఏమంటున్నారు



కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మంచిదని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇందులోని ఎలక్ట్రోలైట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మరీ ముఖ్యంగా సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి నీళ్లు రుచి విషయంలో తియ్యగా ఉంటాయి. దీంతో డయాబెటిస్ రోగులు కొబ్బరి నీళ్లు తాగ కూడదనే భావనలో ఉంటారు. ఇంతకీ డయాబెటిస్ రోగులు కొబ్బరి నీళ్లు తీసుకుంటే ఎమైనా ప్రమాదం ఉంటుందా.? నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. పాల కంటే కొబ్బరి నీటిలో



ఎక్కువ పోషకాలు లభిస్తాయి. ఇందులోని కొవ్వు పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. క్రమం తప్పకుండా తినే వ్యక్తులు వారి శరీరంలో పొటాషియం, సోడియం, కాల్షియం, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లను పొందుతారు. లేత కొబ్బరి నీటిని తాగడం వల్ల శరీరం నుంచి ట్యాక్సిన్లు తొలగిపోతాయి. అయితే కొబ్బరి నీళ్లు తియ్యగా ఉంటాయి కాబట్టి డయాబెటిస్ పేషెంట్లకు మంచిది కాదనే అభిప్రాయంలో నిజం లేదని నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి నీటిని ఎలాంటి సందేహం లేకుండా తాగొచ్చని చెబుతున్నారు. కొబ్బరి నీళ్లలో గ్లైసెమిక్ ఇండెక్స్ (జిఐ) తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. లేత కొబ్బరి నీళ్లలో ఉండే మెగ్నీషియం ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కొబ్బరిని తాగడం వల్ల శరీరంలో డీహైడ్రేషన్ సమస్య రాకుండా చూస్తుంది. ఇక కొబ్బరి బోండ లోపల ఉండే కొబ్బరిని కూడా తినొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇందులో మెటబాలిజం మెరుగుపరచడంలో సహాయపడే అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే, క్రీమ్ తినడం వల్ల శరీర కొవ్వు తగ్గుతుంది, అందువల్ల క్రీమ్‌ను రెగ్యులర్ డైట్‌లో భాగం చేసుకోవాలి. ఇందులో మంచి కొలెస్ట్రాల్ ఉంటుంది, ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

## చామదుంపలో ఉండే ఈ గుణం గుండె జబ్బులు రాకుండా అడ్డుకుంటుంది..! డయాబెటిస్‌కు బెస్ట్ ఫుడ్..!!



విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ బి 6, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, జింక్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్న చామదుంపలు చాలా ఇళ్లలో ఇష్టంగా తింటారు. దాని రుచిని ఇష్టపడని వారు కూడా ఉన్నారు. మీరు కూడా అలాంటి వారిలో ఒకరైతే, ఈ రోజు మేము దాని ప్రయోజనాలను మీకు తెలియజేస్తాము. ఇది తెలిసిన తర్వాత మీరు తప్పక మీ ఆహారంలో భాగంగా చేర్చుకుంటారు. వేసవిలో బలహీనమైన రోగనిరోధక శక్తిని పెంచడంలో, అనేక శరీర సమస్యల నుండి ఉపశమనం పొందడంలో చామగడ్డను తినడం ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం. హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.. చామగడ్డలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి దీని వినియోగం శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఎక్కువ ఫైబర్ తినడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఒత్తిడి నుండి ఉపశమనం లభిస్తుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. మొత్తంమీద, దీనిని తినడం వల్ల మీ మొత్తం గుండె ఆరోగ్యానికి ప్రయోజనం చేకూరుతుంది. బరువు తగ్గడంలో ప్రయోజనకరంగా ఉంటుంది.. ఊబకాయంతో బాధపడేవారికి చామదుంపలు తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. వేసవిలో దీనిని తినడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. అటువంటి పరిస్థితిలో మీకు ఎక్కువసేపు ఆకలి అనిపించదు. అదనపు కేలరీలను తీసుకోకుండా మిమ్మల్ని మీరు ఆపుకోగలుగుతారు. దీని ప్రభావం బరువులో కనిపిస్తుంది. ఈ విధంగా చామగడ్డను మీ ఆహారంలో భాగం చేసుకోవటం వల్ల బరువు తగ్గడానికి చాలా మంచిది. కళ్లకు మేలు చేస్తుంది.. బీటా-కెరోటిన్, క్రిప్టోక్సాంటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నందున చామగడ్డ తీసుకోవడం వల్ల మీ కళ్ళు ఆరోగ్యంగా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రెటీనా దెబ్బతినకుండా కాపాడతాయి. కంటిశుక్లం ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. అటువంటి పరిస్థితిలో చిన్న వయస్సులోనే కంటి సంబంధిత సమస్యలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టడం ప్రారంభించినట్లయితే, ఆహారంలో చామగడ్డను తరచుగా చేర్చుకోవడం మంచిది. కండరాలు, ఎముకలకు మేలు చేస్తుంది. చామదుంప రెగ్యులర్ వినియోగం కండరాలు, ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది . ఐరన్, కాపర్, మెగ్నీషియం, జింక్ వంటి అనేక పోషకాలుఈ కూరగాయలలో ఉన్నాయి. ఇది ఎముకల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతాయి.. చాలా మంది ప్రజలు వేసవిలో తక్కువ రోగనిరోధక శక్తితో పోరాడుతున్నారు. అటువంటి పరిస్థితిలో చామదుంపను రెగ్యూలర్‌గా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్‌తో పాటు పెరిగే ఇన్‌ఫెక్షన్లతో పోరాడడంలో శరీరానికి సహాయపడుతుంది. దీని వినియోగం విటమిన్ సి లోపాన్ని కూడా తొలగిస్తుంది. ఇది ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుండి మిమ్మల్ని రక్షిస్తుంది.

# తులసి నీళ్లు రోజూ తాగితే అమృతం తాగినట్లే..! అందం, ఆరోగ్యంతో పాటు బోలెడు ప్రయోజనాలు!

యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు నిండివున్న తులసి రోగనిరోధక వ్యవస్థను పునరుద్ధరించడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఈ వేడి సీజన్‌లో తులసి నీటిని తాగడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగడం వల్ల జీర్ణ సమస్యలు, కడుపునొప్పి, గ్యాస్, అసిడిటీ వంటి అసౌకర్యాల నుండి ఉపశమనం పొందవచ్చు. ఈ పానీయం శరీరాన్ని శుభ్రపరచడంలో, ఆరోగ్యకరమైన జీర్ణ ప్రక్రియను ప్రారంభించడంలో సహాయపడుతుంది. దాని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ లక్షణాలతో, తులసి నీరు దగ్గు, జలుబు లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. శ్వాసకోశ ఆరోగ్యాన్ని సమర్థవంతంగా బలోపేతం చేస్తుంది. తులసి ఆకులు సహజమైన డిటాక్సిఫైయర్. ఉదయాన్నే పరగడుపున తులసి నీటిని తాగడం వల్ల డిటాక్సిఫికేషన్ జరుగుతుంది. ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్, క్రిములు బయటకు వెళ్లిపోతాయి. జీర్ణ సంబంధ వ్యాధులు దూరంగా ఉంటాయి. తులసి నీటిని తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. ఇందులోని యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు చర్మ పరిస్థితులకు చికిత్స చేయడానికి ఉపయోగపడతాయి. తులసి నీటిని తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. తులసి నీరు కార్టిసాల్ హార్మోన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది శరీరంలో ఒత్తిడిని కలిగించే ఒత్తిడి హార్మోన్ అని కూడా పిలుస్తారు. తులసి నీటిని తాగడం వల్ల



కార్టిసాల్ స్థాయిలు తగ్గుతాయి. అలాగే మీరు ఒత్తిడి లేకుండా ఉండేందుకు సహాయపడుతుంది.

## తెల్లగా ఉన్నాయ్ ఇవేం చేస్తాయిలే అనుకునేరు.. ఆ సమస్యలకు దివ్యౌషధం..



ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు.. ఎందుకంటే.. ఉల్లిపాయల్లో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే, ఉల్లిపాయను ఆరోగ్యానికి నిధిగా భావిస్తారు.. వాస్తవానికి ఉల్లిపాయలు లేకుండా ఏ కూరగాయల రుచి కూడా బాగుండదు.. సాధ్యమైనంత మేరకు ఉల్లి లేకుండా కూరనే వండరు.. అందుకే.. ఏదిఏమైనప్పటికీ.. ఇంట్లో ఉల్లి ఉండాల్సిందే.. ఇంకా ఉల్లిపాయను సలాడ్‌లో కూడా ఉపయోగిస్తారు. వాస్తవానికి అందరి ఇళ్లల్లో ఎర్ర ఉల్లిపాయను ఉపయోగిస్తుంటారు.. ఎర్ర ఉల్లిపాయల వలే తెల్ల ఉల్లిపాయల్లో కూడా ఎన్నో పోషకాలు దాగున్నాయి. తెల్ల ఉల్లిపాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకోండి.. తెల్ల ఉల్లిపాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు.. జీర్ణవ్యవస్థ బలపడుతుంది : తెల్ల ఉల్లిపాయ అనేక సమస్యలను దూరం చేస్తుంది. ఈ ఉల్లిపాయను తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థను బలంగా ఉంచుతుంది. ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యాన్ని బలపరుస్తుంది. ఇది కాకుండా, ఉల్లిపాయలో ప్రీబయోటిక్ ఉంటుంది. ఇది పొట్టను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. జుట్టు సమస్యలు దూరం: తెల్ల ఉల్లిపాయ మీ జుట్టుకు చాలా మేలు చేస్తుంది. మీకు చుండ్రు సమస్య ఉంటే తెల్ల ఉల్లిపాయ రసాన్ని వినియోగించాలి. రసాన్ని తలపై అప్లై చేసి కొంత సేపటి తర్వాత తలను శుభ్రం చేసుకోవాలి. ఇంకా తెల్ల జుట్టు సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు ప్రతిరోజూ తెల్ల ఉల్లిపాయలను తింటే మంచిదని నిపుణులు చెబుతున్నారు. కొలెస్ట్రాల్ తగ్గుతుంది: తెల్ల ఉల్లిపాయలో చాలా పోషకాలు ఉన్నాయి. ఇవి మీ శరీరం నుంచి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడతాయి. మీకు కూడా చెడు కొలెస్ట్రాల్ సమస్య కూడా ఉంటే, మీరు ప్రతిరోజూ తెల్ల ఉల్లిపాయలను తినడం ప్రారంభించాలి. ఇది మీ కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. గుండెకు మేలు చేస్తుంది: తెల్ల ఉల్లిపాయను తీసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీలు ఉన్నాయి.. ఇది మీ రక్తపోటును పెరగకుండా చేస్తుంది.. ఇంకా రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది. అందువల్ల, మీకు గుండె సంబంధిత సమస్యలు ఉంటే, మీరు తెల్ల ఉల్లిపాయలను తీసుకోవడం మంచిదని పేర్కొంటున్నారు.

## కేవలం రూ.20తో యూరిక్ యాసిడ్ సమస్య నుంచి బయటపడొచ్చు.. ఎలాగో తెలుసా?



శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు రోగనిరోధక వ్యవస్థ సరిగా పనిచేయదు. దీంతో రకరకాల సమస్యలు మొదలవుతాయి. యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి వేళ్ల కీళ్లలో ఇరుక్కుపోయి తీవ్రమైన నొప్పిని కలిగిస్తాయి. అంతేకాకుండా దీని వల్ల అనేక ఇతర సమస్యలు తలెత్తుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో శరీరం నుంచి యూరిక్ యాసిడ్‌ను తొలగించడానికి కొన్ని ఆహార అలవాట్లు మార్చుకుంటే ఈ సమస్య నుంచి తేలికగా బయటపడొచ్చు. యూరిక్ యాసిడ్‌ను తగ్గించగల 5 ప్రభావవంతమైన హోమ్ రెమెడీస్ ఇవే.. ఉసిరికాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో ఇన్‌ఫ్లమేటరీని నివారించడమే కాకుండా, ఆక్సీకరణ ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. ఇది యూరిక్ యాసిడ్ స్థాయిని కూడా తగ్గిస్తుంది. కాబట్టి ప్రతి రోజూ కనీసం ఒక ఉసిరికాయను తినడం అలవాటు చేసుకోవాలి. ఎండిన కొత్తిమీర ఆకులు శరీరం నుంచి యూరిక్ యాసిడ్ స్ఫటికాలను తొలగించడంలో సహాయపడతాయి. కొత్తిమీర ఆకుల్లో యూరిక్ యాసిడ్ ను మూత్రంతో తొలగించే గుణాలు ఉంటాయి. యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగిన వ్యక్తులు కొత్తిమీర టీ లేదా కొత్తిమీర నీటిని తీసుకుంటే మంచిది. యూరిక్ యాసిడ్ స్ఫటికాలను తొలగించడంలో వేప ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది. వేపలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇది వాపును తగ్గిస్తుంది. అలాగే యూరిక్ యాసిడ్ సమస్యను నయం చేస్తుంది. వేప శరీరం మొత్తం నిర్విషీకరణలో కూడా బాగా పనిచేస్తుంది. రోజువారీ ఆహారంలో చేపలు తినడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గించుకోవచ్చు. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. ఇవి మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడానికి కూడా సహాయపడుతుంది. దీని కారణంగా టాక్సిన్స్ తొలగిపోతాయి. ఫలితంగా యూరిక్ యాసిడ్ శరీరం నుంచి సులభంగా బయటికి పోతుంది. ఆయుర్వేదంలో కరక్కాయ (మైరోబాలన్)కు ప్రత్యేక స్థానం ఉంది. ఇందులో నిర్విషీకరణ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలోని టాక్సిన్స్, యూరిక్ యాసిడ్‌లను సులువుగా బయటకు పంపుతుంది. మైరోబాలన్ తీసుకోవడం జీర్ణక్రియకు కూడా మంచిది. దీని సహాయంతో యూరిక్ యాసిడ్ సమస్య నుంచి తేలికగా బయటపడొచ్చు. అలాగే గట్ సమస్యలు కూడా నయమవుతాయి.

## అలర్ట్.. డయాబెటిస్‌ను కంట్రోల్ చేసే ఏడు సూత్రాలు.. ఇలా చేస్తే 400 ఉన్న షుగర్ 100కు రావడం ఖాయం..



ఆరోగ్యంగా ఉండాలంటే శరీరంలో హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడం చాలా ముఖ్యం. హార్మోన్ల కారణంగా దీర్ఘకాలిక వ్యాధులు మీ శరీరంలో వేళ్లూనుకునే అవకాశం ఉంది. ఉదాహరణకు, థైరాయిడ్ హార్మోన్లలో హెచ్చుతగ్గులు హైపో లేదా హైపర్ థైరాయిడిజానికి దారితీస్తాయి. అదేవిధంగా, ఇన్సులిన్ అనే హార్మోన్ ఉత్పత్తి కాకపోయినా లేదా సరిగ్గా పని చేయకపోయినా, రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణంగా ఉండవు. చాలా సందర్భాలలో, చక్కెర స్థాయి పెరుగుతుంది. దీనివల్ల మధుమేహం, ప్రీ-డయాబెటిస్, టైప్-2 మధుమేహం వంటి సమస్యలు వస్తాయి. మధుమేహంతో పాటు, ఇన్సులిన్ నిరోధకత కొలెస్ట్రాల్ స్థాయిలు, థైరాయిడ్ పనితీరు, రక్తపోటును కూడా ప్రభావితం చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆహారం ద్వారా ఇన్సులిన్ హార్మోన్ స్థాయిలను నిర్వహించవచ్చు.. అలాంటి ఆహార పదార్థాలు ఏంటో తెలుసుకోండి.. ఏడు సూత్రాలతో డయాబెటిస్‌కు చెక్.. మెంతులు దనియాల నీరు: మెంతులు, దనియాల నీటిని రోజూ తీసుకోవడం వల్ల ఇన్సులిన్ హార్మోన్ స్థాయిలు అదుపులో ఉంటాయి. 1/2 టీస్పూన్ మెంతి గింజలు, 1 టీస్పూన్ దనియాలను ఒక గ్లాసు నీటిలో వేసి మరిగించి తాగండి.. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కూడా అదుపులో ఉంచుతుంది. గుండెల్లో మంటగా ఉన్నా.. అజీర్ణంతో బాధపడుతున్నా ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగడం వల్ల చాలా మేలు జరుగుతుంది. ఉసిరి అలోవెరా జ్యూస్: ఉసిరి, కలబంద రెండూ ఇన్సులిన్ నిరోధక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఈ పానీయంలో విటమిన్ సి ఉంటుంది. ఇది ఇన్సులిన్ ఉత్పత్తి, పనితీరును నిర్వహించడానికి సహాయపడుతుంది. ఈ పానీయం రక్తంలోని అదనపు గ్లూకోజ్‌ను గ్రహిస్తుంది. సరైన పద్ధతిలో ఆహారాన్ని తినండి: ఆహారంలో సరైన మొత్తంలో ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు ఉండాలి. రోజు ప్రారంభంలో ఫైబర్ తీసుకోండి. ఆ తర్వాత ప్రోటీన్.. చివరకు పిండి పదార్థాలు లాంటివి తీసుకోవాలి.. అయితే. మితంగా తినడం మాత్రం మర్చిపోవద్దు.. ప్రొటీన్లు పుష్కలంగా ఉండే ఆహారం: శరీరంలో ప్రొటీన్ల లోపాన్ని తీర్చడానికి గుడ్లు, చికెన్, బాదం, కాజు, పప్పులు వంటివి తినండి.. ఇటువంటి ఆహారాలు ఇన్సులిన్ హార్మోన్ ప్రభావాన్ని పెంచుతాయి. రోజులో ఏదైనా భోజనంలో ప్రొటీన్ తప్పనిసరిగా ఉండాలి. అప్పుడే బ్లడ్ షుగర్ లెవెల్ మెయింటెయిన్ అవుతుంది. దాల్చిన చెక్క నీరు:దాల్చిన చెక్కఇన్సులిన్ నిరోధకత..రక్తంలోచక్కెర స్థాయిలను నియంత్రించడంలో గ్రేట్ గా పనిచేస్తుంది.ఈ మసాలాలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీరంలో మంటను తగ్గిస్తాయి. దాల్చిన చెక్క పొడిని వేడి నీటిలో మరిగించి తాగాలి..రోజులో ఏదో ఒకపూట ఈ డ్రింక్ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పుష్కలంగా నీరు త్రాగండి: ఇన్సులిన్ హార్మోన్ స్థాయిలను నిర్వహించడానికి..వ్యాధి ప్రమాదాన్ని తగ్గించడానికి పుష్కలంగా నీరు త్రాగాలి. రోజంతా 3-4 లీటర్ల నీరు త్రాగాలి..దీనివల్ల హైడ్రేట్‌గా కూడా ఉంటాం..రాత్రి భోజనం తర్వాత నడవండి: రాత్రి భోజనం చేసిన తర్వాత పడుకోకండి. రాత్రి భోజనం తర్వాత కనీసం 15 నుంచి 30 నిమిషాల పాటు నడవండి. ఇది ఆహారాన్ని జీర్ణం చేస్తుంది.. వ్యాధి ప్రమాదాన్ని నివారిస్తుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి.



స్పోర్ట్స్

# ఫామ్ కంటే జట్టు గెలుపే నాకు ముఖ్యం

## టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్




తన పేలవ ఫామ్‌పై టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. తన వ్యక్తిగత ఫామ్ కంటే జట్టు గెలుపే తనకు ముఖ్యమని తెలిపాడు. అయితే ఈ ఏడాది తాను ఆశించిన రీతిలో రాణించలేకపోయానని అంగీకరించాడు.
ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ కోసం బాగా కష్టపడ్డానని, నెట్స్‌లో బాగా సన్నదమయ్యానని తెలిపాడు. ఈ ఏడాది 11 టీ20లు ఆడిన సూర్యకుమార్ యాదవ్ 11.11 సగటుతో 100 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక ఇన్నింగ్స్‌లో 75 పరుగులు చేయడం గమనార్హం. ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బుధవారం కాన్‌బెర్రా వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో మంగళవారం సూర్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా తన పేలవ ఫామ్‌పై స్పందించాడు.'ఫామ్‌లోకి రావడానికి నేను చాలా కష్టపడుతున్నాను. గతంలో కూడా బాగానే హార్డ్ వర్క్ చేశాను. ఈ సిరీస్ కోసం ఇక్కడికివచ్చే ముందు భారత్‌లో బాగా ప్రాక్టీస్ చేశాను. ఇక్కడ కూడా నెట్స్‌లో తీవ్రంగా కష్టపడ్డాను. ఈ సిరీస్‌లో మెరుగ్గా రాణిస్తానని ఆశిస్తున్నా. పరుగులది ఏం ఉంది. ఈ రోజు కాకపోతే రేపు వస్తాయి. కానీ జట్టు విజయం కోసం కష్టపడటం ముఖ్యం. విభిన్నమైన పరిస్థితుల నుంచి జట్టు మీ నుంచి ఏం కోరుకుంటుందనేది కీలకం. నేను ఒక్కో మ్యాచ్‌ను లక్ష్యంగా తీసుకుంటాను. శుభారంభం దక్కితే మంచి విషయం అవుతుంది.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.ఆస్ట్రేలియాతో తీవ్రంగా గాయపడిన శ్రేయస్ అయ్యర్ గురించి సూర్యకుమార్ యాదవ్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు. శ్రేయస్ అయ్యర్ క్షేమంగానే ఉన్నాడని, ఫోన్‌లో మాట్లాడటంతో పాటు మెసేజ్‌లకు రిప్లే ఇస్తున్నాడని తెలిపాడు. ఐసీయూ నుంచి జనరల్ వార్డ్‌కు కూడా షిఫ్ట్ చేశారని చెప్పాడు. అంతర్జాతీయ టీ20ల్లో ఇప్పటి వరకు 85 టీ20లు ఆడిన సూర్య 37.08 సగటుతో 2670 పరుగులు చేశాడు. ఇందులో 21 హాఫ్ సెంచరీలతో పాటు 4 శతకాలు ఉన్నాయి. అయితే 2021-2023 మధ్యలోనే అతను మెజార్టీ పరుగులు చేయడం గమనార్హం. ఈ మధ్య కాలంలో 57 ఇన్నింగ్స్‌లు ఆడిన సూర్యకుమార్ యాదవ్ 45.55 సగటుతో 2141 పరుగులు చేశాడు. ఇందులో 4 శతకాలతో పాటు 17 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్ పేలవ ఫామ్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఎలాంటి ఆందోళన చెందడం లేదు. టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ప్రాణాంతక గాయంపై టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు. శ్రేయస్ అయ్యర్ క్షేమంగానే ఉన్నాడని, ఫోన్‌లో మాట్లాడటంతో పాటు మెసేజ్‌లకు రిప్లే ఇస్తున్నాడని తెలిపాడు. ఐసీయూ నుంచి జనరల్ వార్డ్‌కు కూడా షిఫ్ట్ చేశారని చెప్పాడు. ఆస్ట్రేలియాతో మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తూ శ్రేయస్ అయ్యర్ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. అలెక్స్ క్యారీ ఇచ్చిన క్యాచ్‌ను వెనక్కి పరుగెత్తుతూ అందుకునే క్రమంలో కిందపడిపోయాడు. దాంతో అతని పక్కటెముకలు నేలను బలంగా తాకడంతో అతని ప్లీహానికి గాయమైంది.ప్లీహంలో చీలిక ఏర్పడి అంతర్గత రక్త స్రావం జరిగింది. దాంతో అతన్ని ఐసీయూలో చేర్చి చికిత్స అందించారు. రక్త స్రావం ఆగిపోవడంతో జనరల్ వార్డ్‌కు షిఫ్ట్ చేశారని సూర్య తెలిపాడు.
ఆస్ట్రేలియాతో బుధవారం జరగనున్న తొలి టీ20 నేపథ్యం మంగళవారం మీడియాతో మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్.. శ్రేయస్ అయ్యర్ గాయానికి సంబంధించి కీలక విషయాలు వెల్లడించాడు.'శ్రేయస్ గాయపడ్డాడని తెలిసిన వెంటనే నేను అతనికి ఫోన్ చేశాను. కానీ మొబైల్ అతని దగ్గరలేదని తెలిసింది. దాంతో ఫిజియో కమలేష్ జైన్‌కు ఫోన్ చేసి మాట్లాడాను. కానీ గత రెండు రోజులుగా శ్రేయస్ అయ్యర్‌తో నేను మాట్లాడుతున్నాను. ఫోన్‌తో మాట్లాడుతున్నాడంటే అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లే కదా..? ప్రస్తుతం అతను బాగానే ఉన్నాడు. డాక్టర్లు అతనితో ఉన్నారు. కొన్ని రోజులు పర్యవేక్షణలో ఉంచుకోనున్నారు. ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్ అందరికి స్పందిస్తున్నాడు. మాట్లాడుతున్నాడు. ఇది మంచి విషయం.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.
టీమిండియా ఫిజియోలను బీసీసీఐ చీఫ్ డాక్టర్ దిన్షా పార్దివాలా ప్రత్యేకంగా అభినందించారు. వారి వేగవంతమైన స్పందన కారణంగానే శ్రేయస్ అయ్యర్‌కు ప్రాణాపాయం తప్పిందని బీసీసీఐకి తెలియజేశారు.అదృష్టవశాత్తు శ్రేయస్ అయ్యర్‌కు ప్రాణాపాయం తప్పినా.. మైదానంలోకి రీఎంట్రీ ఇచ్చేందుకు సుదీర్ఘ సమయం పట్టనుంది. ప్లీహం గాయం నుంచి పూర్తి కోలుకునేందుకు అయ్యర్‌కు కనీసం 3 నెలల సమయం పట్టనుంది.



## దుమ్మురేపిన స్మృతి మంధాన!

ఐసీసీ మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన దుమ్మురేపింది. కెరీర్ బెస్ట్ రేటింగ్ పాయింట్స్‌తో తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ప్రస్తుతం భారత్ వేదికగా జరుగుతున్న వన్డే ప్రపంచకప్ 2025లో స్మృతి మంధాన అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న సంగతి తెలిసిందే. న్యూజిలాండ్‌తో జరిగిన గత లీగ్ మ్యాచ్‌లో మంధాన సెంచరీతో చెలరేగిన విషయం విదితమే. ఈ టోర్నీలో ఇప్పటి వరకు 6 ఇన్నింగ్స్‌లు ఆడిన మంధాన 365 పరుగులతో టాప్ స్కోరర్‌గా కొనసాగుతోంది. ఇదే టోర్నీలో ఆస్ట్రేలియాపై 80, ఇంగ్లండ్‌పై 88 పరుగులు చేసింది. దాంతో స్మృతి మంధాన ఖాతాలో 828 రేటింగ్ పాయింట్స్ చేరాయి. స్మృతి మంధాన కెరీర్‌లో ఇదే అత్యుత్తమ రేటింగ్ పాయింట్స్. మంధాన తర్వాత ఆష్లీన్ గార్డ్‌నర్(731) రేటింగ్ పాయింట్స్‌తో రెండో స్థానంలో నిలిచింది. ఆమె ఆరు స్థానాలు ఎగబాకింది. మంధానకు ఆమెకు 97 పాయింట్ల వ్యత్యాసం ఉంది. లారా వోల్వార్ట్ రెండు స్థానాలు మెరుగుపర్చుకొని రెండో స్థానంలో నిలిచింది. భారత్ నుంచి మరే బ్యాటర్ టాప్-10లో లేకపోవడం గమనార్హం. హర్మన్ క్రౌత్ కౌర్ మూడు స్థానాలు దిగజారి 18వ స్థానంలో నిలవగా.. జెమీమా రోడ్రిగ్స్ 8 స్థానాలు ఎగబాకి 19వ స్థానానికి చేరింది. న్యూజిలాండ్‌పై సెంచరీతో చెలరేగిన ప్రతికా రావల్ 12 స్థానాలు ఎగబాకి 27వ ర్యాంక్ అందుకుంది. బౌలింగ్ విభాగంలో ఆస్ట్రేలియా బౌలర్ అలాన కింగ్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. ఆ దేశానికే చెందిన ఆష్లీ గార్డ్‌నర్ రెండో స్థానంలో నిలిచింది. సౌతాఫ్రికా బౌలర్ మరిజన్నే కాప్ నాలుగు, దీప్తి శర్మ ఐదో స్థానంతో సరిపెట్టుకుంది.గురువారం జరగనున్న సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌కు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. ఓపెనర్ ప్రతీకా రావల్ గాయంతో జట్టుకు దూరమైంది. ఆమె స్థానంలో షెఫాలీ వర్మ జట్టులోకి వచ్చింది. సమష్టిగా రాణిస్తేనే ఆస్ట్రేలియాపై టీమిండియాకు విజయం దక్కనుంది.

## భారత్ - ఆసీస్ టీ20 సిరీస్

### ప్రధాన ఆకర్షణగా నిలవనున్న అభిషేక్, హెడ్

భారత్ - ఆస్ట్రేలియా మధ్య ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ అక్టోబర్ 29 నుంచి ప్రారంభం కానుంది. కాన్‌బెర్రా వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. యువ సంచలనం అభిషేక్ శర్మ, ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఈ సిరీస్‌లో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. వీరిద్దరూ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున అద్భుత ప్రదర్శన చేశారు. మిచెల్ మార్ష్, టిమ్ డేవిడ్ వంటి ఆటగాళ్ల ప్రదర్శన కూడా ఆసక్తికరంగా ఉంటుంది.ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడేందుకు భారత్ - ఆస్ట్రేలియా జట్లు సిద్ధమయ్యాయి. వన్డే సిరీస్‌తో ఆస్ట్రేలియా ఫ్యాన్స్‌తో పాటు భారత అభిమానులకు కూడా ఓ మంచి బ్రేక్‌ఫాస్ట్ అందించిన ఆసీస్ - ఇండియా జట్లు.. టీ20లతో ఫుల్ మీల్స్ అందించేందుకు సిద్ధమయ్యాయి. అక్టోబర్ 29 నుంచి ప్రారంభమయ్యే ఈ సిరీస్ నవంబర్ 8తో ముగియనుంది. ఈ టీ20 సిరీస్‌లో టీమిండియా నుంచి అభిషేక్ శర్మ, ఆస్ట్రేలియా నుంచి ట్రావిస్ హెడ్ ఫేవరెట్‌గా బరిలోకి దిగనున్నారు. అక్టోబర్ 29న భారత్ - ఆస్ట్రేలియా మధ్య తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. కాన్‌బెర్రా వేదికగా మొదటి మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇక రెండో మ్యాచ్ అక్టోబర్ 31న మెల్‌బోర్న్ వేదికగా సాగనుంది. మూడో మ్యాచ్‌లో హెూబర్ట్‌లోని బిలీవర్ ఓవల్ మైదానం వేదికగా నవంబర్ 2న, నాలుగో మ్యాచ్ గోల్డ్ కోస్ట్‌లోని బెల్ పిప్పెన్ ఓవెల్ వేదికగా నవంబర్ 6న.. ఇక చివరి మ్యాచ్ బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియం వేదికగా నవంబర్ 8న జరగనుంది. ఈ మ్యాచ్‌లన్నీ భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం 1:45 నిమిషాలకు ప్రారంభం అవుతాయి. మ్యాచ్ లైవ్‌లను జియో హాట్ స్టార్, స్టార్ స్పోర్ట్స్ వేదికగా వీక్షించొచ్చు. ఆస్ట్రేలియా, భారత జట్లలోని ఓపెనర్ల వీరంగం కోసం ఇరు జట్ల అభిమానులు ఎదురుచూస్తున్నారు. టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఇటీవల సృష్టించిన సంచలనాలు అన్నీ ఇన్నీ కావు. ఆసియా కప్‌లోనూ తన బ్యాటింగ్‌తో టీమిండియాను ఒంటిచేత్తో గెలిపించాడు. మరి ఆసీస్ పిచ్‌లపై ఎలాంటి ప్రభావం చూపుతాడోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. టీమిండియా అంటేనే విరుచుకుపడే హెడ్, ఈ సిరీస్‌లో ఏ రేంజ్‌లో ఆడతాడో చూడాలి. ట్రావిస్ హెడ్ - అభిషేక్ శర్మ ఇద్దరూ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఈ ఇద్దరూ కలిసి ఓపెనింగ్ పార్టనర్‌షిప్‌తో ఐపీఎల్‌లో రికార్డులు బద్దలుకొట్టారు. వీళ్లిద్దరితో పాటు టీమిండియా నుంచి తిలక్ శర్మ, ఆసీస్ కెప్టెన్ మిచెల్ మార్ష్, టిమ్ డేవిడ్ ఇన్నింగ్స్‌లు కూడా ప్రత్యేకం కానున్నాయి.





## సూర్య పేలవ ఫామ్‌పై ఆందోళన అవసరం లేదు

### సూర్యకుమార్ యాదవ్‌కు అండగా గౌతమ్ గంభీర్

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అండగా నిలిచాడు. సూర్య పేలవ ఫామ్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నాడు. దూకుడుగా ఆడాలనేది జట్టు నిర్ణయమని, ఆ ప్రయత్నంలోనే సూర్య విఫలమవుతున్నాడని వివరణ ఇచ్చాడు. ఈ ఏడాది 11 టీ20లు ఆడిన సూర్యకుమార్ యాదవ్ 11.11 సగటుతో 100 పరుగులు మాత్రమే చేశాడు. గత 7 మ్యాచ్‌ల్లో సూర్య 72 పరుగులు మాత్రమే చేయగలిగాడు. దుబాయ్ వేదికగా జరిగిన ఆసియా కప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచినా.. బ్యాటర్‌గా సూర్య నిరాశపర్చాడు. ఈ క్రమంలోనే అతనిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.సూర్యకుమార్ యాదవ్ మునపటిలా ఆడలేకపోతున్నాడని, జట్టుకు భారంగా మారాడనే కామెంట్లు వినిపిస్తున్నాయి. కెప్టెన్సీ లేకుంటే సూర్యకు తుది జట్టులో చోటు దక్కేది కాదనే అభిప్రాయం కూడా వ్యక్తమైంది. ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బుధవారం కాన్‌బెర్రా వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో సూర్య ఫామ్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించాడు. ఈ సిరీస్‌లో తప్పకుండా సూర్య రాణిస్తాడని ధీమా వ్యక్తం చేశాడు.'నిజాయితీగా చెప్పాలంటే సూర్య బ్యాటింగ్ ఫామ్‌పై నాకు ఎలాంటి ఆందోళన లేదు. ఎందుకంటే దూకుడైన బ్యాటింగ్ అప్రోచ్‌ను కొనసాగించాలని మేం జట్టుగా నిర్ణయించుకున్నాం. ఈ అప్రోచ్‌ను అనుసరించినప్పుడు వైఫల్యాలు కూడా ఎదురవుతాయి. 30 బంతుల్లో 40 పరుగులు చేయడం సూర్యకు పెద్ద కష్టం. అలా చేసి విమర్శల నుంచి తప్పించుకోవచ్చు. కానీ మేం అలా చేయలనుకోవడం లేదు. వ్యక్తిగత ప్రదర్శనల కన్నా జట్టు విజయానికే ప్రాధాన్యత ఇస్తున్నాం.దూకుడుగా ఆడి వైఫల్యం ఎదురైనా అంగీకరించాలని కలిసికట్టుగా నిర్ణయించాం. ఆసియా కప్‌లో అభిషేక్ అద్భుతంగా ఆడాడు. అతను ఇదే జోరును ఆస్ట్రేలియాతో సిరీస్‌లోనూ కొనసాగించాలని ఆశిస్తున్నాం. సూర్య కూడా టచ్‌లోకి వస్తే అతను మరింత బాధ్యత తీసుకుంటాడు. సూర్య గొప్ప వ్యక్తి. మంచి మనుషులే మెరుగైన నాయకులవుతారు. ఈ జట్టు తనది. ఆటను గమనించి అతనికి సరైన సలహాలు ఇవ్వడమే కోచ్‌గా నా పని.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ తనకు మరో పెద్ద సవాల్ అని గంభీర్ ఇన్‌స్టాలో పేర్కొన్నాడు.

## టీ20ల్లో అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్లు

టీ20 ఇంటర్నేషనల్ ఫార్మాట్ వచ్చాక క్రికెట్‌లో వేగం పెరిగింది. ఒకప్పుడు వన్డేలో సెంచరీ అంటే ప్రత్యేకంగా ఉండేది. కానీ పొట్టి ఫార్మాట్లో 20 ఓవర్ల ఆటలో సెంచరీ సాధించడం చాలా మంది దిగ్గజాలకు ఇప్పటికీ ఒక సవాలుగా మారింది. కేవలం 120 బంతుల ఈ మ్యాచ్‌లో భారీ స్కోరు చేయడానికి బ్యాటర్లకు క్లీన్ హిట్టింగ్, నిలకడ, టెక్నిక్ అవసరం. ఇటీవల కాలంలో టీ20 క్రికెట్‌లో అనేక విధ్వంసకర బ్యాటర్లు తెరపైకి వచ్చారు. వారు పరుగులు సాధించడమే కాకుండా, మెరుపు సెంచరీలు సాధించి బౌలర్లకు ముప్పు తెచ్చారు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్, రోహిత్ శర్మ సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నారు. భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ టీ20 అంతర్జాతీయ క్రికెట్లో 5 సెంచరీలతో గ్లెన్ మాక్స్‌వెల్‌తో కలిసి అగ్రస్థానంలో ఉన్నాడు. 2007లో టీ20 ఇంటర్నేషనల్‌లో అరంగేట్రం చేసిన రోహిత్ ఇప్పటివరకు 159 మ్యాచ్‌లలో 4,231 పరుగులు చేశాడు. హిట్ మ్యాన్ అత్యధిక స్కోరు 121 పరుగులు. 140 స్ట్రైక్ రేట్, 32 కంటే ఎక్కువ సగటుతో రోహిత్ చాలాసార్లు టీమిండియాకు ఎన్నో విజయాలు అందించాడు. ఆస్ట్రేలియా ఆల్ రౌండర్, విధ్వంసకర బ్యాటర్ గ్లెన్ మాక్స్‌వెల్ ఇంటర్నేషనల్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన బ్యాటర్లలో ఒకడు. 2012 నుండి 2025 వరకు ఆడిన 124 %%20 మ్యాచ్‌లలో మాక్సీ 5 అద్భుతమైన సెంచరీలు చేశాడు. అతడి అత్యుత్తమ స్కోరు 145 పరుగులు కాగా, ఫార్మాట్లో మొత్తం 2833 పరుగులు చేశాడు. 156 స్ట్రైక్ రేట్‌తో పరుగులు సాధిస్తూ మాక్స్‌వెల్ ఫార్మాట్‌లో ప్రత్యర్థి జట్ల బౌలర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ ఫిల్ సాల్ట్ ఇటీవల అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నాడు. ఫిల్ సాల్ట్ కేవలం 50 మ్యాచ్‌లలోనే 4 సెంచరీలు సాధించాడంటే అతడు ఏ స్థాయిలో చెలరేగుతాడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సాల్ట్ స్ట్రైక్ రేట్ 168 కంటే ఎక్కువ. ఇది ఈ ఫార్మాట్‌లో కనీసం 50 మ్యాచ్‌లాడిన ఏ బ్యాట్స్‌మెన్‌కైనా అత్యధికం. ఫిల్ సాల్ట్‌ను ఇంగ్లాండ్ జట్టుకు టీ20 స్పెషలిస్ట్ అని భావిస్తారు. టీమిండియా 'మిస్టర్ 360 డిగ్రీ' ఆటగాడిగా పిలుచుకునే సూర్యకుమార్ యాదవ్ ఈ జాబితాలో నాల్గవ స్థానంలో ఉన్నాడు.

# 8 డిగ్రీల ఉష్ణోగ్రతలో ప్రాక్టీస్..



భారత్ - ఆస్ట్రేలియా టీ20 సిరీస్ మొదలవబోతోంది. అక్టోబర్ 29 న ఇరు జట్ల మధ్య తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. కానీ కాన్‌బెర్రాలో విపరీతమైన చలితో టీమిండియా ఆటగాళ్లు తెగ ఇబ్బంది పడుతున్నారు. 8 డిగ్రీల ఉష్ణోగ్రతలో డబుల్ జాకెట్లు వేసుకున్నా వణికిపోతూనే ప్రాక్టీస్ చేస్తున్నారు. వన్డే సిరీస్ ఓటమి తర్వాత టీ20 సిరీస్‌ను ఎలాగైనా గెలవాలని టీమిండియా చూస్తోంది. ఈ సిరీస్ టీ20 వరల్డ్ కప్ 2026కి కీలకం కానుంది. భారత్ - ఆస్ట్రేలియా వన్డే సిరీస్ ఇలా ముగిసిందో లేదో అలా టీ20 సిరీస్ ఆరంభానికి సిద్ధమైంది. టీ20 సిరీస్‌తో పాటు చలికాలం కూడా ఎంటర్ అవడంతో పాపం టీమిండియా ప్లేయర్లు తెగ అవస్థలు పడుతున్నారు. భారత్ - ఆస్ట్రేలియా మధ్య తొలి టీ20 మ్యాచ్, అక్టోబర్ 29న కాన్‌బెర్రా వేదికగా జరగనుంది. దాంతో టీమిండియా ప్లేయర్లు రెండ్రోజుల ముందు నుంచే ప్రాక్టీస్ సెషన్ ప్రారంభించారు. అయితే కాన్‌బెర్రాలో విపరీతమైన చలి వాతావరణం ఉండటంతో అలానే ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నారు. టీమిండియా టీ20 స్క్వాడ్ ప్రాక్టీస్ సెషన్ వీడియోను బీసీసీఐ విడుదల చేసింది. కాన్‌బెర్రా వేదికగా మొదటి టీ20 జరగనుండటంతో.. సోమవారం భారత జట్టు క్రీడాకారులు ప్రాక్టీస్ మొదలుపెట్టారు. అయితే, కాన్‌బెర్రాలో కేవలం 8 డిగ్రీల ఉష్ణోగ్రతే ఉండటంతో, పాపం ప్లేయర్లు చలికి అల్లాడిపోయారు. అంత చలిలో కూడా క్యాచ్‌లు ప్రాక్టీస్ చేశారు. ప్రాక్టీస్ సెషన్‌లో ప్రతీ ప్లేయర్ డబుల్ జాకెట్ వేసుకున్నప్పటికీ చలికి తట్టుకోలేక పోయారు. భారత జట్టు ఆటగాళ్ల హావభావాలు, ఫన్నీ ఎక్స్‌ప్రెషన్‌ను క్యాపచ్యూర్ చేసిన బీసీసీఐ వాటన్నింటినీ ఓ వీడియోగా చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో పాటు జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, జితేశ్ శర్మ చలికి వణికిపోయారు. అయినా కూడా ప్రాక్టీస్ సెషన్ స్కిప్ చేయకుండా అలానే కొనసాగించారు. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌ను 1 -2 తేడాతో ఓడిపోవడంతో.. టీ20 సిరీస్‌ను ఎలాగైనా కైవసం చేసుకోవాలని భారత్ చూస్తోంది. యువ ఆటగాళ్లతో కూడిన భారత జట్టు ఇటీవల ఆసియా కప్ 2025లో ఓటమి ఎరుగకుండా వరుస విజయాలతో టైటిల్ సొంతం చేసుకుంది. ఐసీసీ టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ఛాంపియన్‌గా నిలిచిన తర్వాత నుంచి టీ20ల్లో టీమిండియా దూసుకుపోతోంది. ఆల్‌రౌండర్లతో సత్తా చాటుతూ ప్రతీ సిరీస్‌లోనూ విజయం సాధిస్తూ వస్తోంది. మరి ఆస్ట్రేలియాపై కూడా విజయం సాధిస్తుందా? లేదా? అనేది వేచి చూడాలి.భారత్ - ఆస్ట్రేలియా మధ్య ఐదు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 మరి కొద్ది నెలల్లోనే ఉండటంతో ఈ సిరీస్ ఇరు జట్లకి చాలా కీలకంగా మారనుంది. దాంతో ఐసీసీ ఐదు టీ20ల సిరీస్‌కు మొగ్గు చూపింది. కాన్‌బెర్రా, మెల్‌బోర్న్, హెూబర్ట్, గోల్డ్ కోస్ట్, బ్రిస్బేన్ వేదికగా ఈ ఐదు మ్యాచ్‌లు జరగనున్నాయి. టీమిండియా నుంచి అభిషేక్ శర్మ, తిలక్ వర్మ ఫేవరెట్‌గా బరిలోకి దిగనున్నారు.

# విశ్వజి



## బీట్ రూట్ మార్చండి!

ఆడవాళ్లలో రక్త వృద్ధికి సూచించే కూరగాయల్లో మొదటి స్థానంలో ఉంటుంది బీట్‌రూట్. అలాగని దాన్ని కీరా, క్యారెట్లలాగా అమాంతం తినడం అంత సులభం ఏం కాదు. అలాగని విటమిన్–సి తో పాటు ఐరన్, ఫోలేట్‌లాంటి ఎన్నో పోషకాలు ఉండే దీన్ని వదిలేయడమూ మంచి విషయమేం కాదు. అందుకే ఈ దుంపను సులభంగా ఆహారంలో భాగం చేసుకునే మార్గాలు చూద్దాం. సలాడ్లు తినేప్పుడు బీట్‌రూట్‌ను తురిమి కలుపుకొని, దానితో పాటు చియా, అవిసెలాంటి గింజల్నీ జోడించుకుంటే మరీ వెగటు రాకుండా పచ్చి బీట్‌రూట్‌ని తినొచ్చు. అలాగే నారింజ, ఆపిల్‌లాంటి పండ్లతో కలిపి జ్యూస్‌లా చేసుకుని తాగినా మరిన్ని పోషకాలు శరీరానికి అందుతాయి. కాస్త ఉడికించి మిక్సీ పడితే ఇడ్లీలు, దోశల పిండిలో కలుపుకొని లాగించొచ్చు. అలాగే కొబ్బరి తురుము, కొంచెం ఆవాలు, కరివేపాకు నూనెలో వేసి తరిగిన బీట్‌రూట్ ముక్కలు కూడా జోడించి స్టిర్‌ఫ్రై చేసి కూడా నేరుగా తినొచ్చు. పరాఠాల్లో స్టఫింగ్ కోసం ఆలూ బదులు బీట్‌రూట్ వాడొచ్చు.

## వ్యాక్స్ వద్దు..

ఇప్పుడు చాలామంది ముఖంపై అవాంఛిత రోమాలతో బాధపడుతున్నారు. హార్మోన్లలో లోపాలు, ఇతర ఆరోగ్య కారణాలతో.. ఈ సమస్యబారిన పడుతున్నారు. వీటిని తొలగించుకోవడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో చాలామంది 'వ్యాక్స్' చేయించుకుంటున్నారు. అయితే.. వ్యాక్సింగ్ అనేది అన్నివేళలా మంచిదికాదని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. చర్మ తత్వాన్ని బట్టి వ్యాక్సింగ్‌ను ఎంచుకోవాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం అనేక సౌందర్య ఉత్పత్తుల సంస్థలు 'వ్యాక్స్ స్ట్రిప్స్'ను అందిస్తున్నాయి. అయితే, ఇవి సున్నితమైన చర్మం ఉన్నవారిలో తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తాయట. వ్యాక్సింగ్ వల్ల చర్మంపై దద్దుర్లు రావడం, ఎర్రగా మారడం, ముడతలు పడటంతోపాటు చర్మం మరింత సున్నితంగా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తద్వారా ఎండలోకి వెళ్లినప్పుడు ముఖమంతా కందిపోవడం, ర్యాషెస్ వంటి సమస్యలు వస్తాయని చెబుతున్నారు. కాబట్టి బయట దొరికే ఫేషియల్ వ్యాక్స్, ఇంట్లో తయారుచేసుకున్న ప్యాక్స్ వేసుకునే ముందు.. చర్మ తత్వాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. దేన్నయినా ముఖంపై అప్లయి చేసుకునే ముందు ఓసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మేలని సలహా ఇస్తున్నారు.



## అతిగా నిద్రిస్తున్నారా? అయితే ఈ
# రోగాలకు వెల్కమ్ చెప్పినట్టే



అధిక నిద్ర.. ఇది పెద్ద అనారోగ్య సమస్య. దీర్ఘకాలిక ఆరోగ్య పరిస్థితులతో అతి నిద్రకు అవినాభావ సంబంధం ఉంది. అధిక నిద్ర మధుమేహం మరియు రక్తపోటు సమస్యలను పెంచుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ నిద్రపోయిన, కావలసినంత నిద్ర పోకపోయినా కూడా అనారోగ్యం వెంటాడుతోందని హెచ్చరిస్తున్నారు.

అతి నిద్రతో అనారోగ్య సమస్యలు చాలామంది ఎక్కువ సేపు నిద్ర పోవటం మంచిదని భావించి తరచూ నిద్ర పోవటంపైనే శ్రద్ధ చూపిస్తారు. నిద్ర అవసరం అయినప్పటికీ, ఎక్కువగా నిద్ర పోవటం హానికరంగా ఉండవచ్చు. ఈ ప్రమాదాలను నివారించడానికి నిపుణులు సరైన నిద్ర షెడ్యూల్ అలవాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. అతి నిద్ర తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని పరిశోధనలు చూపుతున్నాయి.

అతి నిద్రతో మధుమేహం, రక్తపోటు సమస్యలు మధుమేహం మరియు రక్తపోటు సమస్యలు అతిగా నిద్రపోయే వారిలో కచ్చితంగా వచ్చే అవకాశం ఉంది. ఈ వ్యాధులు భారతదేశంలో లక్షలాది మందిని ప్రభావితం చేస్తూ మన ఆరోగ్యాన్ని సవాల్ చేస్తున్నాయి. ప్రతీరోజూ ఏడు నుండి ఎనిమిది గంటల పాటు నిద్ర పోతే మంచిది కానీ ఎప్పటికీ తొమ్మిది గంటల కంటే ఎక్కువగా నిద్రించడం సమస్యలకు హేతువుగా మారుతుంది.

అధిక నిద్రతో మెటబాలిక్ మార్పులు ఈ నమూనా శరీరంలోని సహజ రిథమ్స్‌ను భంగం చేస్తుంది, మెటబాలిక్ మార్పులకు దారితీస్తుంది. ఇటువంటి అంతరాయాలు దీర్ఘకాలిక వ్యాధులను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని పెంచుతాయి. అందుకే ఆరోగ్య నిపుణులు ఎక్కువగా నిద్ర పోకూడదని, రాత్రికి ఏడు నుండి ఎనిమిది గంటల నిద్రను లక్ష్యంగా పెట్టుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ పరిధి ఆప్టిమల్ ఆరోగ్యాన్ని మద్దతు ఇస్తుంది.

నిద్ర విషయంలో స్థిరమైన సమయం పైన దృష్టి దీర్ఘకాలిక అనారోగ్య పరిస్థితుల సంభావ్యతను తగ్గిస్తుంది. క్రమబద్ధంగా నిద్ర అలవాటు మొత్తం శ్రేయస్సు మరియు శక్తి స్థాయిలను మెరుగుపరుస్తుంది. అధిక నిద్రను ఎదుర్కోవడం జీవనశైలి మార్పులను కలిగి ఉంటుంది. కనుక వ్యక్తులు స్థిరమైన సమయం పైన దృష్టి పెట్టాలి. పడుకునే ముందు స్క్రీన్ సమయాన్ని పరిమితం చేయడం, పడుకునే ముందు మనసుకు ఆహ్లాదం కలిగించే సంగీతాన్ని ఆస్వాదించటం వంటి చర్యలు సౌకర్యవంతమైన నిద్ర వాతావరణాన్ని నిర్ధారిస్తాయి. కనుక నిద్రను కూడా ఒక క్రమ పద్దతిలో పోవటానికి ప్రాధాన్యతను ఇవ్వాలి.

# ఆస్తమాతో అనర్థం!



ఆస్తమా.. మనదేశంలో అత్యంత ప్రబలంగా ఉన్న దీర్ఘకాలిక సమస్యల్లో ఒకటి. ఊపిరితిత్తులపై ప్రభావం చూపే ఈ మాయదారి వ్యాధి.. మహిళలకూ ఇబ్బందికరంగా పరిణమిస్తున్నది. ముఖ్యంగా, వారి పునరుత్పత్తిపై ప్రభావం చూపుతున్నది. సంతానోత్పత్తి తగ్గడం, గర్భధారణ సమస్యలకు కారణం అవుతున్నది. మనదేశంలో ఏటా 3.7 కోట్ల మంది ఉబ్బసం బారిన పడుతున్నారు. వారిలో.. నగర, నగర శివారు ప్రాంతాల్లో నివసించే మహిళలే ఎక్కువగా ఉంటున్నారు. సాధారణ మహిళలతో పోలిస్తే.. ఆస్తమా బాధితులు గర్భం దాల్చడంలో ఇబ్బంది పడుతున్నట్లు న్యూఢిల్లీలోని 'ఆల్‌ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్' చెబుతున్నది. అంతర్జాతీయంగా నిర్వహించిన అనేక పరిశోధనలు కూడా ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నాయి. ఉబ్బసం వ్యాధిగ్రస్తుల్లో తక్కువ ఆక్సిజన్ స్థాయిలు, ఇన్‌ఫ్లమేషన్, ఇతర సమస్యలు.. పునరుత్పత్తి ప్రక్రియకు ప్రధాన అడ్డంకులుగా గుర్తించాయి. వీరిలో గైనిక్ సమస్యలు, అధిక ఒత్తిడి, నిద్రలేమి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. ఇవన్నీ.. వారు గర్భం దాల్చడాన్ని మరింత కష్టతరం చేస్తున్నాయి. ఉబ్బసం బాధితుల్లో పునరుత్పత్తి అవయవాలకు ఆక్సిజన్ ప్రవాహం తగ్గుతుందనీ, తద్వారా అండాల నాణ్యతతోపాటు గర్భాశయ ఆరోగ్యంపైనా ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందుకు ప్రధాన కారణాలను వివరిస్తూ.. మనదేశంలో ఆస్తమాను చాలామంది నిర్లక్ష్యం చేస్తుంటారు. దగ్గు, శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలను సాధారణంగానే చూస్తారు. వైద్య సహాయం తీసుకోవడానికి ఇష్టపడరు. దోమల మందులు, అగరుబత్తీలు, వంటగదిలో వాయు కాలుష్యం వంటివి.. బాధితులను మరింత ఇబ్బంది పెడతాయి. ఈ క్రమంలో గర్భధారణ కోసం చూసే ఆస్తమా బాధితులు.. కొన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కొందరు ఉబ్బసం నుంచి ఉపశమనం కలిగిన వెంటనే మందులను ఆపేస్తారు. అది ఏమాత్రం మంచిదికాదు. వైద్యులు సూచించినన్ని రోజులు మందులు వాడాల్సిందే! ఆస్తమా రోగుల్లో అలర్జీలకు కొన్ని ఆహార పదార్థాలు కారణం అవుతాయి. అలాంటి వాటిని పక్కన పెట్టడమే మంచిది. లేకుంటే.. అవి సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి. కాలుష్యం, పొగ, దుమ్ముకు దూరంగా ఉండాలి. బయటికి వెళ్లేటప్పుడు మాస్క్ ఉపయోగించాలి. ప్రాణాయామం లాంటి యోగాసనాలు ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో ముందుంటాయి. కాబట్టి, యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి.

# మార్కెట్

### చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం.. సోషల్ మీడియా ద్వారా యూజర్లు ఫిర్యాదు

ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌బాట్ చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది యూజర్లు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. చాట్‌బాట్‌ను ఓపెన్ చేస్తుంటే.. ఎర్రర్ మెసేజ్‌లు వస్తున్నాయి. చాట్ హిస్టరీ లోడ్ అవ్వట్లేదు. దీనిపై యూజర్లు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు. డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. భారత్ సహా ఉత్తర అమెరికా, ఐరోపా, ఆసియా దేశాల్లోని యూజర్లు ఈ సమస్యలు ఎదుర్కొన్నారు. దాదాపు 82 శాతం మంది యూజర్లు చాట్‌జీపీటీ సేవలు పొందలేకపోతున్నారు. మొబైల్ యాప్, వెబ్ రెండింటిలోనూ ఈ సమస్యను ఎదుర్కొన్నట్లు యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అంతేకాదు లాగిన్, నెట్‌వర్క్ ఎర్రర్, యాప్ సంబంధిత ఇతర సమస్యలు కూడా ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదు చేస్తున్నారు. తాజా సమస్యపై 'ఓపెన్‌ఏఐ (%ాజూవళూా×%)' సంస్థ స్పందించింది. సమస్యను గుర్తించామని, దాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. చాట్‌జీపీటీ రికార్డ్ మోడ్, సోరా, కోడెక్స్ వంటి సేవల్లో అంతరాయం ఉన్నట్లు తెలిపింది.




## క్రెడిట్‌కార్డులు తెగ వాడేస్తున్నారు..!
# తక్కువ వేతనాలు కారణమట..!

దేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరుగుతోంది. ఈ ఏడాది తొలి ప్రథమార్థంలో దేశవ్యాప్తంగా క్రెడిట్ కార్డుల ద్వారా జరిగిన లావాదేవీలు 15శాతం పెరిగినట్లు ఆర్‌బీఐ గణాంకాలు చెప్పాయి. ఇ–కామర్స్, ఫుడ్ డెలివరీతో పాటు ఇతర అవసరాల కోసం క్రెడిట్‌కార్డుల వినియోగం పెరిగినట్లు భావిస్తున్నారు. బ్యాంకులు సైతం ఈఎంఐ ఆఫర్లు, క్యాష్‌బ్యాక్, రివార్డ్ పాయింట్ల పేరుతో ఆఫర్లు సైతం ఇస్తున్నాయి. తాజాగా ఓ అధ్యయనంలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. తక్కువ ఆదాయం ఉన్న వ్యక్తులు క్రెడిట్‌కార్డులపైనే ఎక్కువగా ఆధారపడుతున్నట్లు పేర్కొంది. థింక్ 360 ఏఐ అధ్యయనం ప్రకారం.. నెలకు రూ.50వేల కంటే తక్కువ జీతం ఉన్న వారిలో 93శాతం మంది క్రెడిట్‌కార్డులపై ఆధారపడుతున్నట్లు చెప్పింది. అదే సమయంలో స్వయం ఉపాధి పొందుతున్న 85శాతం మంది సైతం క్రెడిట్‌కార్డులపై ఆధారపడుతున్నట్లుగా అధ్యయనం వెల్లడించింది. ఇప్పుడు పే తర్వాత (బీఎన్‌పీఎల్) సేవలను 18శాతం స్వయం ఉపాధి, వేతన జీవులు 15శాతం మంది ఉపయోగిస్తున్నట్లు డేటా పేర్కొంది. ఈ అధ్యయనం రూ.20వేల మంది ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులపై నిర్వహించింది. ఈ సందర్భంగా థింక్ 360 ఏఐ ఫౌండర్, సీఈవో అమిత్ దాస్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న భారతదేశ క్రెడిట్ ల్యాండ్ స్కేప్‌లో క్రెడిట్‌కార్డులు, బీఎన్‌పీఎల్ ఇప్పుడు వేతన




జీవులతో పాటు ఉపాధి పొందుతున్న వారికి ప్రతీ ఒక్కరికీ అవసరంగా మారాయన్నారు. పెరుగుతున్న ఫిన్ టెక్ కంపెనీలు డిజిటల్ లోన్ రెవల్యూషన్‌ను తీసుకువచ్చాయన్నారు. 2022–23 ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీలు రూ.92వేల కోట్లకుపైగా వ్యక్తిగత రుణాలు ఇచ్చాయి. ఇది మొత్తం రుణాల సంఖ్యలో 76శాతం ఉన్నట్లుగా సూచిస్తుందని పేర్కొన్నారు.

# తీరప్రాంత జిల్లాల్లో విస్తారంగా వర్షాలు

**అప్రమత్తం అయిన జిల్లా అధికార యంత్రాంగం**

**వర్షం కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం**

**అవసరమైతే తప్ప బయటకు రావద్దని ప్రజలకు హెచ్చరిక**



కాకినాడ,అక్టోబర్28 : మొంథా తుపాను ప్రభావంతో ఏపీవ్యాప్తంగా తీరప్రాంత జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతల ప్రజలను పునరావాస శిబిరాలకు తరలించారు. కోనసీమ జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షం కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పలు మండలాల్లో ఈదురు గాలులు వీస్తున్నాయి. సాయంత్రం నుంచి గాలుల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ మహేశ్ కుమార్ తెలిపారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు చెప్పారు. కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంలో కెరటాల ఉధృతి మరింత పెరిగింది. ఈ ప్రభావంతో ఉప్పాడ నుంచి కాకినాడ వెళ్లే బీచ్ రోడ్డు ధ్వంసమైంది. తుపాను ప్రభావంతో విశాఖ జిల్లాలో రాత్రి నుంచి వర్షం కురుస్తోంది. పలు చోట్ల చెట్లు నేలకూలాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని పేర్కొన్నారు. విజయనగరం జిల్లాలోని బొబ్బిలి మండలం పారాది వద్ద వేగావతి నదిపై కాజ్‌వేపై నుంచి నీరు ప్రవహిస్తోంది.ఆనందపురం-అనకాపల్లి జాతీయ రహదారిపై నీటమునిగిన సర్వీసు రోడ్డు బొబ్బిలి మండలం పారాది వద్ద వేగావతి నదిపై కాజ్‌వేపై నుంచి పారుతున్న నీరు విశాఖపట్నంలోని 13వ వార్డులో చెట్టు కూలింది. గుంటూరు జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల, తెనాలి, కొల్లిపర, కాకుమాను, ప్రత్తిపాడు, పెదినందిపాడు, తాడికొండ, తుళ్లూరు, మేడికొండూరు మండలాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 72 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. జీఎంసీ పరిధిలోని మూడు నియోజకవర్గాలను ముగ్గురు డిప్యూటీ కమిషనర్లు పర్యవేక్షిస్తున్నారు. బాపట్ల జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో అధికార, పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. నిజాంపట్నం హార్బర్‌లో ఐదో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లద్దని అధికారులు హెచ్చరించారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తు న్నాయి. నరసరావుపేట, చిలకలూరిపేట, పిడుగురాళ్ల, గురజాల సహా పలు చోట్ల వానలు పడుతున్నాయి. తెల్లవారుజాము నుంచి కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా రాత్రి నుంచి మోస్తరు వర్షం కురుస్తోంది. తీరప్రాంత గ్రామాలు, పర్యాటక ప్రాంతాల్లో పోలీసులు పహారా కాస్తున్నారు.నెల్లూరు జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల భారీ, కొన్నిచోట్ల మోస్తరు వర్షాలు పడుతున్నాయి. కృష్ణపట్నం పోర్టులో ఐదో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. నెల్లూరు తీరంలో అలలు ఎగసి పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో సముద్రం ముందుకు చొచ్చుకొచ్చింది. తుపాను కారణంగా విశాఖకు వచ్చే 16 రైళ్లు రద్దయ్యాయి. ఇండిగో, ఎయిరిండియా విమాన సర్వీసులు కూడా నిలిచిపోయాయి. తుపాను సహాయక చర్యల కోసం తూర్పు నౌకాదళం సన్నద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా మొంథా తుపాను ప్రభావం కనిపిస్తోంది. ఇప్పటికే కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమ జిల్లాల్లోనూ పలుచోట్ల చిరుజల్లులు మొదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 233 మండలాలు, 1,419 గ్రామాలు, 44 మున్సిపాలిటీలపై తుపాను ప్రభావం ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే 2,194 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. 3,465 మంది గర్భిణీలు, బాలింతల సంరక్షణకు అధికారులు కార్యాచరణ చేపట్టినట్లు తెలిపింది. 19 జిల్లాల పరిధిలోని 54 రెవెన్యూ డివిజన్లలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. జిల్లాల్లో కమ్యూనికేషన్ కోసం 16 శాటిలైట్ ఫోన్లు, 35 డీఎంఆర్ సెట్లు ఏర్పాటు చేశామని తెలిపింది. 11 ఎన్డీఆర్ఎఫ్ 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు పేర్కొంది.

# తుపాను వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా చర్యలు

**సహాయాక చర్యలపై సీనియర్ అధికారి శశిభూషణ్ కుమార్**

**కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిశీలన**

విజయవాడ,అక్టోబర్28 : సాంకేతిక పరిజ్ఞానంతో తుపానును ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని ఎన్టీఆర్ జిల్లా తుపాను ప్రత్యేక అధికారి, శశిభూషణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తో కలసి కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఆయన పరిశీలించి, జిల్లావ్యాప్తంగా చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. విపత్తు ఎదుర్కోవడానికి అవసరమైన జెసిబి, ట్రాక్టర్లు, యంత్రాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... గౌరవ ముఖ్యమంత్రి సూచనల మేరకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని, కీలక శాఖల సిబ్బంది తుపాను ప్రతిస్పందన చర్యలలో నిమగ్నమై ఉన్నారని చెప్పారు. అన్ని వసతులతో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారని, క్షేత్రస్థాయి యంత్రాంగమంతా సమర్థవంతంగా పనిచేస్తోందని చెప్పారు. అవసరమైన యంత్రాలు, సామాగ్రి అందుబాటులో ఉన్నాయని, ఆస్తి ప్రాణ నష్టాలు సంభవించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని చెప్పారు. ఇప్పటివరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. ఇది తీవ్ర తుపాను అని, ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఏర్పాట్లు, చర్యలపై తమ ఫీడ్ బ్యాక్ ఇవ్వొచ్చని చెప్పారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... అవేర్ వెబ్సైట్ ద్వారా తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే తుపాను ముప్పు పొంచి ఉన్న గ్రామాల, ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని చెప్పారు. వర్షపు నీరు రోడ్లపై నిలవకుండా కాలువల్లోని నీటిని నియంత్రిస్తున్నామని, బుడమేరుపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. మంగళవారం నగరంలో భారీ వర్షం కురుస్తుందన్న హెచ్చరికల నేపథ్యంలో నగరవాసులు బయట తిరగవద్దని, దుకాణాలు మూసి ఉంచాలని సూచించారు. రైతులు పంట కోతలు కోయరాదని, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్ళవద్దని సూచించారు.

# కాకినాడ వద్ద తీరం దాటిన మొంథా తుఫాన్

**అర్థరాత్రి వరకు తీవ్ర ప్రభావం**

**గంటకు 9నుంచి 110 కిమీ వేగంతో గాలులు**

**అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

**అమరావతి వాతావరణ శాఖ వెల్లడి**

అమరావతి,అక్టోబర్28 : ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు సమీపంలో మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని అమరావతి ఐఎండీ ప్రకటించింది. పూర్తిగా తీరాన్ని దాటేందుకు మూడు నుంచి నాలుగు గంటలు సమయం పట్టే అవకాశం ఉందని పేర్కొంది. తీరాన్ని దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్లు వేగంతో గాలులు వీస్తాయని స్పష్టం చేసింది. కాకినాడ-మచిలీపట్నం మధ్య మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గడిచిన 6 గంటల్లో గంటకు 17 కి.మీ వేగంతో తుపాన్ కదిలిందని పేర్కొన్నారు. ప్రస్తుతానికి మచిలీపట్నానికి 120 కిమీ, కాకినాడకి 110 కిమీ, విశాఖపట్నానికి 220 కిమీ దూరంలో కేంద్రీకృతమైందని తెలిపారు. పూర్తిగా తీరం దాటడానికి 3-4 గంటల సమయం పడుతోందన్నారు. దీని ప్రభావంతో కోస్తా వెంబడి గంటకు 90-100 కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వివరించారు. ప్రజలు సురక్షితంగా ఇంట్లోనే ఉండాలన్నారు. కృష్ణా జిల్లాలోని గుడివాడలో తుఫాను ప్రభావంతో భారీ గాలులతో పలుచోట్ల ప్రధాన రహదారుల్లో చెట్లు నేలకూలాయి. ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, గుడివాడ ముదినేపల్లి ప్రధాన రహదారిలో వృక్షాలు నేల కూలాయి. గుడివాడ - విజయవాడ ప్రధాన రహదారిలో వృక్షాలు నేలకొరిగాయి. దీంతో రోడ్డుకి ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. హుటాహుటిన విపత్తు స్పందన / అగ్నిమాపక శాఖ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. చిమ్మ చీకటిలో ఆధునిక యంత్ర సామాగ్రితో రోడ్లపై కూలిన చెట్లను బృందాలు తొలగిస్తున్నాయి. ముదినేపల్లి ప్రధాన రహదారిలో కూలిన వృక్షాలను గుడివాడ రూరల్ పోలీసులు తొలగించారు. ప్రకాశం జిల్లాలో తుపాను ప్రభావంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు పడుతున్నాయి. ఈదురు గాలులతో ఒంగోలుతో పాటు తీర ప్రాంత గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నాగులుప్పలపాడు మండలం చదలవాడ వద్ద రామన్న చెరువుకి గండి పడింది. ఒంగోలు - చీరాల రహదారిపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు క్లియర్ చేస్తున్నారు. వర్షాల ధాటికి సంతనూతలపాడు చెరువు నిండి అలుగు పారుతుంది. ఒంగోలు - చీమకుర్తి రహదారిపై వరద నీరు భారీగా ప్రవహిస్తోంది. ముందస్తు చర్యల్లో భాగంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. చెట్లు పడి, విద్యుత్ తీగలు తెగి, స్తంభాలు కూలిన ప్రదేశాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. పరిస్థితిని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. నిపిపివేసిన ప్రాంతాల్లో త్వరితగతిన విద్యుత్ పునరుద్ధరించేలా మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సమస్య తలెత్తిన ప్రాంతాల్లో సిబ్బంది వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. విశాఖపట్నంలో మొంథా తుఫాన్ బీభత్సం సృష్టించింది. బలమైన ఈదురుగాలుల కారణంగా భారీ చెట్లు, స్తంభాలు విరిగిపడ్డాయి. కుండపోత వర్షం కురవడంతో వైజాగ్ లోని సింధియా రోడ్డు నీట మునిగింది. కొన్ని చోట్ల రోడ్డుకి అడ్డంగా పడిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఒక ప్రాంతంలో కారుపై భారీ వృక్షం పడటంతో వాహనం ధ్వంసమైంది. కొన్ని ప్రదేశాల్లో భారీ ట్రాఫిక్ జామ్ అయింది. అధికారులు చెట్లను తొలగిన్నారు. భారీ వర్షాల కారణంగా విజయవాడ దుర్గగుడ ఘాట్ రోడ్డుని అధికారులు మూసివేశారు. కనకదుర్గ నగర్, లిఫ్ట్ మార్గం ద్వారా అమ్మవారిని దర్శించుకోవాలంటూ భక్తులకు అధికారులు సూచించారు.

# పత్తి రైతులకు శుభవార్త

**నేటి నుంచి సిసిఐ ద్వారా కొనుగోళ్లు**

**పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయం**

**వివరాలు వెల్లడించిన మంత్రి అచ్చన్నాయుడు**

అమరావతి,అక్టోబర్28 : రాష్ట్రంలో పత్తి రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. బుధవారం నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. పత్తి కనీస మద్దతు ధర రూ. 8,100గా నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు నేటి నుంచి ప్రారంభించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే పత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు.ఈ సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు అయింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావొచ్చని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు ప్రక్రియను సక్రమంగా పాటించాలని సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ వివరాలను సీఎం యాప్‌లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆ తర్వాత 'కపాస్ కిసాన్' యాప్‌లో అదే వీఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. స్లాట్ ప్రకారం సీసీఐ నిర్దేశిరచిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి కొనుగోలు కేంద్రాల ద్వారా మాత్రమే పత్తిని అమ్ముకోవాలని మంత్రి కోరారు. ఇందు కోసం జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారులు దిగువ స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ వీఏఏలు రైతులకు పూర్తి సహకారం అందించేలా పర్యవేక్షించాలన్నారు. పత్తి కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. మొంథా తుపాను నేపథ్యంలో రైతులెవరూ ఆందోళన చెందవద్దని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఇంతకంటే పెద్ద ఉపద్రవాలను పక్కా ముందస్తు ప్రణాళికతో, పకడ్బందీ ఏర్పాట్లతో విజయవంతంగా అధిగమించగలిగామన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలను, అధికారులను, కింది స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. తుపాను కారణంగా రైతులు నష్టపోతే.. పూర్తిగా ఆదుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.

# జూబ్లీహిల్స్‌లో ఆ రెండు పార్టీలను బొందపెట్టండి

**కాంగ్రెస్, బిఆర్ఎస్‌లతో ఒరింగేదేమీ లేదు**

**అభివృద్ధి కావాలంటే బిజెపి అభ్యర్థిని గెలిపించాలి**

**ప్రచారంలో ఎంపి ఈటెల రాజేందర్ పిలుపు**

హైదరాబాద్,అక్టోబర్28 : జూబ్లీహిల్స్ అంటే హైదరాబాద్‌లో రిచెస్ట్ ప్లేస్ కానీ ఈ నియోజకవర్గం లోని బస్తీల ప్రజల బాధలు మాత్రం వర్ణనాతీతమని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా మంగళవారం ఆయన నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో ఆ రెండు పార్టీలను బొందపెడితేనే చలనం వస్తుందని ప్రజలకు సూచించారు. పెన్షన్లు రావాలన్నా, డబుల్ బెడ్ రూం ఇళ్లు రావాలన్నా, మురికి కాలువలు కట్టాలన్నా, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే వారి మెడలు వంచి బీజేపీ కొట్లాడుతుందని ఎంపీ ఈటల స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డికి ఓటు వేయాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. దీపక్ రెడ్డి ఇప్పటికే ఇక్కడ పోటీ చేసి ఉన్నారని గుర్తు చేశారు. ఆ క్రమంలో ఆయన అందరికి సుపరిచితుడన్నారు. తాను మూడవ రోజు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నానన్నారు. అయితే పేరుకే జూబ్లీహిల్స్.. పారే మురికి కాలువలు, కంపు వాసనలు, గతుకుల రోడ్లు ఏ పేదవాడిని కదిలించినా మమ్మల్ని పట్టించుకునే వారే లేరని ఆవేదన చెందుతున్నారని తెలిపారు. భర్త చనిపోయి ఐదేళ్లు అయినా.. 65 ఏళ్ళు దాటినా తమకు పెన్షన్ రావడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ ఇస్తామంటూ మోసం చేసిందని.. ఇవన్నీ ఇస్తారని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆ పార్టీ సైతం తమను మోసం చేసిందని ప్రజలు మండిపడుతున్నారని చెప్పారు. పెన్షన్లు లేవు, ఇళ్లు లేవు, మురికి కాల్వలు సరిగా లేవు, తాగే నీరు సైతం సరిగ్గా రావడం లేదని బస్తీల ప్రజలు చెబుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టామని.. కాంగ్రెస్ పార్టీకి సైతం అదే గతి పడుతుందని వారు అంటున్నారని చెప్పారు. 40 ఏళ్ల క్రితం ఎలా ఉందో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అలాగే ఉందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. మంత్రుల మధ్య సమన్వయం లేదని చెప్పారు. మంత్రులకు డబ్బులు సంపాదించుకోవడానికి, దోచుకోవడానికే సమయం సరిపోతుంది తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ప్రజల సమస్యలపై అసెంబ్లీ వేదికగా కొట్లాడుతున్నది బీజేపీ మాత్రమేనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఇది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి వస్తుందని పేర్కొన్నారు. ఆ క్రమంలో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. తమ పార్టీ కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, లీడర్లు ఇలా ప్రతి ఇంటికి వెళ్ళి ప్రచారం చేస్తున్నారని గుర్తు చేశారు.

# తుఫాన్ అనంతర చర్యలపై దృష్టి

**ప్రాణనష్టం జరక్కుండా చర్యలు చేపట్టాం**

**అన్ని రకాలుగా అండగా ఉండేలా సన్నద్ధం**

**మీడియా సమావేశంలో మంత్రులు లోకేశ్, అనిత**

అమరావతి,అక్టోబర్28 : మొంథా తుపాన్ ప్రభావం 40 లక్షల మందిపై ఉందని మంత్రి లోకేశ్ అన్నారు. ఎక్కడా ప్రజల ప్రాణాలకు ముప్పు ఉండకూడదన్నదే ఈ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు లోకేశ్, అనితలు స్పష్టం చేశారు. ఈ తుపాన్ ప్రభావం ఉన్న 1,320 గ్రామాల ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించామన్నారు. 1906 షెల్టర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇప్పటికే తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించామని.. వాటిని షెల్టర్లుగా మార్చామని వివరించారు. ఈ విపత్తు సమయంలో 11 ఎన్డీఆర్ఎఫ్, 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. మొంథా తుపాన్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యూఏఈకి వెళ్లక ముందు సమీక్ష నిర్వహించారని లోకేశ్, హోం మంత్రి అనిత తెలిపారు. ఈ తుపాన్ పై ఇప్పటి వరకు ఆయన 12 సార్లు సమీక్ష నిర్వహించారని వెల్లడించారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రులు లోకేశ్, అనిత విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ రాత్రి 11.30 గంటలకు ఈ తుపాన్ ల్యాండ్ ఫాల్ అవుతుందని తాము అంచనా వేస్తున్నట్లు చెప్పారు. తుపాన్ దిశను బట్టి సిబ్బందిని మోహరించామన్నారు. గతంలో పంచాయతీ రాజ్ మంత్రిగా ఉన్న సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు సీపీడబ్ల్యూ బృందాలను ఏర్పాటు చేసి జనరేటర్లు సిద్ధం చేశామని మంత్రి నారా లోకేశ్ గుర్తు చేశారు. అలాగే సెల్ టవర్ల వద్ద జనరేట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మంగళవారం రాత్రి అంతా ఆర్టీజీఎస్‌లో ఉండి తుపానును మానిటరింగ్ చేస్తామన్నారు. ఇక ప్రతి రెండు గంటలకు ఒకసారి సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తారని తెలిపారు. తుపాన్ తీరం దాటిన అనంతరం సహాయ, పునరావాస చర్యలను సకాలంలో నిర్వహిస్తామని స్పష్టం చేశారు. బీచ్‌లు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ల వద్దని ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. తమకు సహకరించాలని ప్రజలకు మంత్రులు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో బీచ్‌లకు వెళ్లి వీడియోలు చేయడం సరికాదని పేర్కొన్నారు. తుపాన్ ప్రభావం నేపథ్యంలో ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఇప్పటికే తాము మాట్లాడామన్నారు. వందలాది గ్రామాలకు తీవ్ర ముప్పు పొంచి ఉందని.. వారిని తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించామని చెప్పారు. ప్రజలు సైతం చెట్లు పడిపోయిన విషయాన్ని ఫొటోలు తీసి పంపితే వెంటనే వాటిని క్లియర్ చేస్తున్నామని వివరించారు. తుపాన్ అధిక ప్రభావం ఉన్న గ్రామాల్లో 10 నిమిషాల్లో రహదార్లు క్లియర్ చేయాలని సీఎం చంద్రాబాబు ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. చాలా ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఇప్పటికే తొలగించామన్నారు.

# విజయవాడలో భారీ వర్షసూచన

**ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు**

విజయవాడ : మొంథా తుపాను ప్రభావంతో విజయవాడలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. నగరంలో 16.2 సెం.మీ వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలతో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) అధికారులు అప్రమత్తమయ్యారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు. తీవ్రత ఎక్కువగా ఉంటే దుకాణాలు, వాణిజ్య సంస్థలు మూసివేయాలని విజ్ఞప్తి చేశారు. మెడికల్ షాపులు, కూరగాయలు, పాల విక్రయ దుకాణాలు తెరుచుకోవచ్చని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 41 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. కొండపై నివసిస్తున్న ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్, వీఎంసీ ప్రధాన కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. కలెక్టరేట్‌లో 9154970454, వీఎంసీ కార్యాలయంలో 08662424172, 08662422515, 08662427485 నంబర్లను ఏర్పాటు చేశారు.

# వర్షపునీటిలో మునిగిన గిరిజన కాలనీ

నెల్లూరు,అక్టోబర్28 : కోవూరు మండల పరిధిలోని పోతిరెడ్డి పాలెం చంద్రశేఖరపురం గిరిజన కాలనీ వర్షపు నీటితో మునిగి గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా కాలనీ మొత్తం మడుగులా మారిపోయింది. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు లబోదిబో మంటున్నారు. చిన్నారులు, వృద్ధులు నీటిలో ఇరుక్కుపోయి ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోవడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. స్థానికులు చెబుతూ ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి. నీరు వెళ్లే దారులు లేకపోవడం వల్ల మా ఇళ్లు ఎప్పుడూ మునుగు తున్నాయి. అధికారులు ఒక్కసారి వచ్చి చూస్తే చాలు మా కష్టాలు అర్థమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే నీటి మునగటం సమస్యను పరిష్కరించాలని, కాలనీలో డ్రైనేజ్ సదుపాయాలు కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు

# తుపాన్ ప్రభావంపై మంత్రి లోకేశ్ ఆరా

**ఎమ్మెల్యేలతో ఫోన్లో మాట్లాడి వివరాలు సేకరణ**

**అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అండగా ఉండాలని సూచన**

అమరావతి,అక్టోబర్28 : రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మొంథా తుపాను తీవ్రతపై మంత్రి నారా లోకేష్ ఆరా తీశారు. వివిధ నియోజకవర్గ ఎమ్మెల్యేలతో ఫోన్లో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను వాకబు చేశారు. ఏపీ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో మంత్రి మాట్లాడారు. అలాగే గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణతో ఫోన్లో మాట్లాడి తుపాను పరిస్థితులపై ఆరా తీశారు. మొంథా తీవ్ర తుపానుగా మారిన నేపథ్యంలో ఈరోజు చాలా ముఖ్యమని, మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎలాంటి సాయం కావాలన్నా తమను సంప్రదించాలని శాసనసభ్యులకు సూచించారు. సంక్షోభ సమయంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి బాధితులకు అవసరమైన సహాయక, పునరావాస చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. డ్రెయిన్లు పొంగి ప్రవహించకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్లు లోకేష్‌కు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వివరించారు. అలర్ట్స్ ట్రాకింగ్ మెకానిజం ద్వారా ప్రతి రెండు గంటలకోసారి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు.

# కొనసీమలో అప్రమత్తంగా ఎన్డీఆర్ఎఫ్ దళాలు

**అత్యవసర సేవలకు రంగంలోకి దిగేలా చర్యలు**

కోనసీమ,అక్టోబర్28 : మొంథా తుపాన్ హెచ్చరికలు అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలను తీవ్రంగా వణికిస్తున్నాయి. 1996 నాటి పెను తుపాన్‌ను గుర్తుచేసుకొని కోనసీమ వాసులు భయాందోళన చెందుతున్న పరిస్థితి కనిపిస్తోంది. జిల్లాలోని సముద్ర తీరంలో ఉన్న 34 గ్రామాలు సహా కచ్చా ఇల్లు, పూరి గుడిసెల్లో ఉన్నవారిని తుపాన్ పునరావాస కేంద్రాలకు అధికార యంత్రాంగం తరలిస్తోంది. దాదాపు 6 వేల మందిని తరలించేందుకు 120 పునరావాసు కేంద్రాలు ఏర్పాటు చేవారు. అమలాపురం, సఖినేటిపల్లిలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించాయి. ఎక్కడైనా ఘటన జరిగితే 30 నిమిషాల్లో చేరుకునేలా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. కాట్రేనికోన, అల్లవరం, ఉప్పలగుప్తం, ఐ.పోలవరం, మలికిపురం, సఖినేటిపల్లి మండలాల్లో తీర ప్రాంత మత్స్యకారులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అంతర్వేది పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్ వద్ద బోట్లను నిలిపివేశారు మత్స్యకారులు. మలికిపురం మండలం కేశనపల్లి తుపాన్ షెల్టర్‌లో మత్స్యకారులంతా ఆశ్రయం పొందుతున్నారు. తుపాన్ సహాయక చర్యలను ప్రత్యేక అధికారి వి.విజయ రామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. పునరావస కేంద్రాల్లో ఆహారం తయారీ, వసతి, వైద్యశిబిరం తదితర ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నారు.



## ఎంగేజ్‌మెంట్‌పై రష్మిక ఆసక్తికర సమాధానం

### ఎప్పుడు చెప్పలో అప్పడే చెబుతానంటూ రిప్లై

విజయ్ దేవరకొండతో తన ఎంగేజ్‌మెంట్‌పై నటి రష్మిక ఆసక్తికర సమాధానం చెప్పి తప్పించుకున్నారు. రష్మిక తాజాగా ఓ ప్రెస్‌మీట్‌లో రష్మికను ఓ అభిమాని విజయ్‌తో నిశ్చితార్థం గురించి అడిగారు. దానికి ఆమె ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఎప్పుడు చెప్పాలో అప్పుడే చెబుతాను. ఈ విషయంలో మీకు ఏమనిపిస్తుందో అదే నిజం' అని అన్నారు. ప్రస్తుతం రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా ప్రచారంలో బిజీగా ఉన్నారు. నవంబర్ 7న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మీడియా సమావేశాల్లో పాల్గొంటూ జోష్ పెంచుతున్నారు. తనకెంతో ఇష్టమైన 'డియర్ కామ్రేడ్' గురించి మాట్లాడారు. అలాగే విజయ్‌తో ఎంగేజ్‌మెంట్ పైనా స్పందించారు. సినిమా రిలీజ్ అయినప్పుడు కాకుండా కొన్నేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే ఉపయోగం లేదని ఆమె అన్నారు. విజయ్ దేవరకొండ, ఆమె జంటగా నటించిన ప్రేమకథా చిత్రం 'డియర్ కామ్రేడ్'. భరత్ కమ్మ దర్శకుడు. 2019లో విడుదలైన ఈ చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఈ సినిమా తమకెంతో ప్రత్యేకమని విజయ్, రష్మిక ఎన్నో సందర్భాల్లో వెల్లడించారు. తాజాగా రష్మిక దీనిపై స్పందిస్తూ.. అప్పుడు ఆదరణ దక్కలేదని.. కానీ, ఇప్పుడు యూట్యూబ్‌లో అందరూ దీని గురించే మాట్లాడు కుంటున్నారని అన్నారు. డియర్ కామ్రేడ్'ను థియేటర్‌లో ఆడియన్స్‌తో పాటు చూశాను. కానీ, మేం ఆశించిన ఫలితం రాలేదు. ఒక సినిమా కోసం దర్శకనిర్మాతలు ఎంతో కష్టపడతారు. దానికి తగిన ఫలితం రాకపోతే నిజంగా బాధగా ఉంటుంది. ఆ సమయంలో ఆదరించకుండా రెండు, మూడేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే బాధగా ఉంటుందని తెలిపారు.





## అడవిశేష్ డెకాయిట్ ఉగాదికి రిలీజ్


అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' . తాజాగా కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. 2026 ఉగాదిని పురస్కరించుకుని మార్చి 19న ఈ సినిమాని విడుదల చేయనున్నారు. సంబంధిత పోస్టర్‌ను అడివి శేష్ సోషల్ మీడియాలో పంచుకుంటూ.. 'ఈసారి మామూలుగా ఉండదు. ముందుకు వెళ్లడమే తప్ప వెనక్కి చూడాల్సిన అవసరం లేదు' అని క్యాప్షన్ పెట్టారు. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆయన నటిస్తున్న తొలి తెలుగు చిత్రమిదే. విభిన్న ప్రేమకథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తొలుత హీరోయిన్‌గా శ్రుతిహాసన్ ఎంపికైన సంగతి తెలిసిందే. కానీ, ఆమె స్థానంలో ఇప్పుడు మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. డిసెంబరు 25న విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం గతంలో వెల్లడించగా.. ఇప్పుడు వాయిదా వేసింది. అడివిశేష్, మృణాల్ ఠాకూర్ కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రం డెకాయిట్ ముందుగా వచ్చిన వార్తల ప్రకారం క్రిస్మస్‌కు ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. అయితే ఎవరూ ఊహించని విధంగా కొత్త తేదీ ప్రకటిస్తామంటూ తెలిపారు మేకర్స్. ఈ మూవీని ఉగాది కానుకగా మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. అడివి శేష్, మృణాళ్ ఠాకూర్ జీప్‌లో ఉండగా.. ఈ ఇద్దరూ గన్‌తో శత్రువులను ఎదుర్కొంటూ తమను తాము రక్షించుకుంటున్న కొత్త పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ మూవీని సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తుండగా.. సునీల్ నారంగ్ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. అడివిశేష్ హీరోగా నటించిన క్షణం, గూఢచారి చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేసిన షనీల్ డియో ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

## రామాయణ పారితోషికం క్యాన్సర్ బాలలకు విరాళం

### పెద్ద మనసు చాటుకున్న వివేక్ ఒబెరాయ్

బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ తన గొప్పమనసుతో మరోసారి వార్తల్లో నిలిచారు. అగ్ర దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వంలో రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం సినిమాలో రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో కథానాయకుడిగా నటిస్తుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటించబోతుంది. రావణుడిగా యష్ నటిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు వివేక్ ఒబేరాయ్ విభిషణుడి పాత్రలో నటించబోతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ పాత్రకు సంబంధించిన పారితోషికంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు వివేక్. 'రామాయణం' సినిమాకు తాను అందుకునే పూర్తి పారితోషికాన్ని








విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు వివేక్ ప్రకటించారు. తన జీవితంలో ఏది చేసినా పూర్తి ప్రేమతోనే చేస్తానని చెప్పిన వివేక్ తన పారితోషికాన్ని క్యాన్సర్‌తో పోరాడుతున్న పిల్లల సహాయార్థం విరాళంగా ఇస్తున్నట్లు తెలిపారు. చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రాకు నేను స్పష్టంగా చెప్పాను ఈ సినిమాకు 'నాకు ఒక పైసా కూడా వద్దు'. నేను బలంగా నమ్మే ఒక మంచి కారణం కోసం ముఖ్యంగా క్యాన్సర్ పిల్లల వైద్యం కోసం ఈ మొత్తాన్ని వినియోగించాలనుకుంటున్నాను అని వివేక్ ఒబెరాయ్ వెల్లడించారు.



## ఉప్పెన లెవల్లో డ్యూడ్ విజయం

మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలు నవీన్ ఎర్నేని, రవిశంకర్ కొత్త దర్శకులకు దన్నుగా నిలుస్తారనే విషయం మరోసారి రుజువైంది. అప్పట్లో వైష్ణవ్ తేజ్ , కృతిశెట్టిని హీరోహీరోయిన్లుగా పరిచయం చేస్తూ మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ 'ఉప్పెన' సినిమాను నిర్మించింది. ఆ మూవీతో బుచ్చిబాబు సానా దర్శకుడిగా పరిచయం అయ్యాడు. కొత్త వాళ్ళతో తీసిన 'ఉప్పెన' సినిమా ఘన విజయాన్ని సాధించింది. ఏకంగా వంద కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. సింగిల్ లాంగ్వేజ్ లోనే ఆ సినిమా ఆ రికార్డ్ ను సాధించడం విశేషం. ఓ కొత్త హీరో, హీరోయిన్ల సినిమా ఆ స్థాయి వసూళ్ళను గతంలో ఎప్పుడూ చేయలేదు. అయితే దానిని నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్ సంస్థే ఇప్పుడు అదే రికార్డ్ ను రిపీట్ చేసింది. ప్రదీప్ రంగనాథన్ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ 'డ్యూడ్' మూవీని నిర్మించింది. దీపావళి కానుకగా విడుదలైన ఈ సినిమాతో కీర్తీశ్వరన్ దర్శకుడిగా పరిచయం అయ్యాడు. గతంలో ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించి 'లవ్ టుడే', 'డ్రాగన్' చిత్రాలు మంచి విజయాన్ని సాధించాయి. ఇప్పుడు 'డ్యూడ్' సైతం చక్కని విజయాన్ని అందుకుని అతనికి హ్యాట్రిక్ ను అందించింది. ఈ సినిమా ఇంతవరకూ వంద కోట్లకు పైగా గ్రాస్ ను వసూలు చేసినట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దాంతో చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సైతం హర్షం వ్యక్తం చేసింది. 'ఉప్పెన' తర్వాత నూతన దర్శకుడితో తాము తీసిన 'డ్యూడ్' సైతం వందకోట్ల గ్రాస్ వసూలు చేయడం ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లోనూ కొత్త దర్శకులను ఇండస్ట్రీకి పరిచయం చేస్తామని తెలిపింది.




## ఖైదీ మూవీకి 42 ఏళ్లు

అగ్ర కథానాయకుడు చిరంజీవి కెరీర్‌లోని హిట్ సినిమాలు అనగానే గుర్తొచ్చే మొదటి పేరు 'ఖైదీ' . 1983లో విడుదలైన ఈ చిత్రం చిరంజీవిని స్టార్ హీరో చేసింది. 'ఖైదీ' విడుదలై నేటికి 42 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరంజీవి టీమ్ ఓ స్పెషల్ వీడియోను పంచుకుంది. తెలుగు సినిమా చరిత్రలో మార్పు తీసుకువచ్చిన పేరు 'ఖైదీ అని పేర్కొంది. ఈ సినిమా అప్పట్లో సూపర్ డూపర్ హిట్‌గా నిలిచింది. ఇందులో చిరు సరసన మాధవి నటించింది. మిగతా పాత్రల్లో రావుగోపాలరావు, నూతన్ ప్రసాద్, రంగనాథ్, సంగీత తదితరులు నటించారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com